న్యాయపోరాటం చేస్తా..

- నిర్వాసిత గ్రామస్థులు ఎమ్మెల్యేలను బహిష్కరించండి
- రాజకీయంగా ముందుకు పోదాం
- ముంపు గ్రామాల ప్రజలతో ప్రొఫెసర్ కోదండరామ్



నిర్వాసితులతో మాట్లాడుతున్నా కోదండరామ్

2 లో

మనం
మహబూబ్‌నగర్
వనపర్తి - గద్వాల్ - నాగర్‌కర్నూల్
శుక్రవారం | 5 | జనవరి | 2018 | పేజీలు : 16

నల్ల బంగారం మాయం



- శిఖం భూముల్లో అక్రమంగా తవ్వకాలు
- మట్టిని ఎత్తుకెళుతున్న కొన్ని సంస్థలు
- నిబంధనలకు విరుద్ధంగా తవ్వకాలు
- పది అడుగుల లోతు వరకు స్వాహా



నాగర్‌కర్నూల్ మనంప్రతినిధి/బిజినేపల్లి (మనం న్యూస్): ప్రాజెక్టుల కోసం కొందరు వ్యక్తులు కూడబల్లుకొని శిఖం భూమిలో నల్లమట్టిని కొల్లగొట్టారు. కోట్లాది రూపాయల విలువ చేసే నల్లబంగారాన్ని నయ వంచకులు కొన్ని కంపెనీలకు అమ్ముడు పోయి ఈ నల్లబంగారాన్ని దోచుకుంటున్నారు. బిజినేపల్లి మండల పరిధిలోని మంగనూర్ ఊరచెరువు సర్వే నంబరు 125లో 77 ఎకరాల 37 కుంటల సికం ఉంది. భూమి పక్కన ఉన్న 45 ఎకరాలు భూమిధి ప్రతిమ కంపెనీ కొనుగోలు చేసింది. ఈ భూములో గల నల్లమట్టిని మరో ప్రాజెక్టుకు తరలిసఒకుతరలిస్తు న్నారు. ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా మూడున్నర అడుగులకు మించి పది అడుగుల లోతుకు పైనే తవ్వకుంటున్నారు.

ఈ క్రమంలో గత స ంవత్సరం రెవెన్యూ యంత్రాంగం కంపెనీ అధికారులు, ఊరచెరువులోని సికం భూమిని సర్వే చేసి హద్దు రాళ్ళను పాతారు. ఈ క్రమంలో పట్టాభూమిని మట్టికోసం కొనుగోలు చేసిన సంస్థ అప్పటికే ఊరచెరువు సికం భూమిని మూడు ఎకరాల భూమిని ఎత్తుకె ళ్ళింది. ఈ విషయంలో గ్రామస్థులు కంపెనీ వారితో మాట్లాడి ఊర చెరువు భూమిని కొలత చేసినప్పటికి కూడా ఎందుకు తీసుకెళ్ళారని గ్రామస్తులు కంపెనీ యాజమాన్యాన్ని వివరాలు 2 లో

బడీడు పిల్లలు బడిలో ఉండాలి



- బయట తిరుగుతున్న పిల్లవాడిని స్కూల్లో చేర్పించిన మహబూబ్ నగర్ కలెక్టర్ రొనాల్డ్‌రోస్

2 లో

పదిలో జిల్లా ఫస్టుండాలి



సమావేశంలో మాట్లాడుతున్న నాగర్‌కర్నూల్ కలెక్టర్

- రెండు మాసాలు శ్రమించండి
- ప్రధానోపాధ్యాల సమావేశంలో నాగర్‌కర్నూల్ కలెక్టర్ శ్రీదర్

2 లో

నల్ల బంగారం మాయం

మొదటి పేజీ తరువాయి



ప్రశ్నించింది. అంతటితో ఆ కథ కొంత కాలం స్థబ్దగా ఉన్నది.ఈ క్రమంలో ఈ వారం పది రోజులలోనే చెరువులోని మిగతా సికం భూమికి కొందరు వ్యక్తుల హస్తంతో కంపెనీకి కొమ్ముకాస్తున్న వారు చెరువులోని సికం భూమిపై కన్నేసి కబ్జా చేసి కంపెనీకి ఎత్తించారు. ఈ రోజు వరకు 6 ఎకరాలకు పైగా సికం భూమిని అక్రమంగా నల్లమట్టిని ప్రాజెక్టుకు తరలించారు. గ్రామస్తుల కథనం ప్రకారం ఈ నల్ల బంగారాన్ని ఈ కంపెనీకి అక్రమంగా తరలించేందుకు కొందరు వ్యక్తులే కారణమని, రెవెన్యూ యంత్రాంగం అండదండలతో, పోలీసుల సహకారంతో నల్లమట్టిని ఎత్తించేందుకు కొందరు వ్యక్తులు గట్టి బలగంతో కంపెనికి భరోసా ఇచ్చి మట్టిని ఎత్తిస్తున్నారు. ఈ వ్యవహారంలో ప్రధాన భూమికను పోషించిన వ్యక్తి కుసుమన్, ప్రతిమకంపెనీ ప్రతినిధి ఈయనకు నల్లమట్టిని ఎక్కడ కనిపిస్తే అక్కడ కన్నేసే రకం గ్రామాలను సైతం అమ్ముకునే ఈ కుసుమన్ మంగనూర్ చెరువుపై, చెరువు సికంలో పాగా వేసి స్మశాన వాటికల నల్లమట్టిని సైతం ఎత్తుకెళ్ళిన ఘనుడు కుసుమన్, అయితే ఈ మట్టివ్యవహారంలో ఇప్పటివరకు రెవెన్యూ యంత్రాంగం సికం భూములపై, ఎత్తుకెళ్ళిన మట్టిపై గ్రామ విఆర్వో హస్తం ఉన్నట్లు గ్రామస్తులు కుండలు బద్దలు కొడుతున్నారు. మండల రెవెన్యూ అధికారులు పట్టించుకోకపోవడం చేత నల్లమట్టి కుభేరులు కొల్లకొడుతున్నారు. ఈ సికం భూమిలో గ్రామంలోని అణగారిన కులాల వారు శెనగలు, కుసుమలు, తదితర పంటలను వేసుకునే వారు ఈ క్రమంలో జీవానోపాధికి ఈ పంటలు దోహదపడేవి. ఇట్టి భూములను కంపెనీల పేరుతో అక్రమంగా అమ్ముకుంటున్న నల్లకుభేరులను కాపాడుతున్న వారు ఎవరని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. చెరువు కింది 35 సర్వే నంబరులోని 7 ఎకరాలు 7 కుంటల భూమిని విఆర్వో ఒక వ్యక్తిపేరు మీద ఉన్న పట్టా భూమిని మరో వ్యక్తి పేరుమీద మార్పిడి చేసి అట్టిభూమిని ప్రతిమ కంపెనికి రూ. 40 లక్షలకు అమ్ముకునేలా డాక్యుమెంట్ పత్రాలను తయారు చేసిన ఘనుడని ప్రజలు ఆరోపిస్తున్నారు. ఈ వ్యవహారంలో రెవెన్యూ యంత్రాంగానికి ఫిర్యాదులు చేసినప్పటికి రెవెన్యూ యంత్రాంగం మాత్రం నల్లమట్టి తరలింపు విషయంలో చర్యలు తీసుకోకుండా ప్రేక్షక పాత్ర వహిస్తున్నది.కానీ గ్రామస్తులు మాత్రం సికం భూమిని తరలించినవిషయంలో ఆందోళనకు దిగారు. ఆందోళనను అడ్డుకునేందుకు పోలీసులు రంగంలోకి దిగారు.దీంతో సికం భూమిని ఎత్తుకెళ్ళేందుకు కంపెనీ కసరత్తు చేసింది.ఆగకుండా మట్టిని రాత్రింబవళ్లు ఎత్తుకెళ్తున్నారు. పట్టించుకునే వారు లేక ఊర చెరువు అంతా ఖాళీ అయ్యే ప్రమాదం ఉంది.

ఎమ్మార్వో వివరణ

మంగనూరు గ్రామంలోని ఊరచెరువులోని సికం భూమిలో గల నల్లమట్టిని అనుమతులు లేకుండా తీసుకపోయినట్లయితే క్రిమినల్ కేసులను నమోదు చేస్తామని బిజినేపల్లి తమసీల్దార్ రవీంద్ర చరవాణి ద్వారా తెలిపారు.

న్యాయపోరాటం చేస్తా..

చిన్నంబావి (మనంన్యూస్) : మీ న్యాయమైన కోరికలు పరిష్కారం కావాలంటే రాజకీయంగానే ముందుకు సాగాలి అని ముంపు నిర్వాసితులతో ప్రొఫెసర్ కోదండరాం అన్నారు. గురువారం కొల్లాపురంలో జేఏసీ ఆధ్వర్యంలో జరిగిన సావిత్రిబాయి పూలే జయంతిలో పాలొన్న తెలంగాణ రాజకీయ జేఏసీ కోదండరాంను చిన్నంబావి మండలం శ్రీశైలం ముంపు నిర్వాసితులు వివిధ గ్రామాల నుంచి వచ్చిన ప్రజలు కలుసుకొని న్యాయం చేయాలని వేడుకున్నారు. దీనికి స్పందించిన ఆయన తెలంగాణను మనం ఏవిధంగా సాధించుకున్నామో.. నిర్వాసితులంతా ఏకమై ఎమ్మెల్యేలను బహిష్కారించాలని పిలుపునిచ్చారు.

మీ పోరాటానికి మా అండ ఉంటుందని, న్యాయంకోసం పోరాటం చేస్తానని భరోసానిచ్చారు. కార్యక్రమంలో వాగ్దేయకారుడు రాజారాం ప్రకాష్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గోవిందుశ్రీధర్‌రెడ్డి, ఎంఆర్‌పీఎస్ నాయకులు మీసాలరాము, మండల నిర్వాసిత మండల అద్యక్షులు దామోదర్‌రెడ్డి, నారాయణరెడ్డి, కాశన్నయాదవ్, మునిస్వామి, నాగేంద్రం, స్వామి, శివారెడ్డి, సుధాకర్, గోపాల్, మద్దిలేటి తదితరులు కలిసి మాట్లాడారు.

పదిలో జిల్లా ఫస్టుండాలి



సమావేశానికి హజరైన ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు

నాగర్‌కర్నూల్ మనంప్రతినిధి, జనవరి04, మనంన్యూస్: విద్యార్థులను పరీక్షకు సిద్ధం చేయడంలో ఉపాధ్యాయులు బాగానే పనిచేస్తున్నారనీ , అయితే ఈ రెండు నెలలు మరింత శ్రమించి మంచి ఫలితాలు వచ్చేలా చూడాలని జిల్లా కలెక్టర్ ఇ. శ్రీధర్ గజిటెడ్ ప్రధానోపాధ్యాయులకు గురువారం సూచించారు. పదవతరగతి విద్యార్థులను పరీక్షలకు సిద్ధం చేయడంపై జిల్లాలోని గజిటెడ్ ప్రధానోపాధ్యాయులకు లిటిల్‌ప్లవర్ ఉన్నత పాఠశాలలో సమావేశం ఏర్పాటు చేశారు. ముఖ్య అతిథిగా కలెక్టర్ హజరై మాట్లాడుతూ కొందరు మినహా చాలా మంది ఉపాధ్యాయులు విద్యార్థులను పరీక్షకు సిద్ధం చేయడంలో ఎంతో శ్రద్ధచూపుతున్నారన్నారు. ప్రత్యేక తరగతుల ద్వారా విద్యార్థులకు మంచి గ్రేడులు వచ్చేలా బలహీనంగా ఉన్న సబ్జెక్టులో విద్యను బోధిస్తూ మంచి ఫలితాలు రాబట్టడానికి కృషి చేస్తున్నారన్నారు. తనకున్న నివేధికల ఆధారంగా కొంత మంది ఉపాధ్యాయులు అశ్రద్ద వల్ల కొందరు విద్యార్థులు నష్టపోయే అవకాశం ఉందని వారి వల్ల విద్యావ్యవస్థలో చెడ్డపేరు వస్తుందన్నారు. ఇప్పటికైనా ఉపాధ్యాయులు పద్దతి మార్చుకొని విద్యార్థుల పట్ల ప్రత్యేక శ్రద్ద చూపిస్తూ మెరుగైనా ఫలితాలు వచ్చేలా చర్యలు తీసుకోవాలని లేదంటే వారి అశ్రద్ధకు ఇబ్బంది పడాల్సి ఉంటుందన్నారు. గత సంవత్సరం కంటే మంచి ఫలితాలను వస్తాయనీ ఆశీస్తున్నట్లు తెలిపారు. ఇందుకు గానూ తగు సూచనలకు అవసరమైన చర్యలకు ప్రతి నియోజకవర్గానికి ఒక జిహెచ్‌ఎంను నియమిస్తున్నట్లు తెలిపారు. ఈ రెండు నెలలు పాటు తను మిగతా అధికారులతో వారంలో మూడు రోజులు పాఠశాలలో పర్యటించి విద్యార్థుల పరిజ్ఞానాన్ని పరిశీలిస్తామన్నారు. మార్కుల గ్రేడుల కంటే విద్యార్థుల జ్ఞానమే ముఖ్యమైనదని దానితోవిద్యార్థులు ఈ ఒక్క పరీక్షకే పరిమితం కాకుండా ముందు ముందు చదువులకు, పోటీ పరీక్షలలో మంచి విజయాలు సాధించడానికి మార్గం సుగమం అవుతుందన్నారు. మెరుగైన ఫలితాలతో ఈ పరీక్షలలో జిల్లాను రాష్ట్రంలో ముందుస్థానంలో నిలపడానికి ప్రతి ఉపాధ్యాయుడు తన వంతు బాధ్యత నెరవేర్చాలన్నారు. నాగర్‌కర్నూల్ నియోజకవర్గానికి ప్రకాష్‌శర్మను, కొల్లాపూర్‌కు చంద్రశేఖర్, అచ్చంపేటకు తిరుపతయ్య, కల్వకుర్తికి శేఖర్‌రెడ్డిని ఇన్‌చార్జిలుగా నియమించడం జరిగిందన్నారు.

ఆర్థిక అభివృద్ధికి 5శాఖలు ప్రధానం

జిల్లా ,రాష్టం ఏ ప్రాంతమైనా ఆర్థికంగా అభివృద్ధి చెందాలన్న 5 విభాగాలు బాగా పనిచేయాల్సి ఉందన్నారు. నీటి పారుదల, వ్యావసాయం, అనుబంద శాఖ విద్య, వైద్య శాఖలు ప్రజలకు అందుబాటులో ఉండి ఉత్తమ సేవలు అందించినప్పుడే ఆ ప్రాంత ప్రజలు ఆర్థికంగా ఎదుగుతారనీ, సంతోషంగా ఉంటారన్నారు.గత సంవత్సరం జిల్లాలో నీటి పారుదల పరంగా పంటపొలాలకు సాగు నీరందించడంతో పంటల ఉత్పత్తిపెరిగి జిల్లాలోని తలసరి ఆధాయం రూ. 10 వేలు పెరిగిందన్నారు. విద్యాపరంగా జిల్లా అభివృద్ది చెందితే ఆ పరిజ్ఞానంతో ప్రజలు తమ జీవితాలను చైతన్యవంతంగా ముందకు వెళ్ళడానికి అవకాశం ఏర్పడుతుందన్నారు. ఈ సమావేశంలో జిల్లా విద్యాశాఖ అధికారి జనార్దన్‌రావు, డిపిఆర్వో రాంమ్మోహన్‌రావు, డిప్యూటి డిఈఓ శ్రీధర్, ఎంఈఓలు, ప్రధానోపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

బడీడు పిల్లలు బడిలో ఉండాలి

మహబూబ్‌నగర్ మనం ప్రతినిధి, జనవరి 4,మనం న్యూస్: బడిఈడు పిల్లలు బడిలోనే ఉండాలనే ప్రధాన ఉద్దేశంతో రాష్ట ప్రభుత్వం ఎన్నో నిధుల వెచ్చించి ప్రతి విద్యార్థిని విద్యార్థులను బడిలో చేర్పించే కార్యక్రమాన్ని చేపట్టినా కూడా అక్కడక్కడ పిల్లలు బడికి సరిగ్గా రాకపోవడంతో భాగంగా కోయలకొండ మండలం పోతన్‌పల్లి గ్రామంలో కలెక్టర్ దృష్టికి మేకల దగ్గరకు వెళ్తున్న ఖాజా మూడవ తరగతి విద్యార్థి కనబడడంతో జిల్లా కలెక్టర్ డి. రోనాల్డ్‌రోస్ అతనిని తీసుకుని స్కూల్ దగ్గరకు తీసుకొని వెళ్లి పిల్లవాడు బడికి రాకపోవడానికి గల కారణాలున ఉపాద్యాయులను అడిగి తెలుసుకుని ఉపాద్యాయులకు అప్పగించడం జరిగింది. అతని అన్న మౌలానా తొమ్మిదవ తరగతి ఉర్దూ మీడియం మండలం ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాల దేవరకద్రలో చదువును మద్యలో నిలుపుదల చేసి జులాయిగా తిరుగుతూ తల్లి రోజు వారి కూలీ పనులు చేస్తూ పిల్లలను పోషిస్తున్న ఇంటికి పెద్ద కుమారుడు అయిన మైలానా ఎవ్వరు చెప్పిన వినకుండా సగంలోనేబడి మానివేసాడని అనే విషయం కలెక్టర్ దృష్టికి వచ్చిన వెంటనే విద్యార్థి చదివే పాఠశాలకు తీసుకుని వెళ్లి స్కూల్‌కి ఎప్పటి నుండి రావడం లేదనే విషఁన్ని హాజరు పట్టికను చూసి జూలై నుండి రావడం లేదని నిర్ధారణకు వచ్చిన తిరిగి పాఠశాలకు వచ్చే విధంగా పోలీసు వారు కౌన్సిలింగ్ ఇవ్వాల్సిందిగా సూచించారు. అప్పటికి కూడా వినని పరిస్థితిలో హైదరాబాద్‌లోని స్టేట్‌హోమ్‌కు తరలించాలని సంబంధిత అధికారులకు సూచించారు. మండలం యంఈవో బడికి రాని పిల్లల విషయంలో ప్రత్యేక దృష్టి పెట్టి వారు బడికి వచ్చే విధంగా చూడాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక తహశిల్దార్ చెన్నకృష్ణయ్య, పాఠశాల అద్యాపకులు, పోలీసులు, విద్యార్థినీ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

జర్నలిస్టుల సమస్యల పరిష్కారం కోసమే ప్రెస్‌క్లబ్

- కల్వకుర్తి ప్రెస్ క్లబ్ ఏర్పాటు
- జర్నలిస్టుల సంక్షేమం కోసం కృషి చేస్తాం
- ప్రెస్‌క్లబ్ గౌరవ అధ్యక్షులు మాజీద్




కల్వకుర్తిలోని ఆర్‌అండ్‌బీ అతిథి గృహంలో కేక్ కట్ చేస్తున్న కల్వకుర్తి ప్రెస్‌క్లబ్ సభ్యులు

కల్వకుర్తి, జనవరి04, మనంన్యూస్ : సమాజంలో అన్ని వర్గాల ప్రజల సమస్యల పరిష్కారం కోసం తమ వంతుగా కృషి చేస్తూ, నవ సమాజ మార్పు కోసం, ప్రజలను ఎప్పటికప్పుడు చైతన్యవంతులను చేస్తూ ప్రతి క్షణం ప్రజల సంక్షేమం కోసం పనిచేస్తున్న జర్నలిస్టుల సమస్యల పరిష్కారం కోసం ప్రెస్‌క్లబ్ పనిచేస్తుందని ప్రెస్‌క్లబ్ గౌరవ అధ్యక్షులు మాజీద్ పేర్కొన్నారు. కల్వకుర్తిలోని ఆర్‌అండ్‌బీ అతిథి గృహంలో గురువారం జర్నలిస్టులు సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో కల్వకుర్తి ప్రెస్‌క్లబ్ ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మాజీద్ మాట్లాడుతూ కల్వకుర్తి నియోజక వర్గ కేంద్రం అయినప్పటికీ కల్వకుర్తిలో ప్రెస్‌క్లబ్ కోసం ప్రత్యేక భవనం లేకపోవడం బాదాకరమన్నారు. సమాజంలో నెలకొన్న సమస్యలను ప్రతికల్లో ఎత్తిచూపడం, తమ రాతల ద్వారా వార్తలు రాస్తున్న విలేకరులను అధికారులు, సంఘాలు, రాజకీయ నాయకులు ఇబ్బందులకు గురి చేస్తున్నారని తెలిపారు .ఇలాంటి సమస్యలు భవిష్యత్‌లో తలెత్తకుండా, జర్నలిస్టుల సమస్యల పరిష్కారం కోసం ప్రయత్నం చేయనున్నట్లు మాజీద్ తెలిపారు. కల్వకుర్తి ప్రెస్‌క్లబ్ అధ్యక్షునిగా కసూర్తి శ్రీనివాస్, ఉపాధ్యక్షులుగా నందు, ప్రధాన కార్యదర్శిగా బాలయ్య, కార్యదర్శులుగా ఫయాజ్, రాజు, కోశాధికారి జావేద్, సలహాదారులుగా సాజీద్, చిగుళ్లపల్లి మధు, అశోక్, ప్రచార కార్యదర్శులుగా శంకర్, రాజు, సభ్యులుగా రాంచంద్రం, రాజు, శంకర్, శేఖర్, కోటి, యూసుఫ్, మల్లేష్, శివప్రసాద్, ప్రవీణ్ తదితరులు కొనసాగనున్నట్లు మాజీద్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆర్‌అండ్‌బీ అతిథి గృహంలో కేక్ కట్ చేసి ఒకరికొకరు తినిపించుకోని శుభాకాంక్షలు తెలుపుకున్నారు.

కృష్ణ మాదిగ అరెస్టుపై బిజినేపల్లిలో విన్నూతన నిరసన

బిజినేపల్లి, జనవరి04, మనంన్యూస్ః మాదిగ దండోరా వ్యవస్థాపక అధ్యక్షులు మందా కృష్ణ మాదిగను బేషరత్తుగా విడుదల చేయాలంటూ మాదిగ దండోరా జిల్లా నాయకులు కరిగళ్ళ దశరథం మాదిగ ఆధ్వర్యంలో గురువారం మండల కేంద్రంలోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కమ్యూనిటి భవనం ముందు నల్లగుడ్డలను మూతులకు దరించి ఎమ్మార్పీఎస్ నాయకులు విన్నూతనంగా మౌన నిరసనను తెలిపారు. అనంతరం ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు మంగి విజయ్ మాదిగ మాట్లాడుతూ కృష్ణ మాదిగను బేషరత్తుగా విడుదల చేసి సిఎం కేసీఆర్ చిత్తశుద్దిని నిరూపించుకోవాలని కోరారు. ఎన్నికల సమయ ంలో ఇచ్చిన హమీలను ఏ ఒక్కటి కూడా అమలు చేయకపోగా కేసీఆర్ క క్ష్య సాధింపు చర్యలకు పూనుకుంటుందని ఆరోపించారు. తెలంగాణ రాష్ట్ర రాష్ట్ర సాధన ఉద్యమంలో కృష్ణ మాదిగ పిలుపుమేరకు మాదిగ సమాజమంతా తెలంగాణ ఉద్యమంలో భాగస్వామ్యమైన విషయాన్ని సిఎం కేసీఆర్ గుర్తించుకోవాలన్నారు. రాష్ట్ర సాధన జరిగితే రాష్ట్రంలో దళితుడే ముఖ్యమంత్రి అవుతాడన్నా ప్రగల్బాలు నీటిమిని మూటలేనని వి మర్శించారు. పదవి బాధ్య తలు చేపట్టిన అనతి కాలం లోనే మాదిగ కులా నికి చెందిన మంత్రి రాజయ్యను మంత్రి పదవి నుండి తొలగించడం ప్రారంభిస్తే నేటి వరకు దొరల పాలన మాదిగలపై ఉక్కుఎాదంమోపుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. నీళ్ళు, నిధులు, నియమా కాలు పక్కన పెట్టి ఎందరో ఎస్సీ, ఎస్టీ, బిసి, మైనార్టీ విద్యార్థులు బలిదానాలమీద రాజమేలుతున్న దొరలు తక్షణమే అరాచకత్వాన్ని మానుకోవాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో రాష్ట్ర వ్యాప్త ఉద్యమాన్ని ఉదృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మండల ఎమ్మార్పీఎస్ నాయకులు మొల్గర రాములు, బహుజన సమాజ్‌పార్టీ మండలాధ్యక్షులు గుమ్మకొండ వెంకటయ్య, నాయకులు మొల్గర మహేందర్, వెంకటేష్, పి. రాములు, రాంచందర్, గోపాల్, లేట్ల వెంకట్ తదితరులతో పాటు 50 మంది ఎమ్మార్పీఎస్ నాయకులు పాల్గొన్నారు.



మూతికి నల్లబట్టలతో విన్నూతన నిరసనను తెలుపుతున్న ఎమ్మార్పీఎస్ నాయకులు

ఘనంగా లూయి బ్రెయిరి జయంతి వేడుకలు

● పాల్గొన్న ఎమ్మెల్యే చిన్నారెడ్డి

గోపాల్‌పేట,జనవరి4,మనంన్యూస్ : లాయి బ్రెయిరీ జయంతి వేడుకలు సక్ష్యమ్ ఆధ్వర్యంలో కంటి వెలుగు కార్యక్రమంలో లాయి బ్రెయిరీ జయంతి వేడుకలు నిర్వహించారు. ఈ జయంతి వేడుకలు గోపాల్‌పేట మండల కేంద్రంలోని జూనియర్ కళాశాల, బాలికల ఉన్నత పాఠశాల, ఏదుట్ల జడ్పీహెచ్ఎస్ పాఠశాల, రేవల్లి మండల పరిధిలోని చెన్నారం జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో జయంతి వేడుకలను జరుపుకున్నారు. అంతక ముందు ఎమ్మెల్యే చిన్నారెడ్డి ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు అర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే చిన్నారెడ్డి మాట్లాడుతూ లాయి బ్రెయిరీ ఆయన లిపి ద్వారానే ఈనాడు ప్రపంచంలో అంధులు ఆనేక రంగాలలలో ముందున్నారన్నారు. ఈ కార్యక్రమంలో సక్ష్యమ్ జిల్లా కో-ఆర్డినేటర్ రాములు, జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు శంకర్‌ప్రసాద్, జడ్పీటీసీ రాజేశ్వర్‌రెడ్డి, జిల్లా నాయకులు శ్రీనివాస్‌గౌడ్, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు సురేష్‌గౌడ్, విష్ణుచందర్, పాండు, ఆయా పాఠశాలల హెచ్ఎంలు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

పూలే, అంబేద్కర్ జాతర యాత్రకు ఘనస్వాగతం

బిజినేపల్లి, జనవరి04, మనంన్యూస్ః పూలే అంబేద్కర్ జాతర ప్రచార యాత్రకు బిజినేపల్లి మండలంలో ఘన స్వాగతం లభించింది.సాంఘీక విప్లవ కారిణీ, చదువుల తల్లి సావిత్రి భాయి పూలే జన్మదినాన్ని పురస్కరించుకొని హైదరాబాద్‌లో పూలే అంబేద్కర్ జాతర యాత్ర రథాన్ని బహుజన యుద్దనౌక గద్దర్ బుధవారం జెండా ఊపి ప్రారంభించారు. జాతర ప్రచార రథం తుగ్గూడ, కల్వకుర్తి, నాగర్‌కర్నూల్, పాలెం మీదుగా గురువారం బిజినేపల్లి మండల కేంద్రానికి చేరుకుంది.ఈ సంధర్భంగా స్థానిక నాయకులు మంగి విజయ్, మొల్గర మహేందర్, లేట్ల వెంకట్, గుమ్మకొండ వెంకటయ్య, కరిగళ్ళ దశరథం, బీసం గోపాల్, వెంకటేష్‌లు ఘన స్వాగతం పలికారు. మండల కేంద్రంలోని అంబేద్కర్ కూడలిలో అంబేద్కర్, జగ్జీవన్‌రామ్ విగ్రహాలకు పూలమాలలు సమర్పించిని అనంతరం ఏర్పాటు చేసిన స భలో పూలే అంబేద్కర్ జాతర రాష్ట్ర అధ్యక్షులు సుధాకర్ మాట్లాడుతూ సావిత్రిభాయి పూలే జయంతి ఉత్సవాలతో ప్రారంభించి డాక్టర్ బాబాసాహేబ్ అంబేద్కర్ జన్మించిన ఏప్రిల్ 29న హైదరాబాద్‌లో లక్షమందితో పూలే అంబేద్కర్ జాతరను నిర్వహించనున్నట్లు తెలిపారు. ఆ బహుజన మహనీయుల ఆశయాలను పూలే అంబేద్కర్ జాతరలో భాగంగా పల్లె పల్లెకు ప్రచారం చేయాలనే ఉద్దేశ్యంతో ఈ యాత్రను ప్రారంభించినట్లు ఆయన తెలిపారు. రాజాధికారమే లక్ష్యంగా పూలే అంబేద్కర్‌జాత ర కొనసా గుతుందన్నారు. హిందూ మతోన్మాద మనువాద రాజ్యంలో దళిత,బహుజనుల జీవనం దుర్బర ంగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు. పూలే అంబేద్కర్ జాతర రాష్ట్ర ఉపాధ్యక్షులు వీరస్వామి మాట్లాడుతూ రాష్ట్ర నలుమూలల నుండి హైదరాబాద్ నిజాం కాలేజ్ గ్రౌండ్‌లో నిర్వహించ తలపెట్టిన పూలే అంబేద్కర్‌జాతరకు బహుజనలు లక్షలాధిగా తరలి రావాలని పిలుపునిచ్చారు. చ రిత్ర తెలియని వారు, చరిత్రను నిర్మించలేరు. అని తెలిపిన బాబా సాహేబ్ అంబేద్కర్ సూక్తిని దళిత బహుజ నులందరు ఆచరించాలని మనకోసం ఎన్నో త్యాగా లు చేసిన మహనీయులు ఆశయాలను కొనసాగించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో స్టీరింగ్ కమిటి అధ్యక్షులు ప్రభంజన్ యాదవ్, పూలే అంబేద్కర్ జాతర రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మేకపోతుల నరేందర్‌గౌడ్, స్టీరింగ్ కమిటి సభ్యులు ఐతోలు లక్ష్మయ్యలు ఈ ప్రచార యాత్రలో ఉన్నారు.


పూలే అంబేద్కర్ జాతర యాత్రకు ఘనస్వాగతం పలుకుతున్న దళిత నాయకులు

కంచనపల్లి ఆశాకిరణం ఇక లేడు

జనవరి04, మనంన్యూస్ః దళిత ఆశాజ్యోతి, కంచనపల్లి చంద్రశేఖర్ జ్యోతిరావుపూలే , అంబేద్కర్ ఆశయ సాధన కోసం అహర్నిషలు కృషి చేసిన వ్యక్తి కంచనపల్లిలో స్వంత ఇళ్లు కూడా లేదు. కేవలం ఒక చిన్న రేకుల ఇంట్లో ఉంటున్నాడు. జడ్చర్ల డిఎస్పీ తాలుకా ప్రధాన కార్యదర్శిగా పని చేస్తున్నాడు.

చంద్రశేఖర్‌కు భార్య, ముగ్గురు పిల్లలు ఉన్నారు. చంద్రశేఖర్ కుటుంబాన్నిప్రభుత్వపరంగా ఆదుకోవాలని దళిత సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. ఆ కుటుంబానికి ఒక డబుల్‌బెడ్‌రూం ఇళ్లు, పిల్లలను ఎస్సీ గురుకుల పాఠశాలలో విద్యను అందించాలి.

చంద్రశేఖర్ కుటుంబానికి మూడు ఎకరాల భూమి ప్రభుత్వం నుండి ఇప్పించాలని ప్రజా సంఘాల నాయకులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బీఎస్పీ జిల్లా ట్రేజరరీ ఆనంద్, రాష్ట్ర కార్యదర్భి బహదూర్ శ్రీనివాసులు, ఉమ్మడి జిల్లా బీసీ అద్యక్షుడు కృష్ణయాదవ్, సీపీఎం జిల్లా నాయకులు జగన్, బీజేపీ సీనియర్ నాయకుడు అబ్బపల్లి వెంకటయ్య, లింగంపేట సర్పంచ్, బీఎస్పీ నియోజకవర్గ అద్యక్షులు కొంగలి శ్రీకాంత్, లింగంపేట భీంరాజు, శివరాజ్‌సింగన్, ఎమ్మార్పిఎస్ మండల అద్యక్షుడు వినోద్ తదితరులు అంత్యక్రియల్లో పాల్గొన్నారు.

క్రీడల్లో విద్యార్థినీలు ముందుండాలి

– డిఇస్‌డివో సత్యవాణి

మండలంలో కస్తూర్బా విద్యార్థనీలు క్రీడారంగంలో ముందుండి ప్రతి ఒక్కరు మండలానికి పేరు తీసుకొచ్చేలా కృషి చేయాలని డిఎస్‌డీవో సత్యవాణి అన్నారు. గురువారం మండల కేంద్రంలో స్థానిక కస్తూర్బాగాంధీ పాఠశాలలో విద్యార్థినీలకు డాక్టర్ మనోహర్‌చే వైద్య పరీక్షలు నిర్వహించాలి. అనంతరం విద్యార్థులకు వారి ఆరోగ్య పరిస్థితులపై ఒక్కక్క విద్యార్థిని అడిగి తెలుసుకున్నారు. పాఠశాలలో ఉన్న ఏఎన్ఎంలు విద్యార్థులు ఎలాంటి సమస్యలు ఎదురైతే వెంటనే దగ్గరలో ఉన్న ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి వారికి వైద్యం చేయించేలా కృషి చేయాలన్నారు. దానితో పాటు ఉపాద్యాయులు , పాఠశాల భోదనలో చురుకుగా వ్యవహరించి వారి అభివృద్దికి నిరంతరం కృషి చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్‌వో రాజ్యలక్ష్మి, ఉపాద్యాయురాలు తదితరులు పాల్గొన్నారు.

భగీరథ పైపులైన్ గుంత ఫీట్‌కే పరిమితం



చిన్నంబావి,జనవరి4,మనంన్యూస్ : మండలంలోని వివిధ గ్రామాల్లో మిషన్ భగీరథ పనులు ఊపం దుకున్నాయి. కానీ వాటిలో నాణ్యత కోల్పోతున్నట్లు కనిపిస్తుంది. పైపులైన్ ఒక ఫీట్‌లోతు లోపే తీసి లైన్ చేస్తున్నారు. ఇటీవల మంత్రి జూపల్లి కృష్ణారావు మూడు ఫీట్ల వరకు పైపులు వేయాలని ప్రతి సభలలో తెలిపినప్పటికి ఆయన మాటలు కాదని ఒక ఫీట్‌కే పరిమితం చేస్తున్నారు. వెంటనే పై అధికారులు పర్యవేక్షించి సమీక్ష జరిపి పకడ్బందిగా పైపులైన్ ఏర్పాటు చేయాల్సి ఉంది.

5న ముగ్గుల పోటీలు

వనపర్తి రూరల్,జనవరి4,మనంన్యూస్ : వనపర్తిలోని వాసవి భవన్‌లో ఈనెల 5న మహిళలకు ముగ్గుల పోటీలు నిర్వహిస్తామని ఆర్యవైశ్య మహిళా మండలి అధ్యక్షులు వసంత, ప్రధాన కార్యదర్శి యెన్నం కవిత, కోశాధికారి ఉమావతి తెలిపారు. పట్టణంలోని మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని వారు తెలిపారు. వివరాలకు 9010526448, 9885359116, 7799344776 నెంబర్లను సంప్రదించగలరు.

డీఆర్‌డీఓను కలిసిన క్షేత్ర సహాయక సంఘం



డీఆర్‌డీఓకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపుతున్న క్షేత్ర సహాయకుల సంఘం

వనపర్తి రూరల్,జనవరి4,మనంన్యూస్ : వనపర్తి జిల్లా డీఆర్‌డీఓ గణేష్‌ను వనపర్తి జిల్లా క్షేత్ర సహాయకుల సంఘం గురువారం కార్యాలయంలో కలుసుకొని క్షేత్ర సహాయకుల సమస్యలను పరిష్కరించాలని ఆయన దృష్టికి తీసుకెళ్లారు. అదే విధంగా నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కోశాధికారి ఆనంద్, జిల్లా ఉపాధ్యక్షులు రామకృష్ణ, జిల్లా కార్యవర్గ సభ్యులు భాస్కర్‌రెడ్డి, నయీమ్, పరుశరాములు, కర్ణాకర్, మల్లన్న తదితరులు పాల్గొన్నారు.

ముమ్మరంగా కొనసాగుతున్న భూరికార్డుల కంప్యూటరీకరణ

ఆత్మకూర్,జనవరి4,మనంన్యూస్‌ఃప్రభుత్వం రైతు సంక్షేమం కోసం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన భూసమగ్ర సర్వే గత మూడు నెలలుగా గ్రామ గ్రామాలలో భూరికార్డుల పరిశీలన చేసి రికార్డులో నమోదు చేసుకున్నారు. అందులో భాగంగా నమోదు చేసిన రికార్డుల వివరాలను మండల కేంద్రంలోని తహశీల్ధార్ కార్యాలయంలో జె.కె మోహన్ ఆధ్వర్యంలో భూరికార్డుల వివరాలను కంప్యూటరీకరణ కార్యక్రమం ముమ్మరంగా కొనసాగుతుంది. 15 మంది కంప్యూటర్ డాటా ఎంట్రీ ఆపరేటర్లతో ఉదయం 6గంటల నుండి రాత్రి 11గంటల వరకు భూరికార్డుల నమోదు చేపడుతున్నారు. ఈ సందర్భంగా తహశీల్ధార్ జె.కె మోహన్ మాట్లాడుతూ మండల పరిధిలోని 17 రెవిన్యూ గ్రామాలలో గత డిసెంబర్ 31 వరకు భూరికార్డుల కార్యక్రమం పూర్తి అయిందని తెలిపారు. 24369 సర్వే నెంబర్లలో 33.388-32 ఎకరాల విస్తీర్ణంను భూప్రక్షాళన కార్యక్రమంలో సర్వేలు చేసినట్లు తెలిపారు.

12,644 రైతుల ఖాతలను పరిశీలించి అందులో 11,142 సరైన ఖాతలుగా గుర్తించి 1,502 ఖాతలను సరిగా లేనట్లుగా నిర్ధారించామని తెలిపారు. భూసర్వేలో 31.382 ఎకరాల విస్తీర్ణం సరైనదిగా గుర్తించినట్లు తెలిపారు. అందులో 26,450.36 ఎకరాల భూమి నికరంగా సాగుకు యోగ్యమైన భూమిగా నిర్ధారించినట్లు పేర్కొన్నారు. గ్రామాల వివరాలను పూర్తి నివేదికను కంప్యూటర్‌లో పొందపరిచి వారం రోజుల్లో జిల్లా అధికారులకు నివేదిస్తామని తెలిపారు. అన్ని గ్రామాల ఐబీ, పహాణి పత్రులను కంప్యూటరీకరణ ద్వారా ఆన్‌లైన్‌లో చేసి రైతులకు అందుబాటులో ఉంచుతామని తెలిపారు.

జిల్లా కలెక్టర్ శ్వేతామహంతి, ఆర్డీఓ చంద్రారెడ్డి ఆదేశాల మేరకు సర్వే పనులు ముమ్మరంగా కొనసాగిస్తున్నామని త్వరలో పూర్తి చేస్తామని తహశీల్ధార్ తెలిపారు.

ఛలో శంషాబాద్ గర్జనను విజయవంతం చేద్దాం

– మత్స్యకార్మిక సంఘం జిల్లా కార్యదర్శి తెలుగు సత్యయ్య

మహబూబ్‌నగర్ టౌన్ జనవరి 4,మనం న్యూస్ః ఛలో శంషాబాద్ గర్జనను విజయవంతం చేయాలని మత్స్యకారుల, మత్స్యకార్మిక సంఘం జిల్లా అద్యక్షులు తెలుగు సత్యయ్య పిలుపునిచ్చారు. గురువారం ఆయన సీఐటీయూ కార్యాలయంలో నిర్వహించిన కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ 50సంవత్సరాలు నిండిన ప్రతి మత్స్యకారునికి రూ.3000పిన్షన్ ఇవ్వాలని, మత్స్యసంపదకు గిట్టుబాటు ధర నిర్ణయించాలని, ఎక్స్‌గ్రేసియో రూ.6లక్షలు జీవోను వెంటనే ఇవ్వాలని రూ. 3000వేల కోట్లు తగ్గకుండా బడ్జెట్‌ను కేటాయించి అవి ఖర్చు చేయాలని , ప్రతి గ్రామంలో మత్స్యసహకార సంఘాలు ఏర్పాటు చేయాలని, ఆంక్షలు లేకుండా కమ్యూనిటీ హాల్స్ నిర్మించాలని, మత్స్యసంపదకు గిట్టుబాటు ధర కల్పించాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. నేడు జరిగే మహాగర్జనలో మత్స్యారులు అధిక సంఖ్యలో పాల్గొనాలని ఆయన డిమాండ్ చేశారు .



సమావేశంలో మాట్లాడుతున్న తెలుగు సత్యయ్య

రైతులకు సబ్సిడీ పంపుసెట్లు, విద్యుత్ మోటార్ల పంపిణీ



రైతులకు విద్యుత్ మోటార్లను పంపిణీ చేసిన ఎఓ

పెద్దమందడి,జనవరి4,మనంన్యూస్ : మండల పరిధిలోని అల్వాల, మంగంపల్లి, గిరిజన తండాలకు గురువారం వ్యవసాయ కార్యాలయంలో రైతులకు రాష్ట్ర ప్రభుత్వం 15శాతం సబ్సిడితో కూడిన 10 మోటార్ పంపులు, 10 సబ్సిడి పంపుసేట్లు వ్యవసాయ అధికారి మల్లయ్య పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన రైతులతో మాట్లాడుతూ రైతులు సబ్సిడి పనిముట్లకు దరఖాస్తులు చేసుకోవాలని సూచించారు. ప్రభుత్వం రైతులకు 15శాతం సబ్సిడితో విద్యుత్ పరికరాలను, పీవీసీ పంపులు, గడ్డి విత్తనాలు తదితర వ్యవసాయ పరికరాలు సబ్సిడితో అందిస్తుందని తెలిపారు. కావల్సిన రైతులు పాస్ పుస్తకం, ఆధార్‌కార్డు జీరాక్స్‌లతో వ్యవసాయ కార్యాలయాన్ని సంప్రదించాలని కోరారు.

బేడ బుడగ జంగాలకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు వర్తింపచేయాలి

నాగర్‌కర్నూల్ టౌన్, జనవరి04, మనంన్యూస్ః జిల్లా వ్యాప్తంగా ఉన్న 15 వేల మంది బేడ బుడగ జంగాల ప్రజలకు ప్రభుత్వం సంక్షేమ పథకాలను ఇచ్చి ఆదుకోవాలని బేడ బుడగ జంగ ం హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షులు కడమంచి తిరుపతయ్య అన్నారు. బుడగ జంగం హక్కులు, సంక్షేమ పథకాల పలు డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని గురువారం జిల్లా రెవెన్యూ అధికారి మధుసూదన్‌నాయక్‌కు అందజేశారు. అదే వినతి పత్రంలో ఉన్న వివరాలు ఉన్నాయి. 70 ఏండ్ల స్వాతంత్ర్య భారతదేశంలో నేటికి బుడగ జంగాలు అడుక్కుతినే వారిగానే జీవనం కొనసాగిస్తున్నారనీ ఆవేధన వ్యక్తం చేశారు.భారత రాజ్యంలో పొందుపర్చిన ఎస్సీ జాబితాలో 59వ కులంగా కొనసాగుతున్నప్పటికి ఆ రాజ్యాంగ ఫలాలు నేటికి బేడ బుడగ జంగాలకు చేరలేదన్నారు. సంచార జీవులుగా ఊరురా తిరుగుతూ హరికథలను, బుర్ర కథలను ప్రజలకు వినిపిస్తూ అడుక్కు తింటూ ఊరికి దూరంగా చిన్ని గుడిసెలలో అంటరానితనంతో బ్రతుకు వెల్లదీస్తున్నారన్నారు. పేదరికం కారణంగా మా పిల్లలు విద్యకు దూరం కావడంతో ఆర్థికపరమైన ఇబ్బందులు పెరగడంతో మా బ్రతుకులు మరింత దారు ణంగా మారాయన్నారు. బేడ బుడగ జంగాల దుర్బర పరిస్థితులను ప్రభుత్వం గురి ్తంచి భారత రాజ్యాంగం ద్వారా అందే ప్రభుత్వ సంక్షేమ పథ కాలను వర్తింపచేసి డబుల్ బెడ్‌రూమ్ ఇండ్లను, మూడు ఎకరాల భూమిని, రెండు ఎకరాల భూమిని స్మశాన వాటికకోసం కేటాయిం చాలన్నారు. బేడ బుడగ జంగాలకోసం ప్రభుత్వమే కమ్యూనిటి భవనాలను నిర్మించి ఇవ్వాలన్నారు. రాష్ట్రంలో ప్రత్యేక కార్పోరేషన్ ఏర్పాటు చేసి ఆర్థిక ఆదుకోవడంతోపాటు బేడ బుడగ జంగాల పిల్లలకు గురుకులాలలో ఉచిత విద్యను అందించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో తాటికొండ గోపాల్,సి, జమన్న, కె. వెంకటయ్య, తూర్పటి రాములు తదితరులు కార్యకర్తలు పాల్గొన్నారు.



డిఆర్వోకు వినతిపత్రం అందజేస్తున్న బేడ బుడగ జంగం నాయకులు

గ్రంథాలయంలోవిద్యార్థుల సభ్యత్వనమోదు

పెద్దమందడి,జనవరి4,మనంన్యూస్ః మండల కేంద్రంలోని జూనియర్ కళాశాల, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు గురువారం క్యాపిటేషన్ పుస్తకాలు పోటీ పరీక్షలకు సంబంధించిన పుస్తకాలు చదువుకోవడానికి గ్రంథాలయం నిర్వహకుడు ఆంజనేయులుకు పోటీ పరీక్షల 36 మంది విద్యార్థులు సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని చేశారు. ఈ కార్యక్రమంలో జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ ప్రకాశంశెట్టి మాట్లాడుతూ విద్యార్థినీ విద్యార్థులు పోటీ పరీక్షలకు సంబంధించిన పుస్తకాలతో చదువుకొని పరీక్షలు రాసి ఉద్యోగం సాధించి అభివృద్ధి బాటలో నడవాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో కళాశాల లెక్చరర్లు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

శివస్వాములకు బిక్ష

ఆత్మకూర్,జనవరి4,మనంన్యూస్ఃమండల పరిధిలోని వివిధ గ్రామాలలో నియమనిష్టలతో శివమాల వేసిన స్వాములకు టీఆర్ఎస్ మండల అధ్యక్షులు రవికుమార్‌యాదవ్, ఎంపీటీసీ గాయత్రి బీక్ష కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా పట్టణంలోని శివాలయంలో పూజారి కర్ణాకర్ ఆధ్వర్యంలో శివునికి ప్రత్యేక పూజ కార్యక్రమాలు కొనసాగించారు. అనంతరం ఆలయ ప్రాంగణంలో స్వాములకు రవికుమార్ బీక్ష ప్రధానం చేశారు. ఈ సందర్భంగా శివస్వాములు నరేందర్, కోట్ల వెంకటేష్, కురుమన్న, బాలరాజు, బుడగజంగం శ్రీను మాట్లాడుతూ ప్రతి సంవత్సరం శివునికి 40 రోజులుగా నియమనిష్టలు ఆచారించి చివరి రోజు శ్రీశైలానికి తరలివెళ్లి తమ మాలధారణను తొలగిస్తామన్నారు. మాలధారణ వేయడం వల్ల తమ కుటుంబం సంతోషంతో పాటు రాష్ట్రం సుబిక్షంగా ఉండాలని తమ శివుని వే డుకుంటున్నట్లు తెలిపారు. శివస్వాములకు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేయడం అభినందనీయమని రవికుమార్‌ను అభినందించారు. ఈ కార్యక్రమంలో శివస్వాములు తదితరులు పాల్గొన్నారు.

వేకుల ఫౌండేషన్ ఆధ్వర్యంలో విద్యార్థులకు శిక్షణ

వీపనగండ్ల,జనవరి4,మనంన్యూస్ : వీపనగండ్ల మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, అన్ని గ్రామాల్లోని పాఠశాలల విద్యార్థులకు గురువారం వేకుల ఫౌండేషన్ ఆధ్వర్యంలో విద్యలో రాణించడానికి , జీవితంలో గెలువడానికి విద్యార్థులకు మేలకువలు చేశారు. సైకాలజీస్టు శ్రీనివాసులు, ఎంఈఓ జంగిరెడ్డి, ప్రధానోపాధ్యాయులు రమాకాంత్, శైలజ, వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు, సీఆర్‌పీ వెంకటేష్, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

నిషేధిత పాన్ మసాల పట్టివేత



కిరాణ షాపులో తనిఖీలు చేస్తున్న ఎస్ఐ

ఆత్మకూర్,జనవరి4,మనంన్యూస్ : ప్రభుత్వం నిషేదించిన పాన్ మసాల గుట్కాలను గోపాల్‌పేట మండల పరిధిలోని బుద్దారం గ్రామంలో అమ్ముతున్నారని సమాచారం తెలియడంతో గురువారం మండల పోలీసులు బషీర్ దుకాణంలో తనిఖీ చేయగా సాగర్ కంపెనీకి చెందిన 38 పాన్ మసాల ప్యాకేట్లు, మిరాజ్ కంపెనీకి చెందిన 11 ప్యాకేట్లు, ఎస్ఆర్‌కం కంపెనీకి చెందిన 56 ప్యాకెట్లను లభ్యమైనట్లు వాటిని స్వాధీనం చేసుకొని స్టేషన్‌కు తరలించినట్లు ఎస్ఐ జగన్‌మోహన్ తెలిపారు. ఈ మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు.

టీమాస్ జిల్లా బృందం పర్యటన

- **గ్రామాల అభివృద్ధి కోసం నూతన కమిటీ ఎన్నిక**

చిన్నంబావి,జనవరి4,మనంన్యూస్ఃమండలంల ోని టీమాస్ ఆధ్వర్యంలో గురువారం నాడు జిల్లా నాయకులు బాల్‌రెడ్డి, కన్వీనర్ దేవేందర్, మేధావుల ఫోరం జిల్లా కన్వీనర్ జితేందర్‌లు కలిసి అయ్యవారిపల్లి, సోళీపూర్, కాలూరు, చెల్లెపాడు గ్రామాల్లో పర్యటించారు. గ్రామ సమస్యలపై పలువురిని అడిగి అధ్యాయనం చేశారు. ఎస్సీ, ఎస్టీ, బిసి మైనార్టీలు చనిపోతే బొందపెట్టడానికి స్థలాలు లేవన్నారు. మరుగుదొడ్లు కట్టుకున్న వారికి డిసెంబర్ నెలఖారుకల్లా డబ్బులు ఇస్తామన్న ప్రభుత్వం ఇంత వరకు డబ్బులు ఇవ్వలేదన్నారు. యాదవులను మభ్యపెట్టి సబ్సిడి గొర్రెలను ఇస్తామని ప్రభుత్వం మోసం చేసిందన్నారు. దళితులకు ఇస్తామన్న మూడు ఎకరాల భూమి ఇవ్వకుండా జాప్యం చేస్తుందన్నారు. పంటలకు ఇన్సురెన్స్ సౌకర్యాలు అందడం లేదన్నారు. జూరాల ఎడమ కాల్వ చివరి అయకట్టు వరకు నీరు అందించడం లేదు, వెంటనే నీటిని డి-36 కాల్వకు నిరంతరం నీరు పారే విధంగా కృషి చేయాలని అన్నారు. గ్రామాల్లో పలు సమస్యలతో ప్రజలు ఉన్నారని తదుపరి మండల కేంద్రంలోని టీమాస్ కమిటీని ఎన్నుకున్నారు. కన్వీనర్‌గా రాజేందర్‌గౌడ్, స్టీరింగ్ కమిటీ సభ్యులు కుమార్, రాజేష్,



గ్రామాల్లో పర్యటిస్తున్న టీమాస్ ఫోరం

వెంకటేష్, యం.ఆది, భాస్కర్‌నాయక్, కాన్సీరామ్, ఆంజనేయులు, సుగ్రీవుడు, నరసింహా, నరేందర్‌గౌడ్, దేవేందర్, పెద్దఖాజ 20 మందిని కమిటీ సభ్యులు ఎన్నుకున్నారు.

17న అంగన్‌వాడి దేశవ్యాప్త సమ్మె

నాగర్క ర్నూల్ టౌన్, జనవరి04, మనంన్యూస్ః అంగన్‌వాడీ స్కీం వర్కర్లను కార్మికులుగా గుర్తించి రూ. 18వేల వేతనాన్ని చెల్లించాలని డిమాండ్ చేస్తూ జీవో నెం 19ని తక్షణమే రద్దు చేసి ఫించన్ సౌకర్యంను కల్పించాలనే డిమాండ్లతో జనవరి 17న దేశ వ్యాప్త సమ్మె నిర్వహిస్తున్నట్లు సిఐటియు జిల్లా కార్యదర్శి పొదిలి రామయ్య గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. దేశ వ్యాప్తంగా జరుగుతున్న ఒక రోజు సమ్మెను అంగన్‌వాడీ సభ్యులంతా విధిగా హజరై జయప్రదం చేయాలని కోరారు. సమ్మె నోటీస్‌ను నాగర్‌కర్నూల్ ఐసిడిఎస్ సిడిపిఓకు అందజేయడం జరిగిందన్నారు. ఎన్నో సంవత్సరాలుగా అంగన్‌వాడీలలో సేవలు చేస్తున్న వర్కర్లను, ఆయాలను ఇంటికి పంపిచాలనే దురుద్దేశ్యంతో 60 సంవత్సరాలు నిండితే ఉద్యోగానికి పనికిరారని ప్రభుత్వం 19 జీవో తెచ్చిందని ఆరోపించారు. ప్రభుత్వం ప్రజా వ్యతిరేక విధా నాలతో పాటు అంగన్‌వాడీ ఇతర ప్రభుత్వ శాఖలలో పనిచేస్తున్న కార్మికులపై అణిచివేసే ఉద్దేశ్యంతో జీవోలు తెస్తుందన్నారు. అంగన్‌వాడీల సమ్మెలో వారి భవిష్యత్తు ప్రణాళిక రూపొందించి ప్రభుత్వానికి విన్నవించడం జరుగుతుందన్నారు.

సీఎం కేసీఆర్ ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయాలి

- **నంద్యాల నర్సింహ రెడ్డి**

నాగర్‌కర్నూల్ టౌన్, జనవరి04, మనంన్యూస్ః తెలంగాణ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజలకు ఇచ్చిన ఏ ఒక్క హామీని సీఎం కేసీఆర్ అమలు చేయలేదని, ఎన్నికల సమయంలో పలికిన ప్రగాల్బాలు అన్ని తక్షణమే అమలు చేయాలని టీమాస్ స్టీరింగ్ కమిటి రాష్ట్ర సభ్యులు నంద్యాల నర్సింహ్మరెడ్డి అన్నారు. టీమాస్ నాగర్‌కర్నూల్ జిల్లా కమిటి ఆధ్వర్యంలో గురువారం బీసి కాలనీలో ఏర్పాటు చేసిన సమావేశానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా అనేక సమస్యలు వెలుగులోకి తెస్తూ వాటిని తక్షణమే పరిష్కరించాలని డిమాండ్ చేశారు.ప్రభుత్వం అధికారంలోకి వచ్చిమూడు సంవత్సరాలు గడిచిన నేటికి నీళ్ళు, నిధులు, నియామకాలు ఆచరణకు నోచుకోలేదని విమర్శించారు. గ్రామీణ ప్రాంతాలలో ప్రజలు అనేక సమస్యలతో సతమతమవుతున్నారనీ, తెలంగాణ రాష్ట్రంలో సబ్బండ వర్గాలైన ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనార్టీలకరు పరిపాలన పరంగా న్యాయం జరగలేదన్నారు.టీ మాస్ ఆధ్వర్యంలో ఈనెల 22న నాగర్‌కర్నూల్ జిల్లా కలెక్టర్ కార్యాలయాన్ని దిగ్బదం చేస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా స్టీరింగ్ కమిటి సభ్యులు పర్వతాలు, ఆర్.శ్రీనివాసులు, కె. గీత, ఎ.యాదయ్య, సత్యనారాయణ, నవీన్, నర్సిహులు, వెంకటయ్య, సుధాకర్, బాలస్వామి తదితరులు పాల్గొన్నారు.

జిల్లా ఆసుపత్రిలో మూతపడిన వంటశాల

వనపర్తి న్యూటౌన్,జనవరి4,మనంన్యూస్ : వనపర్తి జిల్లా ఆసుపత్రిలో ప్రసూతి మహిళల కోసం ఏర్పాటు చేసిన వంటశాల గది మూతపడి బుజుపట్టి దర్శనమిస్తుంది. జిల్లాలోని 14 మండలాల, వివిధ గ్రామాల నుండి జిల్లా ఆసుప్రతికి ప్రసవం కోసం వస్తుంటారు. ఆపరేషన్ అనంతరం డాక్టర్ల పర్యవేక్షణలో వారం రోజులు ఆసుపత్రిలోనే ఉండాల్సి వస్తుంది. ఈ క్రమంలో ప్రసూతి మహిళల కోసం వారి వెంట వచ్చే బంధువుల కోసం వంట చేసుకునేందుకు ప్రత్యేకంగా వంటశాల గదిని ఏర్పాటు చేశారు. ఇందులో వంట చేసుకునేందుకు గ్యాస్ బండలు సప్లైయ్ చేయకపోవడంతో పోయిలు బుజులు పట్టిపోయాయి. దీంతో వారు ఆరుబయటే వంటలు చేసుకుంటు అవస్థలు పడుతున్నారు. ఈ క్రమంలో పందులు వంట చేసిన భోజనాన్ని పందులు లాక్కెళ్లడంతో వారు ఆకలితో అలాగే ఉండాల్సి వస్తుందని అధికారులు స్పందించి సురక్షితమైన వంటశాలను ఏర్పాటు చేయాలని కోరుతు న్నారు. జిల్లా ఆసుపత్రి సూపరిం టెండెంట్ డాక్టర్ శ్రీనివాస్ రెడ్డిని వివరణ కొరగా తాను వచ్చి నప్పటి నుంచి ఆ గది అలాగే ఉందని తనకేమి తెలియదని తెలుపడం విశేషం.



జిల్లా ఆసుపత్రి సూపరింటెండెంట్ శ్రీనివాస్‌రెడ్డి

రోడ్డు ప్రమాదంలో ఇద్దరు మృతి

బాలానగర్ జనవరి 4, మనం న్యూస్ ః బాలానగర్ మండల పరిదిలోని పెద్దాయపల్లి శివారులో గల నేషనల్ హైవే దగ్గర జరిగిన రోడ్డు ప్రమాదంలో ఇద్దరు వ్యక్తులు అక్కడిక్కడే మృతి చెందడం జరిగింది. కారులో ప్రమాణం చేస్తుండగా కారు ముందలిటైర్ పగిలి లారికిందకు కారు దూసుకెళ్లడంతో కారులో ప్రయాణిస్తున్న వారు అక్కడికక్కడే మృతి చెందడం జరిగింది. ఈ ఘటనలో గాయపడిన వారిని సమీపంలో గల ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకెళ్లడం జరిగింది.

వ్యక్తిగత మరుగుదొడ్లు నిర్మించుకోండి

బాలానగర్ జనవరి 4,మనం న్యూస్ ః బాలానగర్ మండల పరిదిలోని ఉడిత్యాల గ్రామంలో చంద్రశేఖర్ ఆజాద్ యువసేన ఆద్వర్యంలో వ్యక్తిగత మరుగుదొడ్లపై అవగాహన కల్పించారు. అద్యక్షులు రాఘవేందర్ మాట్లాడుతూ గ్రామంలో ప్రతి ఒక్కరు వ్యక్తిగత మరుగుదొడ్లు నిర్మించుకోవాలని వారు అన్నారు. వ్యక్తిగత మరుగుదొడ్లు నిర్మించుకుంటే ప్రభుత్వం నుండి హార్థిక సాయం అందజేయడం జరుగుతుందని ఆయన ప్రజలకు సూచించారు. వ్యక్తిగత మరుగుదొడ్లు వాడడం వల్ల అంటువ్యాదులు దరిచేరవని ఆయన పేర్కొన్నారు. కావున గ్రామంలో ప్రతి ఒక్కరు వ్యక్తిగత మరుగుదొడ్లు నిర్మించుకొని వినియోగించుకోవాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో సురేందర్, నరేష్, వేణుగోపాల్, రాఘవేందర్, గ్రామస్తులు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

బోయిళ్ల విద్యా సాగర్‌కు..టీఆర్ఎస్‌వి జిల్లా కో-ఆర్డినేటర్ శుభాకాంక్షలు



విద్యా సాగర్‌కు శుభాకాంక్షలు తెలుపుతున్న టిఆర్ఎస్‌వి జిల్లా కోఆర్డినేటర్

అలంపూర్, జనవరి 04, మనం. న్యూస్ : రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ సభ్యులు బోయిళ్ల విద్యా సాగర్‌కు జోగుళాంబ గద్వాల జిల్లా టిఆర్ఎస్‌వి జిల్లా కో-ఆర్డినేటర్ కుర్వ పల్లయ్య గురువారం హైదరాబాద్‌లో కలిసి శుభాకాంక్షలు తెలిపారు. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం జరిగిన ఉద్యమాల్లో కీలకంగా పని చేసిన విద్యా సాగర్‌కు ఎస్సీ, ఎస్టీ కమిషన్ సభ్యునిగా నియమించడం గర్వకారణమన్నారు. ఉస్మానియా యూనివర్శిటీలో చదువుతూ.. ప్రాణాలను సైతం లెక్కచెయ్యకుండా తెలంగాణ ఉద్యమంలో పోరాడారని తెలిపారు. తెలంగాణ ఉద్యమ కారులకు రాష్ట్ర ప్రభుత్వం సరైన గుర్తింపు ఇచ్చి నామినేటెడ్ పదవులు కేటాయించడం అభినందనీయమన్నారు. ఎస్సీ, ఎస్టీ కమిషన్ సభ్యునిగా బోయిళ్ల విద్యా సాగర్‌ను నియమించడం పట్ల ముఖ్యమంత్రి కెసిఆర్‌కు కృతజ్ఞతలు తెలిపారు.

దినఫలం (జనవరి 5)

మేషం
(అశ్విని, భరణి, కృత్తిక 1)

ఉద్యోగంలో మీకు ప్రాధాన్యం పెరుగుతుంది. వేతనాలు పెరిగే అవకాశం ఉంది. పెళ్లి సంబంధాలకు సంబంధించి గ్రీన్‌సిగ్నల్ లభిస్తుంది. సంతానం నుంచి శుభవార్తలు వింటారు. ప్రేమ వ్యవహారాలు ఫలిస్తాయి. ఆరోగ్యం మీద శ్రద్ధ పెట్టాలి.

వృషభం
(కత్తిక 2, 3, 4, రోహిణి, మృగశిర 1, 2)

వ్యాపారంలో ఉన్నవారికి అనుకూలంగా ఉంది. ఉద్యోగులు అప్రమత్తంగా ఉండాలి. పైఅధికారుల నుంచి మాట పడే అవకాశం ఉంది. ఆదాయానికి లోటు ఉండదు. ఖర్చులు పెరుగుతాయి. ప్రేమ వ్యవహారాల్లో ఇబ్బందులు ఎదురవుతాయి.

మిధునం
(మృగశిర 3, 4, ఆర్ద్ర, పునర్వసు 1. 2. 3)

పైఅధికారులు మీ మీద నమ్మకంతో మీకు కొన్ని ముఖ్యమెన పనులు అప్పగించే అవకాశం ఉంది. సంతానం నుంచి శుభ వార్తలు వింటారు. ప్రేమ వ్యవహారాలు ఫలిస్తాయి. పెళ్లి సంబంధాలు కుదిరే అవకాశం ఉంది. ఉద్యోగంలో బాధ్యతలు పెరుగుతాయి.

కర్కాటకం
(పునర్వసు 4, పుష్యమి, ఆశ్లేష)

ఉద్యోగంలో మార్పులు చేర్పులకు అవకాశం ఉంది. ఆరోగ్యం జాగ్రత్త. ఆదాయానికి లోటు ఉండదు. మీ సహాయం పొందిన బంధువులు ముఖం చాటేస్తారు. తల్లి ఆరోగ్యం ఆందోళన కలిగిస్తుంది. ప్రేమ వ్యవహారాలకు ఇంకా సమయం ఉంది.

సింహం
(మఖ, పుబ్బ, ఉత్తర 1, 2, 3)

స్థాన చలనానికి, ప్రయాణాలకు అవకాశం ఉంది. పెళ్లి సంబంధాలు కుదరవచ్చు. ప్రేమ వ్యవహారాలకు మాత్రం ఇది సమయం కాదు. ఆదాయం బాగానే ఉంటుంది కానీ ఖర్చులు అదుపు తప్పుతాయి. పని ఒత్తిడి బాగా పెరుగుతుంది.

కన్య
(ఉత్తర 4, హస్త, చిత్త 1, 2)

ఆదాయానికి, ఆరోగ్యానికి లోటు ఉండదు. కోర్టు కేసులు ఒక కొలిక్కి వస్తాయి. ఉద్యోగంలో పని భారం పెరుగుతుంది. ఎవరితోనూ వాదోపవాదాలకు దిగకండి. ప్రేమలకు అడ్డంకులు తొలగిపోతాయి. పెళ్లి సంబంధం కుదిరే అవకాశం ఉంది.

తుల
(చిత్త 3, 4, స్వాతి, విశాఖ 1, 2, 3)

సహచరులు, సన్నిహితుల నుంచి సహకారం లభిస్తుంది. ఉద్యోగంలో కాస్తంత ఒత్తిడి తగ్గుతుంది. ప్రమోషన్ మీద బదిలీ అయ్యే అవకాశం ఉంది. పెళ్లి సంబంధాలు కుదరవచ్చు. ప్రేమ వ్యవహారాలు ఫలించవచ్చు. ఆదాయం బాగానే ఉంటుంది.

వృశ్చికం
(విశాఖ 4, అనూరాధ, జ్యేష్ఠ)

ఆదాయం బాగానే ఉంటుంది కానీ, బంధువుల రాకపోకలతో ఖర్చులు పెరుగుతాయి. విహార యాత్రకు ప్లాన్ వేస్తారు. ఆరోగ్యం పట్ల తగినంత శ్రద్ధ అవసరం. ప్రేమ వ్యవహారాల్లో తొందరపాటు తగదు. సంతానం నుంచి శుభ వార్తలు వింటారు.

ధనస్సు
(మూల, పూర్వాషాఢ, ఉత్తరాషాఢ 1)

ఆదాయానికేమీ లోటుండదు కానీ, ఖర్చులు మీద పడతాయి. ఉద్యోగం మారే సూచనలున్నాయి. బంధువులతో వాగ్వాదాలు తలెత్తుతాయి. ప్రమోషన్ రావడానికి అవకాశం ఉంది. పెళ్లి బాజాలు మోగవచ్చు. ప్రేమలకు దూరంగా ఉండండి.

మకరం
(ఉత్తరాషాఢ 2, 3, 4, శ్రవణం, ధనిష్ట 1, 2)

ఆర్థికంగా బాగానే ఉంటుంది. ప్రమోషన్ మీద బదిలీకి అవకాశం ఉంది. బంధువుల తాకిడి ఎక్కువగా ఉంటుంది. ప్రేమ వ్యవహారాలు బెడిసికొట్టవచ్చు. పిల్లలు చదువుల్లో పురోగతి సాధిస్తారు. తిప్పుట ఎక్కువవుతుంది. పని భారం పెరుగుతుంది.

కుంభం
(ధనిష్ఠ 3, 4, శతభిషం, పూర్వాభాద్ర 1, 2, 3)

అడపా దడపా ప్రయాణాలు చేయాల్సి వస్తుంది. ఆదాయం పెరుగుతుంది. ఖర్చులు తగ్గించుకోవడానికి ప్రయత్నిస్తారు. ఆర్థిక సమస్యల నుంచి బయటపడతారు. ప్రమోషన్ వచ్చే అవకాశం ఉంది. పెళ్లి బాజాలు మోగుతాయి. ప్రేమలు ఫలిస్తాయి.

మీనం
(పూర్వాభాద్ర 4, ఉత్తరాభాద్ర, రేవతి)

ప్రేమలక, పెళ్లి సంబంధాలకు సమయం అనుకూలంగా ఉంది. ఆదాయం తగ్గే అవకాశ ం ఉంది. పై అధికారుల ప్రశంసలు పొందుతారు. ఆరోగ్యం జాగ్రత్త. పిల్లలు చదువుల్లో పురోగతి సాధిస్తారు. దూర ప్రయాణాలు సంభవం. వ్యాపారులకు బాగుంది.

ఘనంగా శ్రీనివాస రామానుజన్ జయంతి

కొత్తకోట, జనవరి4, మనం న్యూస్‌: మండల పరిధిలోని సంకిరెడ్డి పల్లి గ్రామంలో గణిత శాస్త్ర శ్రీ శ్రీనివాస రామనుజన్ జయంతిని జిల్లా పరిషత్ హైస్కూల్‌లో గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎన్ఆర్ఐలో నివాసం ఉంటున్న సంకిరెడ్డి పల్లి గ్రామ వాసి స్మిత్ అమర్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ సొంత గ్రామంలో నిర్వహిస్తున్న కార్యక్రమంలో పాల్గొన్నాలంటే ఎంతో ఆస్తతో వస్తున్నను మెము అమెరికా లో ఉన్న సొంత గ్రామం ఎప్పుడు మాకు కళ్లకు కట్టినట్లు కనిపిస్తుందని ఆయన విధ్యార్థిని విధ్యార్థులకు



విధ్యార్థులకు బహుమతులు అందజేస్తున్న స్మిత్ అమర్ రెడ్డి

తెలియాజేశారు. విధ్యార్థులు మంచిగా చదువుకొని ఉన్నత స్థాయికి రావాలని తెలియాజేశారు. అనంతరం స్కూల్‌లో క్లాస్ పస్ట్ వచ్చిన 10వ తరగతి జి. బాలక్రిష్ణ, 9 వతరగతి జి. శ్రావణి, 8వ తరగతి కె. నవీన్,7వ తరగతి కె. ప్రవళిక, 6వ తరగతి వి. శ్రావణి విధ్యార్థిని, విధ్యార్థులకు వెయ్యి నూట పదహరు రూపాయలు బహుమతులు అందజేశారు. అలాగే వివేకానంద కళాశాలలో ఉత్తమ విధ్యార్థులైన కృష్మాంజలి, లక్ష్మీ, కల్పన, ప్రవీణ్, స్వాతి, నందినిలకు వెయ్యి నూట పదహరు రూపాయలు అందజేశారు.

సాంఘీక సంక్షేమ గురుకుల పాఠశాలలో స్వయం పరిపాలనాదినోత్సవం

కొల్లాపూర్, జనవరి04, మనంన్యూస్‌: సాంఘీక సంక్షేమ గురుకుల పాఠశాలలో గురువారం ఘనంగా స్వయం పరిపాలన దినోత్సవం నిర్వహించారు. పాఠశాలలో విద్యను అభ్యసిస్తున్న విద్యార్థులు ఉపాధ్యాయులయ్యారు.30 విద్యార్థులు ఉపాధ్యాయులుగా విధులు నిర్వహించారు. సెక్రటరీగా సుస్మిత, ఆర్‌సిఓగా స్వప్న, డిఈఓగా అక్షయ, ప్రిన్సిపాల్‌గా ప్రశాంతి,వైస్ ప్రిన్సిపాల్‌గా కె. నందినిలు విధులు నిర్వహించారు. ఇందులో ఉత్తమంగా బోధించిన 9 విద్యార్థి ఉపాధ్యాయులకు ఉత్తమ ఉపాధ్యాయులుగా కమిటి మెంబర్లైన స్వప్న, ప్రియాంక, కవితలు గుర్తించారు.ముగింపు సభలో ముఖ్యఅతిథిగా పాల్గొన పాఠశాల కమిటి చైర్మన్ ఎల్. వెంకట్ మాట్లాడుతూ విద్యార్థులు ఉపాధ్యా యులైన వేళ కన్నుల పండుగగా ఉందన్నారు. విద్యార్థులు నిజంగా ఉపాధ్యా యులుగా వ్యవహరించిన తీరు బాగుందన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్‌పాల్ పాండు నాయక్, వైస్ ప్రిన్సిపాల్ వి. రామకష్ణ, డిఈఓ జ్యోతి, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



స్వయం పరిపాలన దినోత్సవంలో విద్యార్థి ఉపాధ్యాయులు, అధ్యాపకబృదం,పాఠశాల కమిటి చైర్మన్‌ఎల్ వెంకట్

సీపీఎస్ రద్దు పీఆర్‌టీయుతోనే సాధ్యం



పిఆర్‌టియు డైరీ, క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న మార్కెట్ ఛైర్మన్, సర్పంచు



ఉపాధ్యాయులను ఉద్దేశించి మాట్లాడుతున్న మార్కెట్ ఛైర్మన్ విష్ణువర్ధన్‌రెడ్డి

అలంపూర్, జనవరి 04, మనం. న్యూస్ : సిపిఎస్ విధానాన్ని రద్దు చేయించి పాత పెన్షన్ విధానాన్ని కొనసాగించాలంటే పిఆర్‌టియు ఉపాధ్యాయ సంఘంతోనే సాధ్యమౌతుందని మార్కెట్ కమిటీ ఛైర్మన్ పటేల్ విష్ణువర్ధన్‌రెడ్డి తెలిపారు. పట్టణంలోని న్యూప్లాట్స్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో పిఆర్‌టియు 2018 క్యాలెండర్, డైరీని గురువారం ఆవిష్కరించారు. కార్యక్రమంలో మార్కెట్ ఛైర్మన్‌తోపాటు సర్పంచు పి. జయరాముడు, మాజీ ఆలయ కమిటీ ఛైర్మన్ నారాయణరెడ్డి, ఎంఇఓ అశోక్ కుమార్, పిఆర్‌టియు రాష్ట్ర అసోసియేషన్ అధ్యక్షులు ఇ. వెంకట్రామయ్యశెట్టి, జిహెచ్‌ఎంలు వెంకటరంగయ్య, హేమలతలు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... తెలంగాణ రాష్ట్రంలో ఉపాధ్యాయుల సంఘాలలో పిఆర్‌టియు పెద్ద సంఘం అన్నారు. టిఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాతనే ఏకీకృత సర్వీస్ రూల్స్‌ను సాధించడం జరిగిందన్నారు. పిఆర్‌టియు ఆధ్వర్యంలో సిపిఎస్‌ను రద్దు చేయించేందుకు ప్రభుత్వంతో కలిసి ముందుకు సాగాలన్నారు. బంగారు తెలంగాణను సాధించుకోవడంలో పిఆర్‌టియు సంఘం సేవలు అవసరమన్నారు. పిఆర్‌టియు సంఘానికి అజెండా, జెండా ఉపాధ్యా సమస్యల పరిష్కారమే అని పిఆర్‌టియు రాష్ట్ర అసోసియేషన్ అధ్యక్షులు వెంకట్రామయ్యశెట్టి తెలిపారు. అధికారంలో ఏ ప్రభుత్వం ఉన్నా.. సమన్వయంతో ఉపాధ్యాయుల పక్షాన నిలబడి పని చేస్తుందన్నారు. పిఆర్‌టియు ఆధ్వర్యంలో పరిష్కరించిన ఉపాధ్యాయుల సమస్యలు ఎన్నో ఉన్నాయని అన్నారు. సిపిఎస్ అంతం.. పిఆర్‌టియు పంతం అని జాతీయ స్థాయిలో ఉద్యమ కార్యాచరణ ప్రణాళికతో ముందుకు సాగుతామన్నారు. ఢిల్లీలోని జంతర్ మంతర్‌లో ధర్నా చేసిన ఘనత పిఆర్‌టియుకే దక్కుతుందన్నారు. న్యూప్లాట్స్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు ఆలయ కమిటీ మాజీ ఛైర్మన్ నారాయణరెడ్డి ఐదు సీలింగ్ ఫ్యాన్లు విరాళంగా అందజేస్తానని ప్రకటించినందుకు కృతజ్ఞతలు తెలిపారు. వీరి కుమారుడు కూడా రూ. 1.20లక్షలు విద్యార్థుల కోసం ఖర్చు చేయడం జరిగిందన్నారు. ప్రభుత్వానికి, ఉపాధ్యాయులకు అనుసంధానంగా పిఆర్‌టియు పని చేస్తుందని, సిపిఎస్‌ను రద్దు చేయించడంలో పిఆర్‌టియు ముందు భాగాన ఉండాలని సర్పంచు పి. జయరాముడు సూచించారు. పిఆర్‌టియు ఉపాధ్యాయ సంఘం బలమైనది, ఎమ్మెల్సీన సహకారంతో ఏకీకత సర్వీస్ రూల్స్‌ను సాధించుకున్నట్లు మాజీ ఛైర్మన్ నారాయణరెడ్డి తెలిపారు. పిఆర్‌టియు సంఘాన్ని మరింత బలోపేతం చేసేందుకు ఉపాధ్యాయులు కలిసి రావాలని మండల అధ్యక్ష, కార్యదర్శులు బి. వెంకటనాయుడు, బి. శ్యాంసన్‌లు కోరారు. నాలుగు దశాబ్దాలుగా ఎన్నో కార్యక్రమాలు చేపట్టి ఉపాధ్యాయుల పక్షాన నిలబడి పని చేశామని గుర్తు చేశారు. రాష్ట్రంలో జిల్లాల్లో, మండలాల్లో పిఆర్‌టియు ఉపాధ్యాయ సంఘానికి ఎంతో ప్రాముఖ్యత ఉందన్నారు. కార్యక్రమంలో పిఆర్‌టియు రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జనార్ధన్, జిల్లా కార్యవర్గ సభ్యులు నాగేశ్వర్‌రావు, మండల కార్యవర్గ సభ్యులు శంకరాచారి, అహ్మద్ హుస్సేన్, లక్ష్మణ్, వెంకటేశ్వర్‌రావు, రవీంద్రస్వామి, మహిళా ఉపాధ్యాయులు సుగుణ, అనీత, మెర్లిన్, సుజాత తదితరులు పాల్గొన్నారు.

ఆర్‌ఎస్‌ఎస్, బీజేపీ నేతల్లారా ఖబర్దార్

– దళితులను అణచివేయాలని చూస్తే సహించం

– ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు మల్లేపల్లి జగన్

కల్వకుర్తిటౌన్, జనవరి04, మనంన్యూస్ : ఆర్‌ఎస్‌ఎస్, బీజేపీ నేతలు దళితులను దేశంలో పూర్తిగా అణచివేసేందుకు కుట్ర చేస్తున్నారని, అయితే వారి ఆటలను ఎట్టి పరిస్థితుల్లో సాగనించేది లేదని దళితులపై దాడులు చేస్తే ఖబర్దార్ అని ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు మల్లేపల్లి జగన్ హెచ్చరించారు. కల్వకుర్తిలోని ఆర్‌అండ్‌బీ అతిథి గృహంలో గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. మత చాంచసవాదుల వికృత చేష్టలు రోజురోజుకు మితిమీరి పోతున్నాయని, రాష్ట్రరాష్ట్రలో చోటు చేసుకున్న సంఘటన అందుకు నిదర్శనం అని పేర్కొన్నారు. ఆంగ్లేయుల పాలన సమయంలో మహారాష్ట్రలోని దళితులకు సైన్యంలో చోటు కల్పించని నేపథ్యంలో సుమారు 200 ఏళ్ల క్రితం మహార్ అనే మాల వర్గానికి చెందిన వారు బ్రిటీష్ సైన్యంలో చేరారని అయితే దుష్టపాలకు విరుద్ధంగా పోరాటం సాగించి మృత్యువాత పడిన వారిని



కల్వకుర్తిలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు మల్లేపల్లి జగన్

స్మరిస్తూ ప్రతి ఏడు జనవరి1న సంస్మరణ నిర్వహించడం జరుగుతుందని అయితే ఆర్‌ఎస్‌ఎస్, బీజేపీ నేతలు సభ నిర్వహించుకోకుండా దళితులను తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నారని మల్లేపల్లి జగన్ తెలిపారు. మహారాష్ట్రంలోని బీజేపీ ప్రభుత్వం దళితులను అణచి వేసే కుట్ర చేస్తుందని విమర్శించారు. దళిత జాతి పూర్తిగా ఏకతాటిపైకి వస్తే కేంద్రం, రాష్ట్రాల్లోని ప్రభుత్వాలకు మనుగడే ఉండని పేర్కొన్నారు. కేంద్రంలో బీజేపీ కొలువుదీరిన అనంతరం రాజ్యాంగాన్ని అపహాస్యం చేసేలా నేతలు మాట్లాడుతున్నారని జగన్ తెలిపారు. రాజ్యాంగంపై సంపూర్ణ గౌరవం ఉందని పేర్కొంటూనే రాజ్యాంగాన్ని మార్చేందుకు వెనుకాడమని తెగేసి చెప్పడం ఏంటని ఆయన ప్రశ్నించారు. సమావేశంలో కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి మిర్యాల శ్రీనివాస్‌రెడ్డి, పట్టణ అధ్యక్షులు శ్రీరాములుగౌడ్, నాయకులు జగదీశ్వర్, రాంచంద్‌సింగ్, శ్రీనివాసులు, రామకృష్ణ, వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

కేసీఆర్‌ది ప్రజారంజక పాలన

కల్వకుర్తి, జనవరి04, మనంన్యూస్ : ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఉద్యమంలో యావత్తు తెలంగాణ ప్రజలను ఒక్కతాటి పైకి తీసుకువచ్చి అసాధ్యం అనుకున్న ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఆకాంక్షను సుసాధ్యం చేసిన టీఆర్‌ఎస్ అధినేత, సీఎం కేసీఆర్ ప్రజారంజక పాలన సాగిస్తున్నారని టీఆర్‌ఎస్ రాష్ట్ర నాయకులు గోళి శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు. గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. గత పాలకుల నిర్లక్ష పూరిత వైఖరితో తెలంగాణలోని అన్ని జిల్లాలకు చెందిన ప్రజలు అభివృద్ధికి నోచుకోలేదని, అయితే కేసీఆర్ నాయకత్వంలో టీఆర్‌ఎస్ అధికారంలోకి వచ్చిన అనంతరం పెండింగ్ ప్రాజెక్టులను పూర్తి చేయడంతో పాటు, నూతన ప్రాజెక్టులను పూర్తి చేస్తూ తెలంగాణలోని వలస జిల్లాలను ఆకుపచ్చ జిల్లాలుగా మార్చుతూ వలస వెళ్లిన గ్రామీణ ప్రాంత ప్రజలు తిరిగి సొంత ఊళ్లకు వచ్చేలా చేసిన ఘనత సీఎం కేసీఆర్‌కే దక్కుతుందని గోళి శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు. అన్ని వర్గాల ప్రజల అభివృద్ధే లక్ష్యంగా నిరంతరం కృషి చేస్తున్న టీఆర్‌ఎస్ ప్రభుత్వంపై ప్రతిపక్ష పార్టీలకు చెందిన నేతలు బురదజల్లే ప్రయత్నం చేస్తున్నారని గోళి శ్రీనివాస్‌రెడ్డి విమర్శించారు. అభివృద్ధి నిరోధకులుగా మారుతున్న ప్రతిపక్ష పార్టీలకు వచ్చే ఎన్నికల్లో మరోసారి తెలంగాణ ప్రజలు బుద్ధి చెప్పనున్నట్లు గోళి శ్రీనివాస్‌రెడ్డి హెచ్చరించారు. సంక్షభంలో కూరుకుపోయిన విద్యుత్, వ్యవసాయ రంగాలను గట్టెక్కించి దేశంలో ఏరాష్ట్రంలో ఏరాజకీయ పార్టీకి సాధ్యం కాని 24 గంటల విద్యుత్‌ను తెలంగాణ ప్రజలకు ఇవ్వడంతో కేసీఆర్ చరిత్రలో నిలువనున్నారని తెలిపారు. రైతుల ఇబ్బందులను తీర్చిన ఘనత సీఎం కేసీఆర్‌కు దక్కుతుందని గోళి శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు. అంతరించి పోతున్న కుల వృత్తులకు జీవం పోస్తూ ఒక్కో కులానికి ఇంటి పెద్ద దిక్కుగా, పెద్ద కొడుకుగా మారుతూ కుల వృత్తులపై ఆధారపడి జీవనం సాగిస్తున్న ప్రజలను వారికి జీవితానికి కేసీఆర్ భరోసా కల్పించారని గోళి శ్రీనివాస్‌రెడ్డి వివరించారు. అబివృద్ధి, ప్రజా సంక్షేమ పథకాలను విజయవంతంగా అమలు చేయడంలో టీఆర్‌ఎస్ ప్రభుత్వం నూటికి నూరుశాతం విజయం సాదించిందని గోళి శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు. కేఎల్‌ఐ



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న టీఆర్‌ఎస్ రాష్ట్ర నాయకులు గోళి శ్రీనివాస్‌రెడ్డి

కాలువను పూర్తి చేసి దశాబ్దాలుగా సాగునీటి కోసం ఎదురు చూస్తున్న ఈ ప్రాంత ప్రజల కష్టాలను తీర్చడంతో కల్వకుర్తి ప్రాంత ప్రజలు టీఆర్‌ఎస్, కేసీఆర్‌కు రుణపడి ఉంటారని ఆయన పేర్కొన్నారు. వచ్చే ఎన్నికల్లో గత ఎన్నికల కంటే మరింత అత్యధిక మెజార్జీతో రాష్ట్రంలో వరుసగా రెండవ సారి కేసీఆర నాయకత్వంలో టీఆర్‌ఎస్ ప్రభుత్వం ఏర్పాటు కావడం ఖాయమని, ప్రజా సంక్షేమం కోసం, కల్వకుర్తి ప్రాంత ప్రజల అభివృద్ధి కోసం తాను అహర్నిషలు కృషి చేయనున్నట్లు గోళి శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు. సమావేశంలో టీఆర్‌ఎస్ జిల్లా రైతు విభాగం నాయకులు రూపం వెంకట్‌రెడ్డి, యూత్ వింగ్ నాయకులు సురమల్ల సుభాష్, గుమ్మకొండ రాజు, చంద్రశేఖర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఎంజేఆర్ సేవలు అభినందనీయం

తెలకపల్లి, జనవరి04, మనంన్యూస్: స్థానిక ఎమ్మెల్యే మర్రి జనార్ధన్‌రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించే ఎంజేఆర్ ట్రస్టు సేవలు నిరుద్యోగ యువకులకు, మహిళలకు ఎంతో ఉపయోగమని ట్రస్టు నిర్వహిస్తున్న సేవలు అభినందనీయమని టీఆర్‌ఎస్ మండల అధ్యక్షులు హన్మంత్‌రావు అన్నారు . గురువారం మండల కేంద్రంలోని బంగారు తెలంగాణ భవన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఎంజేఆర్ ట్రస్టు ద్వారా ఈ నెల 4,5,6 తేదీలలో సంక్రాంతి పండుగ సంధర్భంగా ముగ్గుల పోటీలు, గ్రామీణ స్థాయిలో ఈనెల 8న మండల స్థాయిలో, 12న తాలుకా స్థాయిలో నిర్వహించనున్నట్లు తెలిపారు. గెలుపొందిన వారికి బహుమతులతోపాటు తాలుకాస్థాయిలో విజయం సాధించిన వారికి మొదటి బహుమతి రూ. 5వేలు, రెండవ బహుమతి రూ. 3 వేలు, మూడవ బహుమతి రూ. 1500ల విలువ చేసే చీరలను మహిళలకు అందిచనున్నట్లు తెలిపారు. అదేవిధంగా యువకులకు ఈనెల 10,11,12 తేదీలలో కబడ్డీ పోటీలు నిర్వహించనున్నట్లు తెలిపారు. కబడ్డీ దరఖాస్తు ఫారాలు గ్రామానికి ఒకటి చొప్పున పంపించాలని దరఖాస్తు ఫారాలు టీఆర్‌ఎస్ మండల పార్టీ కార్యాలయంలో లభించనున్నట్లు తెలిపారు. తెలకపల్లి ముగ్గుల పోటీ నిర్వాహణ బాధ్యత స్థానిక సర్పంచ్ నిర్మలమ్మ, పార్టీ అధ్యక్షురాలు విజయలక్ష్మి, ఎంపిటిసిలు భాగ్యమ్మ, నర్మదలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ పోటీలకు ఆసక్తిగల మహిళలు, యువకులు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలోటీఆర్‌ఎస్ మండల కార్యదర్శి ఆర్. కృష్ణయ్య మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు.



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న టీఆర్‌ఎస్ మండలాధ్యక్షులు హన్మంత్‌రావు

ప్రయివేట్ రంగాలకు ప్రభుత్వం వత్తాసు



సమావేశంలో మాట్లాడుతున్న నంద్యాల నర్సింహ్మారెడ్డి

తెలకపల్లి, జనవరి04, మనంన్యూస్: రిజర్వేషన్ రంగాలను నీరు గారుస్తూ ప్రయివేట్ పెట్టుబడిదారులు పారిశ్రామిక రంగాలకు రాష్ట్రప్రభుత్వం ప్రోత్సహిస్తూ వత్తాసు పలుకుతుందని టీమాస్ రాష్ట్ర కమిటి సభ్యులు నంద్యాల నర్సింహ్మారెడ్డి అన్నారు. బుధవారం రాత్రి కారువంగ గ్రామంలో జరిగినటీమాస్ గ్రామ జనరల్ బాడీ సమావేశంలో మాట్లాడుతూ సామాజికంగా, ఆర్థికంగా వెనకబడిన వారు అంతకంతకు వెనకబడిపోతుంటే కోటీశ్వర్లు శతకోటీశ్వర్లుగా ఎదుగుతున్నారన్నారు. పట్టణ స్థాయిలో ఉన్న వసతులు గ్రామ స్థాయిలో ఉండాలని కోరారు. గ్రామాలలో ఉంటున్న వారు ప్రజలుగా ప్రభుత్వలకు కనిపించడం లేదా అని ప్రశ్నించారు.అనంతరం టీమాస్ గ్రామ కమిటిని ఎన్నుకున్నారు. చైర్మన్‌గా దొడ్డి ఆనంద్, కన్వీనర్‌గా నందిపేట భాస్కర్, కోకన్వీనర్‌గా గాజుల లక్ష్మయ్య, నరేష్, రజినీతో పాటు స్టీరింగ్ కమిటిని ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా టీకోకన్వీనర్ గోపాస్ లక్ష్మణ్; పర్వతాలు, సర్పంచ్ కట్టా శేఖర్‌రెడ్డి, మాజీ సర్పంచులు జంగయ్య, నీలం చంద్రయ్య, పరుషరాములు, విజయ్‌గౌడ్, కాశన్న తదితరులు పాల్గొన్నారు.

మఖ్తల్‌లో నేడు 35వ అయ్యప మహాపడిపూజ

మఖ్తల్ మనం న్యూస్: మఖ్తల్ పట్టణంలోని స్థానిక అయ్యప్పస్వామి దేవాలయంలో నేడు మహాపడిపూజ కార్యక్రమానికి సర్వం సిద్ధమైంది. ఈ కార్యక్రమానికి అఖిలభారత అయ్యప్ప దీక్షా సేవా సమితి వ్యవస్థాపకులు రాజ్‌దేశ్‌పాండే హాజరవుతుండగా, అశోక్‌గౌడ్, గురువాస్వామి ఆద్వర్యంలో అంగ రంగ వైభవంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేశారు. ఉదయం గోపూజ, గణపతి హోమం, అనంత రం, కలశస్థాపనతోపాటు ఈశ్వరాలయం నుంచి అయ్యప్ప స్వామి దేవాలయం వరకు ఊరేగింపు ఉంటుందన్నారు. ఆ తర్వాత ద్వజారోహణ కార్యక్రమం. మహాపడిపూజ ప్రారంభం అవుతుందన్నారు. మహిళలకు కుంకుమార్చన చేపడతామన్నారు. సుమారు 5వేల నుండి 10వేల మంది భక్తులు హాజరయ్యే అవకాశం ఉందని , అందుకు తగినట్లే అన్న దానంతో పాటు ఇతర ఏర్పాట్లు చేస్తున్నామని నిర్వాహకులు తెలిపారు. ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్‌రెడ్డి, దంతపలుతో పాటు మాజీ ఎమ్మెల్యేలు, స్థానిక ప్రజాప్రతినిధులు, అన్ని పార్టీల నేతలకు ఆహ్వానాలు పంపామన్నారు.

యూటీఎఫ్ క్యాలెండర్ ఆవిష్కరణన ఎంఈవో

మఖ్తల్ జనవరి 4,మనం న్యూస్: తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఎంఈవో లక్ష్మినారాయణ గురువారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా యూటీఎఫ్ నాయకులు మాట్లాడుతూ ఉపాధ్యాయుల సమస్యలను ప్రభుత్వం పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. పండిట్, పీఈటీలను అప్‌గ్రేడ్ చేస్తూ జీవో విడుదల చేయాలని డిమాండ్ చేశారు. సీపీఎస్ రద్దు చేస్తామని హామీ ఇచ్చి, ఆ తర్వాత తుంగలో తొక్కారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ నెల 7న సీఎం సొంత నియోజకవర్గం గజ్వేల్‌లో జరిగే ఆయుత ధర్మదీక్ష సభకు పెద్ద ఎత్తున హాజరై సీపీఎస్ రద్దు కొరకు పోరాడాలని కోరారు. ఈ కార్యక్రమంలో యూటీఎఫ్ జిల్లా కార్యదర్శి వేణుగోపాల్, కతలయ్య, రాములు, సందీఫ్, నాగరాజు, గులాం, ఫజల్, అశోక్, గోపాల్, అలీ, బాలప్ప తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థుల భవిష్యత్తు ఉపాధ్యాయులపైనే చదువుల్లో పోటీతత్వం ఉండాలి

- జెడ్పీటీసి సూర్యబాబుగౌడ్,
- సర్పంచు జయరాముడు
- డిజిటల్ తరగతులు ప్రారంభం



డిజిటల్ క్లాసులను ప్రారంభిస్తున్న జెడ్పీటీసి, సర్పంచు



బాలికల కరాటే క్లాసుల ప్రారంభంలో ప్రజాప్రతినిధులు, ఉపాధ్యాయులు

అలంపూర్, జనవరి 04, మనం. న్యూస్ : విద్యార్థుల భవిష్యత్తు ఉపాధ్యాయులపైనే ఆధారపడి ఉందని, విద్యా బోధనలో, చదువుల్లో రాణించేందుకు పోటీ తత్వం అలవర్చు కోవాలని జెడ్పీటిసి సూర్యబాబుగౌడ్, సర్పంచు పి. జయరాముడులు సూచించారు. పట్టణంలోని న్యూప్లాట్స్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో డిజిటల్ తరగతులను వారు గురువారం ప్రారంభించారు. ప్రారంభోత్సవానికి జెడ్పీటిసి, సర్పంచుతోపాటు జిల్లా సెక్టోరియల్ అధికారి ఎం. రామకృష్ణ, ఎంఇఓ అశోక్ కుమార్, జిహెచ్‌ఎంలు వెంకటరంగయ్య, హేమలత, అనీల్ కుమార్‌లు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. డిజిటల్ క్లాసుల ద్వారా విద్యా బోధన విద్యార్థులకు ఎంతో ఉపయోగపడుతుందన్నారు. పాఠ్యాంశాల్లోని అనేక సందేహాలకు ప్రత్యక్షంగా సమాధానాలు దొరుకుతాయన్నారు. ప్రాక్టికల్‌గా విద్యా బోధన వల్ల ఎక్కువ విషయాలను విద్యార్థులు గుర్తుంచుకుంటారని తెలిపారు. విద్యార్థుల హాజరు శాతం కూడా పెరగాలన్నారు. వీటి ద్వారా సిలబస్‌పై విద్యార్థులు అవగాహన పెంచుకొని చదువుల్లో రాణించాలని సూచించారు. విద్యా వ్యవస్థలో పోటీ తత్వం నెలకొందని, అందుకు అనుగుణంగా విద్యార్థులు, ఉపాధ్యాయులు ఉత్తీర్ణత శాతం పెంచేందుకు కృషి చేయాలన్నారు. న్యూప్లాట్స్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల అభివృద్ధికి జిహెచ్‌ఎం వెంకటరంగయ్య, ఉపాధ్యాయుల కృషి ఎంతో ఉందన్నారు. గురువులను గౌరవిస్తూ.. క్రమశిక్షణతో విద్యా బుద్ధులు నేర్చుకొని మంచి ఫలితాలు సాధించి పాఠశాలకు పేరు తీసుకురావాలన్నారు. డిజిటల్ క్లాసుల వల్ల చదువు పట్ల విద్యార్థులకు ఆసక్తి పెరుగుతుందన్నారు. విని, చూసి పాఠ్యాంశాలు నేర్చుకునేందుకే ప్రభుత్వం డిజిటల్ క్లాసులను ఏర్పాటు చేసిందన్నారు. ఉపాధ్యాయులు బోధించే విషయాలతోపాటు డిజిటల్ క్లాసులను అనుసంధానం చేసుకొని సందేహాలను నివృత్త చేసుకుంటూ.. ముందుకు పోవాలని విద్యార్థులకు సూచించారు. జిల్లా సెక్టోరియల్ అధికారి రామకృష్ణ మాట్లాడుతూ... అన్నీ ప్రభుత్వ ఉన్నత పాఠశాలల్లో తప్పకుండా డిజిటల్ క్లాసులు ఏర్పాటు చేయాలన్నారు. లేనిచో ప్రధానోపాధ్యాయులు బాధ్యత వహించాలన్నారు. ఇందుకు సంబంధించిన రూ. 80వేలు ప్రధానోపాధ్యాయుల అకౌంట్లలో జమచేయడం జరిగిందన్నారు. ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు చొరవ తీసుకోకపోవడంతో విద్యార్థులు డిజిటల్ క్లాసులు కోల్పోయే అవకాశం ఉందన్నారు. ఇచ్చిన డబ్బులు ఖర్చు చేసి విద్యార్థులకు సాంకేతిక విద్యను అందించాలని సూచించారు. పరీక్షల్లో ఎక్కువ మార్కులు ఎలా సాధించాలి? చదువు ప్రాముఖ్యత, విద్యార్థుల క్రమశిక్షణ వంటి వ్యక్తిత్వ వికాస తరగతుల ద్వారా వివరించాలన్నారు. అన్నీ ప్రభుత్వ పాఠశాలల్లోని కంప్యూటర్లు మరమ్మతులు చేయించడం జరుగుతుందన్నారు. ఎస్ఎస్ఎ కార్యక్రమాలను విజయవంతం చేయాలన్నారు. ఇతర గ్రామాల నుండి పాఠశాలకు వచ్చే విద్యార్థులకు ప్రభుత్వం బస్సు ఛార్జీ కింద రూ. 3వేలు ఇస్తుందన్నారు. ఇందు కోసం ఆయా విద్యార్థులు బ్యాంకు అకౌంట్ నెంబర్లు ఇవ్వాలని సూచించారు. 100 మంది విద్యార్థులు ఉన్న పాఠశాలకు ప్రతి విద్యార్థికి రూ. 200ల చొప్పున టూరులకు వెళ్లడానికి ఇవ్వడం జరుగుతుందన్నారు. ఎస్ఎస్‌సి పరీక్షల్లో మంచి ఫలితాలు సాధించాలని విద్యార్థులను కోరారు. పాఠశాలలో ఎమ్మెల్యే బోరు వేయించారని, మోటరు ఏర్పాటుకు సహకరించాలని జిహెచ్‌ఎం వెంకటరంగయ్య ప్రజాప్రతినిధులను కోరారు. కంప్యూటర్ ల్యాబ్ ఏర్పాటుకు కృషి చేయాలని సెక్టోరియల్ అధికారి రామకృష్ణను జిహెచ్‌ఎం కోరారు. అలాగే పాఠశాలలోని విద్యార్థినులకు ఆత్మ రక్షణ కోసం కరాటే క్లాసులను ప్రారంభించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు వి. శంకరాచారి, బషీర్ అహ్మద్, బలరాం, సాయిప్రకాష్, నజీమతబసుమ్, ఆదాంబీ, బి. నాగరాజు, ఆర్పీలు వెంకటేష్, రమేష్, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు శ్రీలత, ఉపాధ్యాయులు అన్నపూర్ణ, వెంకట్రామయ్యశెట్టి, ప్రభాకర్, ఎస్ఎంసి ఛైర్మన్ కమ్మురున్నీసా బేగం తదితరులు పాల్గొన్నారు.

అక్రమ అరెస్టులతో మాదిగ ఉద్యమాన్ని ఆపలేరు

- 23 ఏండ్ల ఉద్యమ చరిత్రలో ఎన్నడు లేని అక్రమ అరెస్టులు ఈ దొరల పాలనలోనే
- మాదిగలపై ప్రభుత్వం కుట్రపూరిత చర్యలకు పూనుకుంటుంది
- ప్రజాస్వామ్య ఉద్యమాలను అనుగదొక్కుతూ రాజరిక దొరలపాలన కొనసాగుతుంది
- కృష్ణమాదిగను బేషరత్తుగా విడుదల చేయాలని డిమాండ్
- ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యదర్శి గూట విజయ్ మాదిగ



డిఆర్వో మధుసూదన్‌నాయక్‌కు వినతిపత్రం అందజేస్తున్న ఎమ్మార్పీఎస్ , ఎంఎస్ఎఫ్ నాయకులు

నాగర్‌కర్నూల టౌన్, జనవరి04, మనంన్యూస్ః భారత రాజ్యాంగానికి లోబడి 23 ఏండ్లుగా జనాభా దమాష ప్రకారం ఉమ్మడి రిజర్వేషన్‌ను ఎ,బి,సి, డిలుగా వర్గీకరించుకోవాలనే డిమాండ్‌తో శాంతియుత మార్గంలో ప్రజస్వామ్య పద్ధతిలో మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి ఉద్యమాన్ని నిర్వహిస్తుంది. అందులో భాగంగా అఖిల పక్షాన్ని ఢిల్లీకి తీసుకవెళ్ళే విషయంలో జరిగిన జాప్యాన్ని నిరసిస్తూ మాదిగ దండోరా వ్యవస్థాపకులు మందా కృష్ణా మాదిగా 24 గంటల ఉపవాస దీక్షకు పిలుపు నిచ్చిన నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం వెయ్యి మంది పోలీసులను మాదిగ దండోరా రాష్ట్ర కార్యాలయాన్ని దిగ్బందించి మందాకృష్ణ మాదిగను అక్రమంగా అరెస్టు చేయడం మాదిగలను అనుగదొక్కడమేనని, అక్రమ అరెస్టులో మాదిగ ఉద్యమాన్ని ప్రభుత్వాలు అణచ లేవని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యదర్శి గూట విజయ్ మాదిగ ఆరోపించారు. మాదిగ దండోరా వ్యవస్థాపక అధ్యక్షులు మందా కృష్ణ మాదిగను భేషరత్తుగా విడుదల చేయాలంటూ పలు డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని గురువారం జిల్లా రెవెన్యూ అధికారి మధుసూదన్‌నాయక్ కు అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఓట్లకోసం జిమ్మికులాడుతున్న రాష్ట్ర ప్రభుత్వం ప్రజాస్వామ్యానికి విరుద్ధంగా తమ ప్రవర్తను మార్చుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సకల కుల ఉద్యమాలకు ఆదర్శంగా నిలిచిన మాదిగ దండోరా ఉద్యమాన్ని దొరల పాలనలో అడుగడుగున అరెస్టులతో అడ్డుకుంటూ అవమాన పర్చుతున్నారు. అకారణంగా మాదిగలపై రాష్ట్ర ప్రభుత్వం అణిచివేత ధోరణి కొనసాగిస్తే తగిన గుణపాఠం చెబుతామని హెచ్చరించారు. 2019 ఎన్నికల్లో ఈ రాష్ట్రంలో మాదిగల సత్తాను దొరలకు చూపిస్తామన్నారు. బేషరత్తుగా మాదిగ దండోరా వ్యవస్థాపక అధ్యక్షులు మందాకృష్ణమాదిగను విడుదల చేయకపోతే దేశవ్యాప్తంగా ఆందోళన కార్యక్రమాలను ఉదృతం చేస్తామన్నారు.ప్రజాస్వామ్యాన్ని కూనీ చేస్తూ రాచరిక దొరల పాలనను రాష్ట్రంలో కొనసాగుతుందని ఆరోపించారు. రాష్ట్రంలో మాదిగలను గ్రూపులుగా విభజించి దొరలపాలనకు అనుకూలంగా మలుచుకుంటున్నారన్నారు. ఈ దుస్థితిని మాదిగ సమాజానికి ప్రచారం ద్వారా చేరవేస్తామని తెలిపారు. దొరల పాలనను, పోకడలను మానుకోకపోతే మాదిగలనుంచి ఒక్క ఓటు ఆశించడానికి నీకు అర్హత లేదని సూచించారు. కృష్ణ మాదిగను విడుదల చేయని పక్షంలో రేపటి నుండి వివిధ ప్రజాసంఘాలు, కుల సంఘాలతో కలిసి జిల్లా వ్యాప్తంగా ఆందోళన కార్యక్రమాలకు పూనుకుంటామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో ఎంఎస్ఎఫ్ నాయకులు, నియోజకవర్గ ఇన్‌చార్జి యాపచెట్టు లాల్, ఎమ్మార్పీఎస్ నాయకులు కందాల నాగేష్, చందు, వెంకటేష్,గోపాల్, అశోక్, అజయ్ తదితరులు పాల్గొన్నారు.

స్వచ్ఛ సర్వేక్షణ్‌లో ప్రతి ఒక్కరూ బాగస్వాములు కావాలి

కల్వకుర్తిరూరల్, జనవరి04, మనంన్యూస్ : స్వచ్ఛ సర్వేక్షణలో ప్రతి ఒక్కరూ బాగస్వాములు కావాల్సిన అవసరం ఉందని, ప్రజల చైతన్యంతోనే సమాజ మార్పు సాధ్యం అవుతుందని నగర పంచాయతీ కమీషనర్ సాబేర్ అలీ తెలిపారు. కల్వకుర్తిలోని ప్రధాన కూడళ్లలో, చెత్త చేసే ప్రాంతాలను శుభ్రం చేస్తూ, రంగవల్లులను పొందుపరుస్తూ బహిర్గతంగా ఇండ్ల మధ్య, కాలనీల్లో, ప్రధాన కూడళ్లలో చెత్త వేయకుండా ప్రజలకు గురువారం అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక ప్రభుత్వ పాఠశాలలో ఏర్పాటు చేసిన అవగాహన కార్యక్రమంలో విద్యార్థినీ, విద్యార్థులకు పరిసరాల పరిశుభ్రతపై సాబేర్‌అలీ వివరించారు. విద్యార్థినీ, విద్యార్థులు, చదువుకున్న యువత వారి కుటుంబంలోని సభ్యులు, తెలిసిన వారికి పరిసరాల పరిశుభ్రతపై అవగాహన కల్పించాలని కోరారు. గ్రామీణ ప్రాంతాల్లో ఇప్పటికే చెత్త వేయకుండా ప్రజలు జాగ్రత్తలు తీసుకుంటున్నారని, వాహనాలు వచ్చినప్పుడే చెత్తను వేసేలా ఇప్పటికే ప్రజలు అవగాహన పెంపొందించుకున్నారని, ఈ పరిణామం చాలా మంచిదని సాబేర్‌అలీ తెలిపారు. ఈ సందర్భంగా సాబేర అలీ మొక్కలు నాటి, వాటిని నీరు పోశారు. కార్యక్రమంలో వైస్ చైర్మన్ షాహెద్, సమాజ సేవకులు డాక్టర్ దామోదర్‌రెడ్డి, నగర పంచాయతీ అధికారులు, సిబ్బంది రాజు తదితరులు పాల్గొన్నారు.



కల్వకుర్తిలో మొక్కలు నాటుతున్న కమీషనర్ సాబేర్‌అలీ

కందిరైతులు ఆందోళన చెందవద్దు

- కలెక్టర్ రోనాల్డ్‌రోస్



కందులను పరిశీలిస్తున్న జిల్లా కలెక్టర్ రోనాల్డ్‌రోస్



రైతులతో మాట్లాడుతున్న కలెక్టర్

దేవరకద్ర జనవరి 4,మనం న్యూస్ : కందిరైతులు ఆందోళన చెందవద్దని కలెక్టర్ రోనాల్డ్‌రోస్ అన్నారు. గురువారం దేవరకద్ర మార్కెట్‌ను కలెక్టర్ సందర్శించి కందిరైతులతో మాట్లాడారు. ఆకా ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కందుల కొనుగోలు కేంద్రంలోని రైతులు కందులను విక్రయించాలన్నారు. దళారులను ఆశ్రయించకుండా కందులను మద్దతు ధర రూ.5450లు ప్రభుత్వం ఇస్తుందని తెలిపారు. రైతులతో కలెక్టర్ నేరుగా మాట్లాడి ఎకరాకి ఎన్ని క్వింటాళ్ల కందులు పండిస్తున్నారని రైతులను అడిగి తెలుసుకున్నారు. రైతులు మాత్రం ఎకరాకు 2నుండి 4క్వింటాళ్ల వరకు పండిస్తున్నారని తెలిపారు. మార్కెట్‌కు వచ్చిన తర్వాత అధికారులు ఖాళీ బస్తాలు లేవని ఆలస్యం చేస్తున్నారని రైతులు కలెక్టర్‌కు మొరపెట్టుకున్నారు. అక్కడే ఉన్న సీవో శ్రీనివాస్‌ను పిలిపించి ఎందుకు ఆలస్యం అవుతుందని అడిగారు. ఖాళీ సంచులు ఈ రోజు వస్తాయని , వచ్చిన వెంటనే రైతులకు అందించి వారి కందులను తీసుకుంటామని ఆయన సమాధానం ఇచ్చారు. కందులలో 12శాతం తేమా ఉన్నా కొనుగోలు చేయాలని అధికారులకు సూచించారు. రైతులు ఆందోలన పడవద్దని, రెండుమూడు రోజుల్లో డబ్బులు అకౌంట్‌లో జమ అవుతాయన్నారు. కందులు విక్రయించి రిసిప్ట్ తీసుకెళ్లాలని సూచించారు. గత సంవత్సరంలో లోడింగ్ డబ్బులు ఇంకా ఇవ్వలేదని హమాలీలు కలెక్టర్‌కు మొరపెట్టుకున్నారు. అధికారులను అడిగి సోమవారం వరకు పరిష్కరిస్తానని హమాలీలకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ చెన్నకిష్టన్న, మార్కెట్ కార్యదర్శి భాస్కర్, ఆర్ఐ జాఫర్, వెంకట్రాములు, కొండా భాస్కర్‌రెడ్డి, కొండా శ్రీనివాస్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ప్రతి ఇంటికి మరుగుదొడ్డి నిర్మించుకోవాలి

వనపర్తి జిల్లా కలెక్టర్ శ్వేతామహంతి

వనపర్తి మనం ప్రతినిధి,జనవరి4,మనంన్యూస్ః జిల్లాలోని ప్రతి ఇంటికి మరుగుదొడ్డి ఉండాలని జిల్లా కలెక్టర్ శ్వేతామహంతి అన్నారు. గురువారం పెబ్బేరు మండల పరిధిలోని రాంపూర్ గ్రామస్తులు నూరు శాతం మరుగుదొడ్లు నిర్మించుకోవడం పట్ల కలెక్టర్ ఆనందాన్ని వ్యక్తం చేశారు. గ్రామాన్ని సందర్శించి కుటుంబాలకు స్వచ్ఛ సన్మానం చేశారు. గ్రామంలోని ప్రతి ఇంటికి తిరుగుతూ మహిళలకు బొట్టుపెట్టి మొక్కలను అందజేశారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో అన్ని కుటుంబాలు మరుగుదొడ్లు నిర్మించుకునేందుకు కృషి చేస్తున్నారని చెప్పారు. ఇందులో భాగంగా పెబ్బేరు మండలం జనుంపల్లి వంద శాతం మరుగుదొడ్లు నిర్మించగా రాంపూర్ రెండవ గ్రామంగా నిలిచిందని ఆమె తెలిపారు. మరుగుదొడ్లు నిర్మించుకున్న వారందరూ వినియోగించుకోని, శుభ్రంగా ఉంచుకోవాలని, ఇంటింటికి ఇంకుడుగుంతలు తవ్వుకోవాలని, గ్రామాన్ని పారిశుధ్య గ్రామంగా ఉండేలా చుడాలన్నారు. చెత్తను డంపింగ్ యార్డులలో వేయాలని సూచించారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచు, ఎంపీటీసీ, సీనియర్ మేట్‌లను సన్మానించారు. మహిళా సమాఖ్య భవనం నిలిచిపోగా పూర్తి చేసేందుకు రూ.లక్ష మంజూరు చేశారు. వనపర్తి జిల్లాలో మొత్తం లక్ష81వేల కుటుంబాలు ఉండగా స్వచ్ఛ భారత్, ఉపాది హామి పథకాలతో పాటు స్వంతంగా ఇప్పటి వరకు 62వేల కుటుంబాలకు మరుగుదొడ్లు ఉన్నాయి. ప్రత్యేకించి స్వచ్ఛ భారత్ మిషన్ కింద 52వేల మరుగుదొడ్ల లక్ష్యానికి గాను కేవలం నాలుగు నెలల కాలంలో 17వేల మరుగుదొడ్లు పూర్తి చేయగా 18,147 పురోగతిలో ఉన్నాయన్నారు. ఇంకా 16వేల మరుగుదొడ్లు ప్రారంభించాల్సి ఉంది. మొత్తం 185 గ్రామాలగాను ఇప్పటి వరకు 45 గ్రామాలను బహిరంగ మలమూత్ర విసర్జన రహీత గ్రామాలుగా ప్రకటించగా ఇంకా 140 గ్రామాలు ప్రకటించాల్సి ఉంది. వనపర్తి జిల్లాగా ఏర్పడిన రోజున కేవలం 16శాతం మరుగుదొడ్లు మాత్రమే ఉండగా ఇప్పుడు 70శాతంగా ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో డీఆర్‌డీఓ గణేష్‌జాదవ్, సర్పంచు నాగేశ్వరమ్మ, ఎంపీటీసీ మన్యం, ఎంపీడీఓ సుజాత, డీఆర్‌డీఓ, ఏపీడీ నాగేశ్రాదిసూరి తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ శ్వేతామహంతి





ఇంటికి వెళ్లి మహిళకు బొట్టు పెడుతున్న కలెక్టర్



మహిళకు మొక్కను పంపిణీ చేస్తున్న కలెక్టర్

విద్యార్థులు అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలి

- విద్యార్థులు జ్ఞానబండాగారాలు మారాలి
- మాతృభాషలో పట్టుసాధించాలి
- 15 రకాల కాస్మోటిక్ కిట్లను ప్రధానం
- ప్రణాళిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి

వనపర్తి న్యూటౌన్,జనవరి4,మనంన్యూస్ః

రాష్ట్ర ప్రభుత్వం విద్యాశాఖ ద్వారా అందజే స్తున్న అవకాశాలను, సౌకర్యాలను సద్వినియోగం చేసుకొని విద్యార్థులు ఉన్నత స్థానాలను సాధించి దేశానికి, రాష్ట్రానికి పట్టుకొమ్మలుగా మారాలని రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి అన్నారు. గురువారం శ్రీనివాస పురంలోని కెజీబీవీ పాఠశాలలో కస్మోటిక్ కిట్లను విద్యార్థులకు ప్రధానం చేశారు. అనంతరం ఆయ న మాట్లాడుతూ కేసీఆర్ ప్రభుత్వం విద్యాశాఖ ద్వారా కెజీబీవీ, రెసిడెన్షియల్ స్కూల్ విద్యార్థులకు పలు రకాల సౌకర్యాలు అందజేయడం జరుగుతుందని అందులో భాగంగానే కాస్మోటిక్ కిట్లను జనవరి నుండి ప్రతి నెల విద్యార్థులకు అందజేయడం జరుగుతుందని అందులో భాగంగానే 15 రకాల కాస్మోటిక్ వస్తువులతో కూడుకున్న కిట్టును అందజేయడం జరిగిందని అన్నారు. గత ప్రభుత్వాలు ఎంతో కొంత పారితో షికం విద్యార్థులకు అందజేసి చేతులు దులుపు కున్నారని, మధ్యవర్తుల ద్వారా కాస్మోటిక్ వస్తువు లను విద్యార్థులకు అందజేసే వారని కేసీఆర్ ప్రభుత్వం మాత్రం అలా కాకుండా ప్రభుత్వమే తయారు చేసి విద్యార్థులకు అందజేయడం విశేషమన్నారు. మాతృభాషలో పట్టు సాధిస్తే ఇతర భాషల్లో ప్రావిణ్యం సంపాదించవచ్చని తెలుగు భాషను పరీరక్షించుకునేందుకే తెలంగాణ ప్రభు త్వం తెలుగు భాష ప్రపంచ తెలుగు మహాస భలను ఏర్పాటు చేసి కృషి చేసిందని అన్నారు. రాష్ట్రంలో చదువుకున్న విద్యార్థులు చాలా అదృష ్టవంతులని విద్యార్థులు అవకాశాలను సద్వినియో గం చదువుకొని జ్ఞాన బండాగారాలుగా మారాలని ఆయన సూచించారు. ఈ సందర్భంగా విద్యార్థు లను ఉద్దేశించి ముందుగా కొత్త సంవత్సరం శుభాకాంక్షలు తెలుపుతూ పాఠశాల ఆవరణను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, చదువు ఎలా సాగుతుందని విద్యార్థుల నుండి తెలుసుకున్నారు. ముందు గా పాఠశాల మెనును రిబ్బన్‌కట్ చేసి ప్రారంభించారు. అనంతరం విద్యా ర్థులకు కాస్మోటిక్ కిట్లను అందజే శారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ ఛైర్మన్ బి.లక్ష్మ య్య, ఎంపీపీ శంకర్‌నాయక్, వాకిటి శ్రీధర్, గట్టుయాదవ్, నాగ మ్మ, వసంత, యోగానంద రెడ్డి, ప్రేమ్ కుమార్, డీఈఓ సుశీందర్ రావు, స్పెషల్ అధికారి లోహిత, జీసీడీఓ వసంతలక్ష్మి, ఉపాధ్యా యులు, విద్యార్థులు పాల్గొన్నారు.



విద్యార్థులకు కాస్మోటిక్ కిట్లను ప్రధానం చేస్తున్న ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు

భారతదేశంలో మొదటి చమురు బావి ఏది?

కాంపిటీటివ్ ఎగ్జామ్స్

జాగ్రఫీ



1. గనులు, అవి ఉన్న రాష్ట్రాలకు సంబంధించి కిందివాటిలో సరికాని జత?
   1) సింగ్‌భమ్ - జార్ఖండ్
   2) బైలదిల్ల - చత్తీస్‌గఢ్
   3) కియోంజహార్ - పశ్చిమ బెంగాల్
   4) కుద్రేముఖ్ - కర్ణాటక
2. భారతదేశంలో అధికంగా లభించే ముడి ఇనుప ఖనిజం ఏది?
   1) హెమటైట్ 2) మాగ్నటైట్
   3) లియోనైట్ 4) సిడోరైట్
3. ఆంధ్రప్రదేశ్‌లోని అగ్నిగుండాల దేనికి ప్రసిద్ధి?
   1) మాంగనీసు 2) రాగి
   3) బాక్సైట్ 4) గ్రాఫైట్
4. బ్యాటరీల తయారీలో ఉపయోగించే ఖనిజం?
   1) సీసం 2) రాగి
   3) మాంగనీస్ 4) రాతినార
5. భారత్ నుంచి ఇనుప ఖనిజాన్ని ఎక్కువగా దిగుమతి చేసుకుంటున్న దేశం ఏది?
   1) యూఎస్ఏ 2) ఇంగ్లండ్
   3) దక్షిణాఫ్రికా 4) జపాన్
6. ఏ ఖనిజం నుంచి అల్యూమినియం తయారుచేస్తారు?
   1) మాంగనీస్ 2) బాక్సైట్
   3) క్రోమైట్ 4) ముగ్గురాయి
7. బాక్సైట్ గనులు, అవి ఉన్న రాష్ట్రాలకు సంబంధించి కిందివాటిని జతపరచండి?

గనులు	రాష్ట్రం
i. కెమ్మన గండి	a) ఒడిశా
ii. కలహండి	b) మధ్యప్రదేశ్
iii. కొల్హాపూర్	c) కర్ణాటక
iv. కాట్ని	d) మహారాష్ట్ర

   1) i-c, ii-d, iii-b, iv-a
   2) i-c, ii-a, iii-b, iv-d
   3) i-c, ii-a, iii-d, iv-b
   4) i-d, ii-a, iii-b, iv-c
8. సెరామిక్ వస్తువుల తయారీలో ఉపయోగించే ముడి సరుకు?
   1) అభ్రకం 2) గ్రానైట్
   3) ఫెల్డ్‌స్పార్ 4) బెరైటీస్
9. వైద్య అవసరాల కోసం ఉపయోగించే ఖనిజం?
   1) ఫెల్డ్‌స్పార్ 2) మాంగనీస్
   3) సున్నపురాయి 4) బెరైటీస్
10. బాక్సైట్ నిల్వలు అత్యధికంగా ఉన్న రాష్ట్రం ఏది?
    1) జార్ఖండ్ 2) ఒడిశా
    3) మధ్యప్రదేశ్ 4) గుజరాత్
11. కిందివాటిలో విద్యుత్ నిరోధకం ఏది?
    1) అభ్రకం 2) అల్యూమినియం
    3) రాగి 4) వెండి
12. బైలదిల్ల దేనికి ప్రసిద్ధి?
    1) రాగి 2) బొగ్గు
    3) ఇనుము 4) బాక్సైట్
13. మండి దేనికి ప్రసిద్ధి?
    1) జిప్సం 2) రాతి ఉప్పు
    3) కియోనైట్ 4) ఫాస్ఫేట్
14. జిప్సంను అత్యధికంగా ఉత్పత్తి చేసే రాష్ట్రం ఏది?
    1) జార్ఖండ్ 2) చత్తీస్‌గఢ్
    3) ఒడిశా 4) రాజస్థాన్
15. భారత్‌లో జిర్కోనియం లభించే ప్రాంతం?
    1) విశాఖ తీరం 2) కేరళ తీరం
    3) ముంబై తీరం 4) గుజరాత్ తీరం
16. థోరియం ఏ ఖనిజం నుంచి లభిస్తుంది?
    1) యురేనియం 2) టిటానియం
    3) జిర్కోనియం 4) మోనజైట్
17. భారతదేశంలో మొదటి చమురు బావి ఏది?
    1) నహర్ కాటియా 2) అంకాలేశ్వర్
    3) దిగ్బాయ్ 4) నవగావ్
18. ఖేత్రి గనులు దేనికి ప్రసిద్ధి?
    1) రాగి 2) బాక్సైట్
    3) బంగారం 4) అభ్రకం
19. కిందివాటిలో సరికాని జత ఏది?
    1) నహర్ కాటియా - అసోం
    2) జ్వాలాముఖి - గుజరాత్
    3) మిడ్నాపూర్ - పశ్చిమ బెంగాల్
    4) లాప్‌టంగ్ పుంగ్ - అరుణాచల్‌ప్రదేశ్
20. ఆంధ్రప్రదేశ్‌లోని ముక్కాముల ఇసుక దిబ్బల్లో లభించే ఖనిజం ఏది?
    1) థోరియం 2) జిర్కోనియం
    3) యురేనియం 4) ఇల్మనైట్
21. పిచ్‌బ్లెండ్ ముడి ఖనిజం నుంచి లభించేది?
    1) జిర్కోనియం 2) యురేనియం
    3) థోరియం 4) టైటానియం
22. యురేనియం లభించే జాదుగూడ ప్రాంతం ఏ రాష్ట్రంలో ఉంది?
    1) బిహార్ 2) రాజస్థాన్
    3) మధ్యప్రదేశ్ 4) జార్ఖండ్
23. చమురుశుద్ధి కర్మాగారాలు, అవి ఉన్న రాష్ట్రాలకు సంబంధించి కిందివాటిలో సరికాని జత?
    1) కొయలీ - గుజరాత్
    2) బోంగైగావ్ - అసోం
    3) బదౌని - జార్ఖండ్
    4) హల్దియా - పశ్చిమ బెంగాల్
24. చమురు లభించే ప్రాంతాలు, అవి ఉన్న రాష్ట్రాలకు సంబంధించి కిందివాటిలో సరికాని జత?
    1) రుద్రసాగర్ - ఒడిశా
    2) అంకాలేశ్వర్ - గుజరాత్
    3) మొరాన్ - అసోం
    4) నారీమనం - తమిళనాడు
25. మానవుడు ఉపయోగించిన తొలి లోహం ఏది?
    1) వెండి 2) జింక్
    3) రాగి 4) సీసం
26. లిగ్నైట్ రకపు బొగ్గు నిల్వలకు ప్రసిద్ధి చెందిన గనులు ఏవి?
    1) రాణీగంజ్ 2) కొత్తగూడెం
    3) ఝురియా 4) నైవేలీ
27. బొగ్గు గనులు, అవి ఉన్న రాష్ట్రాలకు సంబంధించి కిందివాటిలో సరికాని జత?
    1) ఝురియా - జార్ఖండ్
    2) రాణీగంజ్ - పశ్చిమబెంగాల్
    3) తాల్చేర్ - ఛత్తీస్‌గఢ్
    4) పెంచ్ లోయ - మధ్యప్రదేశ్
28. దేశంలో మొదటి బొగ్గు గని ఏది?
    1) రాణీగంజ్ 2) ఝురియా
    3) తాల్చేర్ 4) డాల్టన్‌గంజ్
29. దేశంలో అతిపెద్ద బొగ్గు గని ఏది?
    1) కోర్బా 2) డార్జిలింగ్
    3) ఝురియా 4) సింగ్రౌలి
30. మనదేశంలో ఎక్కువగా లభించే బొగ్గు రకం ఏది?
    1) లిగ్నైట్ కోల్
    2) బిట్యుమినస్ కోల్
    3) ఆంత్రసైట్ కోల్ 4) పీట్
31. కోలార్, హట్టి గనులు దేనికి ప్రసిద్ధి చెందినవి?
    1) వజ్రాలు 2) రాగి
    3) వెండి 4) బంగారం
32. పెన్సిల్ తయారీలో దేన్ని ఉపయోగిస్తారు?
    1) గ్రానైట్ 2) గ్రాఫైట్
    3) ఫాస్ఫేట్ 4) డోలమైట్
33. థోరియం ఎక్కువగా లభించే రాష్ట్రం ఏది?
    1) ఒడిశా 2) మధ్యప్రదేశ్
    3) కేరళ 4) మహారాష్ట్ర
34. ద్రవ బంగారం అని దేన్ని పిలుస్తారు?
    1) పెట్రోలియం 2) ప్లాటినం
    3) పైరైన్ 4) థోరియం
35. కిందివాటిలో గోండ్వానా బొగ్గు గనులు ఉన్న రాష్ట్రమేది?
    1) తమిళనాడు 2) మధ్యప్రదేశ్
    3) మేఘాలయ 4) హి మాచల్‌ప్రదేశ్
36. ఉదయ్‌పూర్ జిల్లాలోని జావర్ గనులు దేనికి ప్రసిద్ధి చెందినవి?
    1) సీసం 2) బాక్సైట్
    3) జింక్ 4) బంగారం
37. మధ్యప్రదేశ్‌లోని పన్నా దేనికి ప్రసిద్ధి?
    1) వజ్రాలు 2) ఇల్మనైట్
    3) బాక్సైట్ 4) డోలమైట్
38. భంటిండా చమురు శుద్ధి కర్మాగారం ఉన్న రాష్ట్రం?
    1) అసోం 2) గుజరాత్
    3) మహారాష్ట్ర 4) పంజాబ్
39. చమురుశుద్ధి కర్మాగారాలకు సంబంధించి కిందివాటిలో సరికాని జత?
    1) జామ్‌నగర్ - గుజరాత్
    2) నుమాల్‌గిరి - కేరళ
    3) పానిపట్ - హరియాణా
    4) బినా - మధ్యప్రదేశ్
40. కిందివాటిలో కియోంజహార్ మాంగనీస్ గనులు ఉన్న రాష్ట్రం?
    1) ఒడిశా 2) జార్ఖండ్
    3) పశ్చిమబెంగాల్ 4) బిహార్
41. స్టెయిన్‌లెస్ స్టీల్ తయారీలో దేన్ని ఉపయోగిస్తారు?
    1) డోలమైట్ 2) క్రోమైట్
    3) అల్యూమినియం 4) జింక్
42. కిందివాటిలో అణు ఖనిజం కానిది ఏది?
    1) జిర్కోనియం 2) ఇల్మనైట్
    3) బొగ్గు 4) టిటానియం
43. కిందివాటిలో అలోహ ఖనిజం కానిది ఏది?
    1) మాంగనీస్ 2) మైకా
    3) ముగ్గురాయి 4) రాతినార
44. కిందివాటిలో మెరిసే ఖనిజం ఏది?
    1) సున్నపురాయి 2) నికెల్
    3) టంగ్‌స్టన్ 4) మైకా
45. అత్యంత నాణ్యమైన బొగ్గు ఏది?
    1) ఆంత్రసైట్ 2) బిట్యుమినస్
    3) లిగ్నైట్ 4) పీట్
46. బ్రౌన్‌కోల్ అని దేన్ని పిలుస్తారు?
    1) బిట్యుమినస్ 2) పీట్
    3) లిగ్నైట్ 4) ఆంత్రసైట్
47. బంగారం ఏ శిలల్లో లభిస్తుంది?
    1) అవక్షేప శిలలు 2) బసాల్ట్ శిలలు
    3) క్వార్ట్జ్ శిలలు 4) నీస్ శిలలు
48. కాంబె చమురు క్షేత్రాలు ఉన్న రాష్ట్రం?
    1) అసోం 2) మహారాష్ట్ర
    3) ఒడిశా 4) గుజరాత్
49. కిందివాటిలో రాతినార అని దేన్ని పిలుస్తారు?
    1) జనపనార 2) సున్నపురాయి
    3) ఆస్‌బెస్టాస్ 4) డోలమైట్
50. ఇనుప గనులు, అవి ఉన్న రాష్ట్రాలకు సంబంధించి కిందివాటిని జతపరచండి.

గనులు	రాష్ట్రం
i. సేలం	a) మహారాష్ట్ర
ii. కోజికోడ్	b) తమిళనాడు
iii. కెమ్మన్‌గండి	c) కేరళ
iv. రత్నగిరి	d) కర్ణాటక

    1) i-a, ii-d, iii-b, iv-c
    2) i-c, ii-d, iii-b, iv-a
    3) i-c, ii-a, iii-d, iv-b
    4) i-b, ii-c, iii-d, iv-a
51. ఇనుప ఖనిజ గనులకు సంబంధించి కిందివాటిలో సరికాని జత?
    1) మయూర్‌భంజ్ - ఒడిశా
    2) చిత్రదుర్గ్ - కర్ణాటక
    3) సుందర్‌గఢ్ - పశ్చిమబెంగాల్
    4) చంద్రాపూర్ - మహారాష్ట్ర
52. భాండారా క్రోమైట్ గని ఉన్న రాష్ట్రం?
    1) కర్ణాటక 2) బిహార్
    3) ఒడిశా 4) మహారాష్ట్ర
53. బొగ్గు గనులు, అవి ఉన్న రాష్ట్రాలకు సంబంధించి కిందివాటిని జతపరచండి.

బొగ్గు గనులు	రాష్ట్రం
i. చంద్రలోయ	a) మేఘాలయ
ii. మాకుమ్	b) ఉత్తరప్రదేశ్
iii. ధర్మగిరి	c) హిమాచల్‌ప్రదేశ్
iv. నామ్‌చిక్	d) అసోం

    1) i-b, ii-a, iii-d, iv-c
    2) i-b, ii-d, iii-a, iv-c
    3) i-c, ii-d, iii-a, iv-b
    4) i-c, ii-a, iii-d, iv-b
54. చమురు లభించే మూమ్‌భాగ ప్రాంతం ఏ రాష్ట్రంలో ఉంది?
    1) త్రిపుర 2) అసోం
    3) గుజరాత్ 4) మహారాష్ట్ర
55. కిందివాటిలో పశ్చిమ బెంగాల్‌కు చెందని బొగ్గు గని ఏది?
    1) డార్జిలింగ్ 2) బుర్ద్వాన్
    3) హజారీబాగ్ 4) పురూలియా
56. కోసంబ చమురు లభించే ప్రాంతం ఏ రాష్ట్రంలో ఉంది?
    1) మహారాష్ట్ర 2) గుజరాత్
    3) త్రిపుర 4) అసోం
57. వార్ధా లోయ ఏ ఖనిజానికి ప్రసిద్ధి చెందింది?
    1) జింక్ 2) బొగ్గు
    3) రాగి 4) అభ్రకం
58. కిందివాటిలో ఒడిశాకు చెందని బొగ్గు గని?
    1) చిరిమిరి 2) సుందర్‌గఢ్
    3) సంబల్‌పూర్ 4) హిమగిరి
59. హీరా, పోన్న చమురు బావులు ఏ రాష్ట్రంలో ఉన్నాయి?
    1) అసోం 2) పశ్చిమ బెంగాల్
    3) అరుణాచల్‌ప్రదేశ్
    4) మహారాష్ట్ర
60. డేగనా ప్రాంతం ఏ ఖనిజానికి ప్రసిద్ధి చెందింది?
    1) బొగ్గు 2) చమురు
    3) టంగ్‌స్టన్ 4) నికెల్

సమాధానాలు

1) 3;	2) 1;	3) 2;	4) 3;
5) 4;	6) 2;	7) 3;	8) 3;
9) 4;	10) 2;	11) 1;	12) 3;
13) 2;	14) 4;	15) 2;	16) 4;
17) 3;	18) 1;	19) 2;	20) 4;
21) 2;	22) 4;	23) 3;	24) 1;
25) 3;	26) 4;	27) 3;	28) 1;
29) 3;	30) 2;	31) 4;	32) 2;
33) 3;	34 1;	35) 2;	36) 3;
37) 1;	38) 4;	39) 2;	40) 1;
41) 2;	42) 3;	43) 1;	44) 4;
45) 1;	46) 3;	47) 3;	48) 4;
49) 3;	50) 4;	51) 3;	52) 4;
53) 3;	54) 1;	55) 3;	56) 2;
57) 2;	58) 1;	59) 4;	60) 3.

మున్సిపల్ కౌన్సిల్ మున్సిపాలిటీలోని ఒక?



కాంపిటీటివ్ ఎగ్జామ్స్

పాలిటీ

1. కిందివారిలో మండల పరిషత్ సమావేశాల్లో పాల్గొనే అధికారం ఉండి, ఓటు హక్కు లేని వారెవరు?
1) ఎన్నికైన సభ్యులు
2) కో-ఆప్షన్ సభ్యులు
3) మండలానికి చెందిన రాజ్యసభ సభ్యులు
4) మండలానికి చెందిన సర్పంచ్‌లు

2. పంచాయతీలను రాష్ట్ర ప్రభుత్వం ఏ విధంగా నియంత్రిస్తుంది?
1) సిబ్బంది నియామకం
2) అకౌంట్ల తనిఖీ
3) నిధుల మంజూరు 4) పైవన్నీ

3. స్థానిక స్వపరిపాలనను ఒక రాష్ట్ర అంశంగా ఏ చట్టంలో పేర్కొన్నారు?
1) మింటో మార్లే చట్టం - 1909
2) మాంటేగ్ - చెమ్స్‌ఫర్డ్ చట్టం - 1919
3) భారత ప్రభుత్వ చట్టం - 1935
4) భారత స్వాతంత్ర్య చట్టం - 1947

4. ప్రస్తుత పంచాయతీరాజ్ వ్యవస్థకు మూలం?
1) అశోక్ మెహతా కమిటీ
2) బల్వంతరాయ్ మెహతా కమిటీ
3) వసంతరావ్ నాయక్ కమిటీ
4) రాజమన్నార్ కమిటీ

5. కిందివాటిలో పంచాయతీరాజ్ చట్టం - 1992కి సంబంధించిన అంశం ఏది?
1) వ్యవసాయం, గ్రామీణాభివృద్ధి, ప్రాథమిక విద్య, సామాజిక అడవులు లాంటి అనేక అంశాలు చేర్చారు
2) నిర్దేశించిన సమయంలో అన్ని స్థానాలకు తప్పనిసరిగా ఎన్నికలు నిర్వహించాలనే నిబంధన
3) పంచాయతీల్లోని స్థానాల్లో మూడింట ఒక వంతు మహిళలకు కేటాయింపు
4) పంచాయతీ సభ్యుల్లో క్రమశిక్షణ, జవాబుదారీతనం తీసుకురావడానికి వారికి జీతం ఇవ్వడం

6. జతపరచండి
జాబితా-1
i) సామాజికాభివృద్ధి పథకం
ii) జాతీయ విస్తరణ సేవా కార్యక్రమం
iii) పంచాయతీరాజ్ వ్యవస్థ
iv) నూతన పంచాయతీరాజ్ వ్యవస్థ
జాబితా - 2
a. 1959 అక్టోబర్ 2
b. 1993 ఏప్రిల్ 24
c. 1952 అక్టోబర్ 2
d. 1953 అక్టోబర్ 2
1) a-iv, b-iii, c-ii, d-i
2) a-iii, b-iv, c-i, d-ii
3) a-ii, b-iii, c-iv, d-i
4) a-iii, b-i, c-iv, d-ii

7. భారతదేశంలో స్థానిక ప్రభుత్వాలకు సంబంధించి కిందివాటిలో సరికానిది?
1) భారత రాజ్యాంగం ప్రకారం స్థానిక ప్రభుత్వం సమాఖ్య వ్యవస్థలో ఒక స్వతంత్ర స్థాయిని కలిగి ఉండటం
2) స్థానిక ప్రభుత్వ సంస్థల్లో 33 శాతం సీట్లు మహిళలకు కేటాయించారు
3) స్థానిక సంస్థలకు ఆర్థిక వనరులను ఒక కమిషన్ కేటాయిస్తుంది
4) స్థానిక సంస్థల ఎన్నికలను ఒక కమిషన్ నిర్వహిస్తుంది

8. పంచాయతీరాజ్ వ్యవస్థకు సంబంధించి కిందివాటిలో అశోక్ మెహతా కమిటీ సిఫారసు కానిది ఏది?
1) పంచాయతీరాజ్‌లో రాజకీయ పార్టీలు ప్రత్యక్షంగా పాల్గొనడం
2) రెండంచెల పంచాయతీరాజ్ వ్యవస్థ
3) రాజ్యాంగపరమైన రక్షణ
4) జిల్లా పరిషత్‌లకు పరిమిత అభివృద్ధి కార్యక్రమ విధులు

9. పెసా చట్టం - 1996ను ఎవరి సిఫారసుల మేరకు రూపొందించారు?
1) దిలీప్‌సింగ్ భూరియా
2) దంత్‌వాలా 3) వివిఎస్ రమాదేవి
4) ఎం.టి.రాజు

10. జిల్లా ప్రణాళికా కమిటీ గురించి ఏ రాజ్యాంగ ప్రకరణలో పేర్కొన్నారు?
1) 243 (ఎ) 2) 243 (జెడ్ బి)
3) 243 (జెడ్ సి) 4) 243 (జెడ్ డి)

11. కిందివాటిలో సరైన జత ఏది?
ఎ) అశోక్ మెహతా కమిటీ - రెండంచెల వ్యవస్థ
బి) ఎల్.ఎం.సింఘ్వీ కమిటీ - న్యాయ పంచాయతీలు
సి) హన్మంతరావు కమిటీ - జిల్లా ప్రణాళిక
డి) దంత్‌వాలా కమిటీ - బ్లాక్ లెవల్ ప్రణాళిక
1) ఎ, బి 2) సి, డి
3) ఎ, బి, సి, డి 4) పైవేవీకావు

12. పంచాయతీల పనితీరు బలహీనపడటానికి కారణం?
1) నిర్ణీత కాలానికి సక్రమంగా ఎన్నికలు నిర్వహించకపోవడం
2) విధులను సక్రమంగా నిర్వహించకపోవడం
3) అవసరమైన విధులు, నిధులను అధికారులకు ఇవ్వకపోవడం
4) పైవన్నీ

13. గ్రామసభకు సంబంధించి కిందివాటిలో సరైంది ఏది?
1) 1994లో ప్రకరణ 243 (ఎ) పంచాయతీ చట్టం సెక్షన్ 6 ప్రకారం ఏర్పాటు
2) ప్రజల భాగస్వామ్యాన్ని ప్రోత్సహిస్తుంది
3) గ్రామ పంచాయతీ గ్రామసభకు జవాబుదారీగా ఉంటుంది
4) పైవన్నీ సరైనవే

14. కిందివాటిలో గ్రామపంచాయతీ తప్పనిసరి విధి ఏది?
1) గ్రామ పారిశుధ్య నిర్వహణ
2) జనన, మరణాల నమోదు
3) స్మశాన వాటికల నిర్వహణ
4) పైవన్నీ

15. 73వ రాజ్యాంగ సవరణ ద్వారా పొందుపరిచిన అధికరణలోని లేని అంశం ఏది?
1) మూడంచెల పంచాయతీ వ్యవస్థ
2) కుల పంచాయతీల స్థాపన
3) షెడ్యూల్డ్ కులాలు, షెడ్యూల్డ్ జాతుల వారికి స్థానాల్లో రిజర్వేషన్
4) రాష్ట్ర ఎన్నికల సంఘాల స్థాపన

16. పంచాయతీరాజ్‌పై అశోక్‌మెహతా కమిటీని నియమించినప్పుడు భారత ప్రధాని ఎవరు?
1) ఇందిరాగాంధీ 2) మొరార్జీ దేశాయ్
3) చౌదరి చరణ్‌సింగ్ 4) వీపీ సింగ్

17. 1964లో భారతదేశంలో నెలకొల్పిన తొలి పట్టణాభివృద్ధి సంస్థ ఏది?
1) ఢిల్లీ 2) బాంబే
3) మద్రాస్ 4) హైదరాబాద్

18. కిందివాటిలో గ్రామపంచాయతీ అధికారం ఏది?
1) పన్నులు విధించడం, ఖర్చు చేయడం
2) శాంతిభద్రతలను కాపాడటం
3) ప్రభుత్వం నుంచి గ్రాంటులు పొందే అధికారం ఉంది
4) ప్రభుత్వం అనుమతి పొందిన విధంగా పన్నులు, ఫీజుల వసూళ్లు, ఖర్చు చేయడం

19. చట్ట ప్రకారం క్రమం తప్పకుండా గ్రామ పంచాయతీలను ఎవరు ఆడిట్ చేస్తారు?
1) భారత కంప్ట్రోలర్ అండ్ ఆడిటర్ జనరల్
2) స్టేట్ ఆడిట్ సంచాలకులు
3) అకౌంటెంట్ జనరల్
4) ట్రెజరీలు, లెక్కల సంచాలకులు

20. గాంధీజీ అధికార వికేంద్రీకరణకు మద్దతు తెలపడానికి కారణం?
1) వికేంద్రీకరణ ప్రజాస్వామిక వ్యవస్థలో ప్రజలకు భాగస్వామ్యం కల్పించడం
2) భారతదేశంలో గతంలో అధికార వికేంద్రీకరణ ఉంది
3) వికేంద్రీకరణ పారిశ్రామిక ప్రగతికి దారితీస్తుంది
4) వికేంద్రీకరణ మతతత్వ పోకడలను నివారిస్తుంది

21. కిందివాటిలో గ్రామ పంచాయతీ విధించి, వసూలు చేసే పన్ను ఏది?
1) ఆదాయ పన్ను 2) అమ్మకం పన్ను
3) వృత్తి పన్ను 4) ఇంటి పన్ను

22. మున్సిపల్ కౌన్సిల్ మున్సిపాలిటీలోని ఒక?
1) కార్యనిర్వాహక విభాగం
2) చర్చా విభాగం 3) న్యాయ విభాగం
4) అర్ధ న్యాయ విభాగం

23. సర్పంచ్‌ను ఏ విధంగా తొలగిస్తారు?
1) అవిశ్వాస తీర్మానం
2) మండల పరిషత్ తీర్మానం
3) గ్రామసభ తీర్మానం
4) జిల్లా కలెక్టర్ ఆదేశం

24. ఆంధ్రప్రదేశ్, రాజస్థాన్ రాష్ట్రాలు కిందివాటిలో తొలిసారిగా ఏ స్థానిక ప్రభుత్వ వ్యవస్థను అమలు చేశారు?
1) మండల వ్యవస్థ
2) పంచాయతీరాజ్ వ్యవస్థ
3) మున్సిపల్ వ్యవస్థ 4) పైవన్నీ

25. నోటిఫైడ్ ఏరియా కమిటీ స్థాపన?
1) రాష్ట్ర ప్రభుత్వం తప్పనిసరిగా తన గెజిట్‌లో ప్రకటించాలి
2) మున్సిపల్ కమిషనర్ ఆమోదం తప్పనిసరి
3) జిల్లా కలెక్టర్ ఆమోదం తప్పనిసరి
4) పైవేవీకాదు

26. జిల్లా పరిషత్.. అభివృద్ధి పనులతోపాటు కిందివాటిలో దేనికి కూడా బాధ్యత వహిస్తుంది?
1) నియంత్రణ పనులు
2) సాధారణ నిర్వర్తిత పనులు
3) పై రెండూ 4) పైవేవీ కాదు

27. బల్వంతరాయ్ మెహతా కమిటీని దేని పనితీరును అధ్యయనం చేయడానికి నియమించారు?
1) ప్రజాస్వామ్య వికేంద్రీకరణ
2) పంచాయతీరాజ్ వ్యవస్థ
3) గ్రామీణాభివృద్ధి పాలన
4) సమాజాభివృద్ధి కార్యక్రమం

28. కిందివాటిలో ప్రజాస్వామ వికేంద్రీకరణకు జరిగిన ప్రయత్నం ఏది?
1) సమాజాభివృద్ధి కార్యక్రమం
2) జాతీయ విస్తరణ సేవ
3) పంచాయతీరాజ్ వ్యవస్థ 4) పైవన్నీ

29. గ్రామసభకు గ్రామపంచాయతీ సభ్యులను రీకాల్ చేసే అధికారాన్ని ఇచ్చిన రాష్ట్రం?
1) పశ్చిమ బెంగాల్ 2) మధ్యప్రదేశ్
3) కర్ణాటక 4) ఒడిశా

30. పంచాయతీరాజ్ సంస్థల ఏర్పాటు?
1) రాష్ట్ర శాసనసభ రూపొందించిన చట్టం ద్వారా
2) పార్లమెంటు రూపొందించిన చట్టం ద్వారా
3) ప్రభుత్వ కార్యనిర్వాహక ఉత్తర్వు ద్వారా
4) భారత రాజ్యాంగం ద్వారా

31. 73, 74వ రాజ్యాంగ సవరణల ఉమ్మడి లక్షణాలు ఏవి?
1) ఎస్సీ, ఎస్టీ, స్త్రీలకు తప్పనిసరి రిజర్వేషన్లు, బీసీలకు ఐచ్ఛిక రిజర్వేషన్లు
2) స్థానిక ఎన్నికల నిర్వహణకు రాష్ట్ర ఎన్నికల సంఘం ఏర్పాటు. రాష్ట్ర, స్థానిక ప్రభుత్వాల మధ్య ఆదాయ పంపిణీ సూచనకు రాష్ట్ర ఆర్థిక సంఘం ఏర్పాటు
3) జమ్ముకశ్మీర్, నాగాలాండ్, మేఘాలయ, మిజోరాం, మణిపూర్‌ల్లోని కొండ ప్రాంతాలకు, పశ్చిమ బెంగాల్‌లోని డార్జిలింగ్ జిల్లాకు, నిబంధన 244లోని షెడ్యూల్డ్ ప్రాంతాలు, గిరిజన ప్రాంతాలకు ఈ సవరణలు వర్తించవు
4) పైవన్నీ

32. కిందివాటిలో సరైంది ఏది?
1) పంచాయతీరాజ్ సంస్థలను స్ఫూర్తిమంతంగా, స్వయంపోషకత్వంగా, స్వావలంబనతో రూపొందించాలని సర్కారియా సంఘం పేర్కొంది. దేశానికి అవసరమయ్యే పంచాయతీరాజ్ చట్టాన్ని అమలు చేయాలని ఈ కమిటీ సిఫారసు చేసింది.
2) 1988లో పి.కె.తుంగన్ నాయకత్వంలో రాజీవ్‌గాంధీ ఒక పార్లమెంటరీ ఉప సంఘాన్ని నియమించారు
3) జిల్లా ప్రణాళికల రూపకల్పనలో అనుసరించిన పాలనా రాజకీయ వ్యవస్థ ఏర్పాటును సూచించాలని ఆ ఉప సంఘాన్ని కోరారు
4) పైవన్నీ సరైనవే

33. కిందివాటిలో సరైంది ఏది?
1) మౌర్యుల కాలంలో గ్రామాధికారిని గ్రామణ్ అని 10 గ్రామాలను పరిపాలించే గ్రామాధికారిని దశగ్రామణ్ అని పిలిచేవారు
2) చోళుల పరిపాలన కాలంలో స్థానిక పాలన పటిష్టంగా ఉన్నట్టు మొదటి పరాంతకుడు వేసిన ఉత్తర మేరూర్ శాసనం తెలియజేస్తోంది
3) రాయల్ కమిషన్ సిఫారసుల మేరకు 1909 మింటో - మార్లే సంస్కరణల చట్టం ప్రకారం స్థానిక సంస్థలకు ప్రతినిధులను ఎన్నుకునే విధానం వచ్చింది
4) పైవన్నీ సరైనవే

34. అశోక్ మెహతా కమిటీకి సంబంధించి కింది వాటిలో సరైంది?
1) 1977 డిసెంబర్‌లో అప్పటి జనతా ప్రభుత్వం పంచాయతీరాజ్ వ్యవస్థను సమీక్షించడానికి అశోక్ మెహతా కమిటీని నియమించింది. ఈ కమిటీ 132 సిఫారసులతో 1978 ఆగస్టులో నివేదికను సమర్పించింది.
2) మూడంచెల పంచాయతీరాజ్ వ్యవస్థ స్థానంలో రెండంచెల పంచాయతీని ఏర్పాటు చేయాలి. జిల్లా స్థాయిలో జిల్లా పరిషత్, 15000-20,000 జనాభా ఉన్న గ్రామాలను మండల పంచాయతీలుగా ఏర్పాటు చేయాలి
3) రాష్ట్ర ప్రభుత్వం పంచాయతీరాజ్ వ్యవస్థను రద్దు చేస్తే ఆరు నెలల్లోపు ఎన్నికలు నిర్వహించాలి. అశోక్ మెహతా కమిటీ సూచన మేరకు మండల వ్యవస్థను ప్రవేశపెట్టిన మొదటి రాష్ట్రం కర్ణాటక, రెండో స్థానం ఆంధ్రప్రదేశ్
4) పైవన్నీ సరైనవే

సమాధానాలు

1) 4;	2) 4;	3) 3;	4) 2;
5) 4;	6) 2;	7) 1;	8) 4;
9) 1;	10) 4;	11) 3;	12) 4;
13) 4;	14) 4;	15) 2;	16) 2;
17) 1;	18) 4;	19) 2;	20) 1;
21) 4;	22) 2;	23) 4;	24) 2;
25) 1;	26) 3;	27) 4;	28) 4;
29) 2;	30) 1;	31) 4;	32) 4;
33) 4;	34) 4.		

ప్రవేశాలు

ఎన్‌పీటీఐ - నాగ్‌పూర్‌లో పీజీడీసీ కోర్సు

నేషనల్ పవర్ ప్లాంట్ ట్రైనింగ్ ఇన్‌స్టిట్యూట్ - (ఎన్‌పీటీఐ) - నాగ్‌పూర్.. ఏడాది వ్యవధి ఉన్న పోస్ట్‌గ్రాడ్యుయేట్ డిప్లొమా కోర్సు (థర్మల్ పవర్ ప్లాంట్ ఇంజనీరింగ్) కోర్సులో ప్రవేశాలకు దరఖాస్తులు ఆహ్వానిస్తోంది.

అర్హత: మెకానికల్/ఎలక్ట్రికల్/ఎలక్ట్రికల్ అండ్ ఎలక్ట్రానిక్స్ (ఈఈఈ)/పవర్ ఇంజనీరింగ్‌లో బీటెక్/బీఈ లేదా తత్సమానం. ఆయా కోర్సులు ఫైనలియర్ చదువుతున్న విద్యార్థులు కూడా అర్హులే.

దరఖాస్తు విధానం: ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలి. తర్వాత ఎన్‌పీటీఐ నాగ్‌పూర్ పేరిట నాగ్‌పూర్‌లో చెల్లేలా తీసిన రూ.1500 డీడీతోపాటు దరఖాస్తు ప్రింటవుట్‌ను ‘ద ప్రిన్సిపాల్ డైరెక్టర్, నేషనల్ పవర్ ట్రైనింగ్ ఇన్‌స్టిట్యూట్ (డబ్ల్యూఆర్), సౌత్ అంబజారి రోడ్, గోపాల్ నగర్, నాగ్‌పూర్-440022’కు పంపాలి.

ముఖ్య తేదీలు

ఆన్‌లైన్ దరఖాస్తు, ఫీజు చెల్లింపు: మే 11, 2018 నుంచి జూన్ 10, 2018 వరకు
ప్రవేశపరీక్ష: జూలై 3, 2018
వెబ్‌సైట్: w

w

ఎమ్మార్పిఎస్ నాయకులు అరెస్ట్

మఖ్తల్ జనవరి 4మనం న్యూస్ ః ఎస్సీ వర్గీకరణ కోరుతూ నిరహారదీక్ష చేపట్టిన ఎమ్మార్పిఎస్ నేత మందక్రిష్ణ మాదిగను వెంటనే విడుదల చేయాలని కోరుతూ మఖ్తల్ పట్టణంలో ఎమ్మార్పిఎస్ కార్యకర్తలు నిరసన చేపట్టారు. అయితే మండల వ్యాప్తంగా ఎన్నికల కోడ్ అమల్లో ఉన్నందున నిరసన ర్యాలీలకు అనుమతి లేదని పోలీసులు హెచ్చరించారు. వినకపోవడంతో చివరకు బలవంతంఆ జీపుల్లో తీసుకెళ్లి అరెస్ట్ చేశారు. అనంతరం సొంత పూచీకత్తుపై కార్యకర్తలను విడుదల చేశారు.ఈ సందర్భంగా ఎమ్మార్పిఎస్ నేతలు మాట్లాడుతూ ప్రభుత్వం వెంటనే అఖిల పక్షాన్ని డిల్లికి తీసుకెళ్లాలని డిమాండ్ చేశారు .మందక్రిష్ణను విడుదల చేయాలని, లేకపోతే తీవ్ర పరిణామాలు ఉంటాయన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పిఎస్ నేతలు వెంకటయ్య, జిర్గల్ నగేష్, కర్రెం అంజి, తదితరులు పాల్గొన్నారు.

అక్షర విద్యార్థులును అభినందించిన సీఐ,ఎస్ఐ

మఖ్తల్ జనవరి 4,మనం న్యూస్ః డిసెంబర్ 21న జిల్లా కేంద్రంలో జరిగిన అథ్లెటిక్స్ పోటీల్లో సత్తాచాటడంతో పాటు రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైన అక్షర హైస్కూల్ విద్యార్థులున సీఐ వెంకట్, ఎస్ఐ వెంకటేశ్వర్లు గురువారం అభినందించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ప్రణవ్, సాయిసుషీ, ఆనంద్, జ్ఞానప్రకాశ్, పరమేశ్‌లను ప్రశంసించడతో పాటు రాష్ట్రస్థాయి పోటీల్లో సత్తాచాటి మంచిపేరు తీసుకురావాలన్నారు. ఈ కార్యక్మంలో డైరెక్టర్ ధర్మరాజు, కరస్పాండెంటె శ్రీనివాస్‌రెడ్డి, ప్రిన్సిపల్ రాఘవేంద్రారెడ్డి, పీఈటి జగదీశ్ తదితరులు పాల్గొన్నారు.

అందించిన ఎంఆర్‌పీఎస్ నాయకులు



ఉపతహశీల్ధార్‌కు వినతిపత్రం

ఉప తహశీల్ధార్‌కు వినతిపెద్దమందడి,జనవరి4,మనంన్యూస్ః ఎంఆర్‌పీఎస్ వ్యవస్థాపకుడు మంధకృష్ణ మాదిగను అక్రమ అరెస్టు చేసి జైల్‌కు పంపినందుకు ఖండిస్తూ అఖిలపక్షాన్ని ఢిల్లీకి తీసుకెళ్లాలని శాంతియుతంగా దీక్షకు అనుమతి ఇవ్వకపోవడంతో తీవ్రంగా ఖండిస్తూ బేషరతుగా మందకృష్ణ మాదిగను విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ గురువారం ఎంఆర్‌పీఎస్ మండల అధ్యక్షులు డి.శేఖర్ ఆధ్వర్యంలో ఉపతహశీల్దార్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంఆర్‌పీఎస్ నాయకులు హనుమంతు, కృష్ణయ్య, చంద్రయ్య, పెంటన్న, రమేష్, నారాయణ, సత్యన్న తదితరులు పాల్గొన్నారు.

తిరుపతిరావు కమిటీని రద్దు చేయాలి

వనపర్తి న్యూటౌన్,జనవరి4,మనంన్యూస్ఃప్రయివే ట్ విద్యాస ంస్థల్లో ఫీజుల నియంత్రణపై ప్రభుత్వం ఏర్పాటు చేసిన ప్రొఫేసర్ తిరుపతిరావు కమిటీ సిఫారసులు విద్యార్థులకు అనుకూ లవంగా ఉండాల్సిందిపోయి విద్యాసంస్థలకు అనుకూలంగా ఉనం దున వాటి ని ప్రతి ఒకరు వ్యతిరేకించాలని పీడీఎస్‌యూ రాష్ట్ర అ. ద్యక్షులు రాములు అన్నారు. ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘ ం జిల్లా కమిటీ సమావేశానికి హాజరై మాట్లాడుతూ ప్రయివేట్ వి ద్యాస ంస్థలు ప్రతి ఏటా 10శాతం శ్లాప్‌జోనల్ అధికారి అనుమ తిలో 30శ ాతంవరకు ఫీజులు పెంచుకునే అవకాశం కల్పిస్తూ ప్రత్యేక్షంగా వ్యాపారానికి తీవాసి పరిచారని ఈ సిఫారసులు ఉన్నా యని వీటిని వ్యతిరేకిస్తూ కమిటీ ప్రతిపాదన కాపీలు వెనక్కి తీసుకో వాలని డిమాండ్ చేశారు. అదే విధంగా విద్యాసంస్థలలో పని చేసే సిబ్బంది జీతాలపై ఎటువంటి క్లారిటి ఇవ్వకుండా ఏకపక్షంగా విద్యా హక్కు చట్టాన్ని పరిగణంలోకి తీసుకోకపోవడం బాదకరమన్నారు. ఈ కా ర్యక్రమంలో పీడీఎస్‌యూ రాష్ట్ర సహాయ కార్యదర్శి పవన్ కుమార్, జిల్లా అధ్యక్షులు నాగరాజు, భరత్, తదితరులు పాల్గొన్నారు.

మరుగుదొడ్ల నిర్మాణంపై శిక్షణ తరగతులు

వనపర్తి రూరల్,జనవరి4,మనంన్యూస్ఃమండల కేంద్రంలోని మండల పరిషత్ సమావేశ మందిరంలో గురువారం క్షేత్ర సహాయకులకు మరుగుదొడ్ల నిర్మాణంపై శిక్షణ తరగతులు నిర్వహించినట్లు ఎపీఓ నరేంద్రచారి తెలిపారు. ఈ శిక్షణ తరగతులను రిసోర్స్ పర్సన్ సత్యనారాయణ ఆధ్వర్యంలో జరిగాయని తెలిపారు. ఈ శిక్షణ కార్యక్రమంలో గ్రామీణ ప్రాంతాల్లో ఇంత వరకు మరుగుదొడ్లు నిర్మించుకొని వారికి మరుగుదొడ్లు నిర్మించుకుంటే ఎలా లాభాలు ఉన్నాయో అవగాహన కల్పించాలని రిసోర్స్ పర్సన్ తెలిపారు. ప్రతి ఒక ఇంటి యాజమానికి అవగాహన కల్పించి నిర్మాణం చేసుకునేటట్లు వారిని ప్రోత్సహించాలని ఆయన కోరారు. నిర్మించుకున్న తరువాత ప్రభుత్వం నుండి రూ.12వేలు లబ్దిదారుడికి అందుతుందని తెలిపారు. క్షేత్ర సహాయకులు మండలంలోని గ్రామాలలో నూటికి నూరు శాతం మరుగుదొడ్లు నిర్మించుకునేటట్లు కృషి చేయాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇసీ అక్షిత, మండలంలోని క్షేత్ర సహాయకులు పాల్గొన్నారు.



క్షేత్ర సహాయకులకు అవగాహన కల్పిస్తున్న రిసోర్స్ పర్సన్ నారాయణ

కాంగ్రెస్ పార్టీ దిష్టిబొమ్మ దహనం



కాంగ్రెస్ దిష్టిబొమ్మను దహనం చేస్తున్న బీజేపీ నాయకులు

మహబూబ్‌న గర్ మనం ప్రతినిధి, జనవరి 4,మనం న్యూస్ః కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన త్రిపుల్ తలాక్ బిల్లును లోక్‌సభలో ప్రవేపెట్టినప్పుడు మద్దతు ఇచ్చి రాజ్యసభలో వ్యతిరేకించిన కాంగ్రెస్ పార్టీ ద్వంద్వ వైఖరికి నిరసనగా కాంగ్రెస్ పార్టీ దిష్టిబొమ్మను జిల్లా మైనార్టీ, మహిళా మోర్చాల ఆద్వర్యంలో దహనం చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న జిల్లా అద్యక్షురాలు పద్మజారెడ్డి మాట్లాడుతూ సుప్రీం కోర్టు పిలుపు మేరకు ట్రిపుల్ తలాక్ రద్దు బిల్లును ప్రవేశపెట్టిన కేంద్ర ప్రభుత్వానికి మద్దతు ఇచ్చిన కాంగ్రెస్ పార్టీ రాజ్యసభలో బిల్లు ప్రవేశపెట్టినప్పుడు మద్దతు ఇవ్వలేదని, కాంగ్రెస్‌పార్టీ, ద్వంద నీతికి కారణం ఏంటని, మహిళల సంక్షేమం కోసం కేంద్ర ప్రభుత్వం తెస్తున్న త్రిపుల్ తలాక్‌ను బిల్లును కాంగ్రెస్ మద్దతు తెలపకుండా తలాక్ వలన ఒంటరిగా ఉన్న మహిళలు వారి కుటుంబ సభ్యులకు సమాధానం చెప్పాలన్నారు. దేశంలో కాశ్మీర్ నుండి కన్యాకుమారి వరకు ప్రతి భారతీయుడికి ఒకటే చట్టం ఉండాలనే ఉద్దేశంతో ముస్లిం మహిళల కోసం కేంద్ర ప్రభుత్వం త్రిపుల్ తలాక్ బిల్లును తీసుకవచ్చిందన్నారు. ఈ కార్యక్ర మంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పడాకుల బాల్‌రా జు, జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్‌రెడ్డి, అంజ య్య, పాండురంగారెడ్డి, రాజేందర్‌రెడ్డి, మహేష్, నారాయణ, బిల్‌కుశ్‌బేగం, విశ్వనాథ్, నాగరాజు, తిరుపతిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

పోరాటాలతోనే ఉద్యోగ ఉపాధి అవకాశాలు

–ఎఐఎస్‌ఎఫ్ జిల్లా అధ్యక్షులు శేఖర్

వనపర్తి న్యూటౌన్,జనవరి4,మనంన్యూస్ః నిరుద్యోగులు పోరాటాలతోనే ఉద్యోగ, ఉపాధి అవకాశాలు యువతకు లభిస్తుందని, పోరాటాలకు సిద్ధం కావాలని ఎఐవైఎఫ్ జిల్లా అధ్యక్షులు ఆకుల శేఖర్ పిలుపునిచ్చారు. గురువారం సీపీఐ కార్యాల యంలో 2018 సంవత్సరం జేబు క్యాలెండర్‌ను విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్నికలలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పిస్తామని గద్దెనెక్కి విస్మరించారని ఆరోపించారు. కేసీఆర్ ఇంటికో ఉద్యోగం ఇస్తామని ఊరించి ఓట్లు దండుకున్నారని ఇంటికి ఒక ఉద్యోగం కూడా ఇవ్వలేదని విమర్శించారు. తమ కుటుంబానికి మాత్రం ముఖ్యమంత్రి పదవీతో పాటు ఇద్దరికి మంత్రి పదవులు సంపాదించారన్నారు. ఎన్నికల సమయంలో రెండున్నర లక్షల ఉద్యోగాలు ఖాళీగా ఉన్నాయని చెప్పి అధికారంలోకి వచ్చాకా లక్ష17వేల ఉద్యోగాలు ఉన్నాయని చెప్పి మూడున్నర ఏళ్లలో పట్టుమని 15వేల ఉద్యోగాలు భర్తీ చేయలేదన్నారు. అసెంబ్లీ సాక్షిగా చదువుకున్న వారందరికి ఉద్యోగాలు ఎక్కడి నుంచి తెస్తామని దబాయిస్తున్నారని విమర్శిస్తున్నారు. చదువుకున్న నిరుద్యోగులకు గొర్రెలు, బర్రెలు, చేపలు లాంటివి ఇస్తామని దుర్మార్గమని ఇదేకటి న్యాయమని ప్రశ్నించారు. ప్రయివేట్ పరిశ్రమలు వస్తే లక్షల్లో ఉద్యోగాలన్నారు కానీ ఇప్పటి వరకు ఉద్యోగాలు లేవన్నారు. కేంద్రం 2కోట్ల ఉద్యోగాలు ఇస్తామని చెప్పి మాట తప్పిదన్నారు. మోడీ గారడి మాటలు చెబుతున్నారని దుయబట్టారు. సీపీఐ జిల్లా కార్యదర్శి చంద్రయ్య మాట్లాడుతూ యువత సమాజంలో ఆన్యాయాలు, అక్రమాలపై నడుం భిగించి పోరాడాలన్నారు. ప్రభుత్వ ఎన్నికల్లో ఇచ్చిన హామిలను అమలుకై పోరాడాలన్నారు. భారత జాతీయ సమాఖ్య అధ్యక్షులు కళావతమ్మ మాట్లాడారు. యువ మహిళా సంఘటీతమై ఆన్యాయాలు, హక్కులపై పోరాడాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎఐఎస్‌ఎఫ్ జిల్లా కార్యదర్శి రమేష్, బాలు, కార్తీక్, నరేష్ తదితరులు పాల్గొన్నారు.



క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న ఎఐఎస్‌ఎఫ్ నాయకులు

సబ్‌మార్కెట్ యార్డుకు పూర్వ వైభవం



మార్కెట్ యార్డులో మరమ్మత్తు పనులను చేయిస్తున్న మార్కెట్ ఛైర్మన్ విష్ణువర్ధన్‌రెడ్డి

జోరుగా సాగుతున్న కందుల కొనుగోళ్లు

అలంపూర్ తాలూకాలో


నాలుగు కందుల కొనుగోలు కేంద్రాలు

ప్రహరీ గోడకు రూ. 20లక్షలు మంజూరు

అయిజ, జనవరి 04, మనం. న్యూస్ : మండల కేంద్రంలోని వ్యవసాయ సబ్ మార్కెట్ యార్డుకు మంత్రి హరీష్‌రావు చొరవతో మార్కెట్ అభివృద్ధి పనులను ఛైర్మన్ పటేల్ విష్ణువర్ధన్‌రెడ్డి శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... అలంపూర్ తాలూకాలో ఎక్కడా లేని విధంగా అయిజ, ఇటిక్యాల, అలంపూర్ చౌరస్తాలో కందుల కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేశామని, త్వరలోనే అలంపూర్ పట్టణంలో కందుల కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేస్తామని తెలిపారు. అయిజ మార్కెట్‌కు రైతులు కందులతో పోటెత్తడంతో కందులు ఆరబోసుకోవడానికి స్థలం లేకపోవడంతో డోజర్‌తో 15 ఎకరాల ప్రాంగణాన్ని చదును చేయించారు. కందులు ఆరబోసుకునేందుకు అకట్టలను మరమ్మతులు చేయించారు. వ్యవసాయ మార్కెట్‌కు ప్రహరీ గోడ కోసం రూ. 20లక్షలు మంజూరు అయ్యాయని, త్వరలో ప్రహరీ గోడ నిర్మాస్తామని తెలిపారు. మార్కెట్‌లో వ్యవసాయ వ్యాపారం జరిగినా... కొన్ని అనివార్య కారణాల వల్ల వ్యాపారం జరగకా.. మార్కెట్ శిథిలమైందని అన్నారు. కొన్ని సందర్భాల్లో నాయకులకు, ప్రజలకు అయిజలో మార్కెట్ ఉందన్న విషయాన్ని మర్చిపోయారని ఆయన తెలిపారు. అలంపూర్ వ్యవసాయ మార్కెట్ ఛైర్మన్‌గా బాధ్యతలు చేపట్టినప్పటి నుండి అయిజ సబ్ మార్కెట్ యార్డుపై దృష్టి సారించారు. రైతులకు అందుబాటులో ఉండేలా మార్కెట్‌ను పునఃప్రారంభించినట్లు ఆయన తెలిపారు. గతేడాది అలంపూర్ మార్కెట్‌లో రికార్డు స్థాయిలో లక్ష క్వింటాళ్ల మొక్కజొన్నలు కొనుగోలు చేసినట్లు ఆయన తెలిపారు. ప్రభుత్వ వ్యవసాయ మార్కెట్‌లలో కందుల కొనుగోలు విషయంలో రైతులకు మద్దతు ధర లభించడంతో రైతులు ఆనందం వ్యక్తం చేస్తున్నట్లు ఆయన తెలిపారు.

ప్రైవేట్ రంగాలకు ప్రభుత్వం వత్తాసు

తెలకపల్లి, జనవరి04, మనంన్యూస్ః రిజర్వేషన్ రంగాలను నీరు గారుస్తూ ప్రయివేట్ పెట్టుబడిదారులు పారిశ్రామిక రంగాలకు రాష్ట్రప్రభుత్వం ప్రోత్సహిస్తూ వత్తాసు పలుకుతుందని టీమాస్ రాష్ట్ర కమిటి సభ్యులు నంద్యాల నర్సింహ్మారెడ్డి అన్నారు. బుధవారం రాత్రి కారువంగ గ్రామంలో జరిగినటీమాస్ గ్రామ జనరల్ బాడీ సమావేశంలో మాట్లాడుతూ సామాజికంగా, ఆర్థికంగా వెనకబడిన వారు అంతకంతకు వెనకబడిపోతుంటే కోటీశ్వర్లు శతకోటీశ్వర్లుగా ఎదుగుతున్నారన్నారు. పట్టణ స్థాయిలో ఉన్న వసతులు గ్రామ స్థాయిలో ఉండాలని కోరారు. గ్రామాలలో ఉంటున్న వారు ప్రజలుగా ప్రభుత్వలకు కనిపించడం లేదా అని ప్రశ్నించారు.అనంతరం టీమాస్ గ్రామ కమిటిని ఎన్నుకున్నారు. చైర్మన్‌గా దొడ్డి ఆనంద్, కన్వీనర్‌గా నందిపేట భాస్కర్, కోకన్వీనర్‌గా గాజుల లక్ష్మయ్య, నరేష్, రజినీతో పాటు స్టీరింగ్ కమిటిని ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా టీకోకన్వీనర్ గోపాస్ లక్ష్మణ్; పర్వతాలు, సర్పంచ్ కట్టా శేఖర్‌రెడ్డి, మాజీ స ర్పంచులు జంగయ్య, నీలం చంద్రయ్య, పరుషరాములు, విజయ్‌గౌడ్, కాశన్న తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న నంద్యాల నర్సింహ్మారెడ్డి

2019 ఎన్నికల నాటికి ప్రతిపక్ష పార్టీలు ఖాళీ



ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణరెడ్డి ఆద్వర్యంలో టీఆర్ఎస్‌లో చేరుతున్నకాంగ్రెస్ నాయకులు

- అత్యధిక మెజార్టీతో టీఆర్ఎస్ గెలుపు ఖాయం

- ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణరెడ్డి

వెల్దండ, జనవరి04, మనంన్యూస్ : మలి తెలంగాణ ఉద్యమం ఉధృతంగా కొనసాగుతున్న తరుణంలో యావత్తు తెలంగాణ ప్రజలను ఎప్పటికప్పుడు ఉత్తేజం చేస్తూ తెలంగాణ ఉద్యమ జ్యోతిని ఆరిపోకుండా అన్ని వర్గాల ప్రజలను సమయాత్తం చేస్తూ దశాబ్దాల తెలంగాణ ప్రజల ఆకాంక్షను నెరవేర్చి, నూతన రాష్ట్రంలో అతిపెద్ద పార్టీకి టీఆర్ఎస్‌ను నిలిపి ప్రజా సంక్షేమమే పరిమావధిగా అలుపెరుగని కృషి చేస్తున్న టీఆర్ఎస్ అధినేత, సీఎం కేసీఆర్ పనితీరుతో ప్రతిపక్ష పార్టీలకు చెందిన నాయకులు టీఆర్ ఎస్‌లో చేరేందుకు ఉత్సాహం చూపుతున్నారని ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణరెడ్డి తెలిపారు. వెల్దండ మండల పరిధిలోని తిమ్మినోనిపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీకి చెందిన ఎంపీటీసీ వెంకటేష్ ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణరెడ్డి ఆద్వర్యంలో గురువారం టీఆర్ ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా కసిరెడ్డి నారాయణరెడ్డి మాట్లాడుతూ అన్ని వర్గాల ప్రజల సంక్షేమం కోసం కృషి చేస్తున్న టీఆర్ఎస్ ప్రభుత్వం వైపు అన్ని పార్టీలకు చెందిన నాయకులు చూస్తున్నారని తెలిపారు.

వచ్చే ఎన్నికల్లో కేసీఆర్ పనితీరుతో అత్యధిక మెజార్టీతో టీఆర్ ఎస్ అధికారంలోకి రావడం ఖాయమని తెలిపారు. కార్యక్రమంలో టీఆర్ ఎస్ నాయకులు బృంగి ఆనంద్‌కుమార్, టీఆర్ఎస్ కల్వకుర్తి మండల అధ్యక్షులు సింగం విజయ్‌గౌడ్, వెల్దండ ఎంపీపీ రాజశేఖర్, మాజీ ఎంపీపీ పుట్ట రాంరెడ్డి, నాయకులు రాములు తదితరులు పాల్గొన్నారు.

బీసీ ఫ్రీ మెట్రిక్ స్కాలర్‌షిఫ్ ఆన్‌లైన్‌లో నమోదు చేసుకోండి

బీసి అభివృద్ధి అధికారి జి.రామలు

నాగర్‌కర్నూల్ రూరల్, జనవరి04, మనంన్యూస్ః జిల్లాలోని 9,10 వతరగతులు చదువుతున్న బిసి విద్యార్థినీ, విద్యార్థులకు 2017-18 విద్యా సంవత్సరానికి గానూ ప్రభుత్వం బిసి ప్రీ మెట్రిక్ స్కాలర్‌షిఫ్ ఆన్‌లైన్‌లో నమోదు చేసుకోవడానికి అవకాశం కల్పించిందని బిసి అభివృద్ధి అధికారి జి.రాములు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. నమోదు చేసుకొనుటకు ఆన్‌లైన్‌లో తెలంగాణ ఈ పాస్.ఇజిజి.గౌట్.ఇన్ ద్వారా దరఖాస్తు చేసుకొవాలన్నారు. బిసి విద్యార్థులందరు ఈ సదవాకాశాన్ని వినియోగించుకోవాలని తెలిపారు.

త్వరలో అటల్ స్పింకరింగ్ ల్యాబొరేటరీ



అటల్ స్పింకరింగ్‌కు ఎంపికైన బ్రైట్ స్టార్ పాఠశాల

అయిజ, జనవరి 04, మనం. న్యూస్ : మండల కేంద్రంలోని బ్రైట్ స్టార్ పాఠశాలలో అటల్ స్పింకరింగ్ ల్యాబొరేటరీ, గవర్నమెంట్ ఆఫ్ నీటి అయోగ్ అటల్ విన్నోవేషన్ మిషన్ వారి సహకారంతో త్వరలోనే ప్రభుత్వం ఏర్పాటు చేస్తున్నట్లు పాఠశాల కరస్పాండెంట్ ఎస్తేరు గురువారం తెలిపారు. ఈ మిషన్ ద్వారా 1మిలియన్ శాస్త్రవేత్తలను తయారు చేయడమే లక్ష్యమని, ఇందుకు గతేడాది దరఖాస్తు చేసుకుంటే 1500 పాఠశాలలు ఎంపిక అయ్యాయని, ఉమ్మడి జిల్లాలో ఐదు పాఠశాలలు ఎంపికైనట్లు ఆమె తెలిపారు. ఇందులో మొట్టమొదటిది బ్రైట్‌స్టార్ పాఠశాల, మిగతావి మాంటిస్సోరీ హైస్కూల్, ఎండి రామన్ హైస్కూల్, జిల్లా పరిషత్ పాఠశాల (నర్వ), కొత్తకోట పిపుల్ హైస్కూల్ ఈ మిషన్‌కు ఎంపికైనట్లు ఆమె తెలిపారు. ఈ మిషన్ ద్వారా కొంత మందికి ట్రైనింగ్ ఇచ్చి ల్యాబొరేటర్‌లో ఉండేలా చేసి చుట్టు పక్కల ఉన్న ప్రభుత్వ, ప్రయివేటు పాఠశాలల విద్యార్థులు ఈ ల్యాబొరేటర్ ద్వారా విద్యార్థులకు ప్రయోగాలు నేర్పిస్తారని తెలిపారు. ఈ విషయంపై పాఠశాల యాజమాన్యాన్ని ఎంఇఓ గిరీధర్ అభినందించారు. కరస్పాండెంట్ ఎస్తేరు, హెచ్ఎం దివ్యలు తమ పాఠశాల ఎంపికవ్వడం పట్ల హర్షం వ్యక్తం చేశారు.

టీఆర్ఎస్‌లో వలసల పరం

వనపర్తిటౌన్,జనవరి4,మనంన్యూస్ః వనపర్తి జిల్లా కేంద్రంలోని ప్రణాళిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి స్వగృహం దగ్గర గురువారం నాడు సుమారు 50 మంది యువకులు టీఆర్ఎస్ తీర్థాన్ని పుచ్చుకున్నట్లు మీడియా సెల్ ఇంఛార్జీ యోగానందరెడ్డి తెలిపారు. పెద్దమందడి మండలం బలీజపల్లి, జంగమయపల్లి, వనపర్తి మండలం అంకూరు, వనపర్తి పట్టణానికి చెందిన 50 మంది యువకులు గురువారం టీఆర్ఎస్ పార్టీలోకి చేరారు. చేరిన యువకులను ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మూడున్నర సంవత్సరాల పాలనలో ఎన్నో అద్భుతాలు జరిగాయని బంగారు తెలంగాణ సాధనలో మీరు కూడా కలిసి రావడం నాకెంతో ఆనందంగా ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ ఛైర్మన్ బి.లక్ష్మయ్య, గట్టుయాదవ్, వాకిటి శ్రీధర్, శశివర్ధన్‌రెడ్డి, శరత్, నరేందర్‌రెడ్డి, రఘువర్ధన్‌రెడ్డి, సుదర్శన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సీసీ రోడ్డు పనులు ప్రారంభించిన ఎమ్మెల్యే

మక్తల్ జనవరి 4,మనం న్యూస్: నియోజకవర్గంలోని ఉట్కూరు మండలం తిప్రాస్‌పల్లి గ్రామంలో సీసీ రోడ్డు పనులున ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్‌రెడ్డి గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గ పరిధిలో పలు అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నామని తెలిపారు. రహదారుల అభివృద్ధితో పాటు మిషన్‌భగీరథ పనులు శరవేగంగా జరుగుతున్నాయని అన్నారు. కళ్యాణలక్ష్మి, షాదీముబారక్, పథకాలతో పేదింటి ఆడపిల్లలకు రూ.75వేలు అందిస్తున్నామని తెలిపారు.24గంటల పాటు ఉచిత కరెంట్ అందిస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ మాత్రమేనని, సీఎం కేసీఆర్ చిరస్థాయిలో నిలిచిపోతారని అన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పిటిసి సూర్యప్రకాశ్‌రెడ్డి, మాజీ ఎంపీపీ ఆరవింద్, వెంకట్రామారెడ్డి, పాల్గొన్నారు.

ఓడీఎఫ్ గ్రామంగా ఎడివెల్లి

మక్తల్ జనవరి 4,మనం న్యూస్: మక్తల్ నియోజకవర్గంలోని ఉట్కూర్ మండలం ఎడివెల్లి గ్రామాన్ని బహిరంగ మలవిసర్జన రహిత గ్రామంగా తీర్చిదిద్దేందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలని సర్పంచ్ మల్లేష్ అన్నారు. గురువారం ఎడివెల్లి గ్రామంలో నిర్వహించిన గ్రామ సభలో ఆయనమాట్లాడుతూ గ్రామంలో ప్రతి ఒక్కరు గ్రామ అభివృద్ధికి తమ వంతు సహకారం అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో వీఆర్వో సిద్దప్ప, పీఎస్ నాగరాజు, గ్రామస్తులు శ్రీనివాస్‌గౌడ్, నారాయణ తదితరులు పాల్గొన్నారు.

టీడీపీ నాయకుడు మృతి

సంతాపం ప్రకటించిన నేతలు

మదనాపురం,జనవరి4,మననన్యూస్:మండల పరిధిలోని రామన్‌పాడు గ్రామంలో టీడీపీ సీనియర్ నాయకులు మిస్కిన్ గురువారం మృతి చెందాడు. సమాచారం తెలుసుకున్న టీడీపీ మండల అధ్యక్ష కార్యదర్శులు నాగన్నయాదవ్, మహాదేవన్‌గౌడ్ టీడీపీ జాతీయ అధికార ప్రతినిధి, మాజీ ఎమ్మెల్యే దయాకర్‌రెడ్డికి సమాచారం అందించారు. స్పందించిన మాజీ ఎమ్మెల్యే దయాకర్‌రెడ్డి దహన సంస్కరణలు నిమిత్తం రూ.5వేలు అందజేయాలని తెలుపడంతో మండల నాయకులు మృతుని కుటుంబాన్ని పరామర్శించి రూ.5వేల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. పార్టీ తరపున కుటుంబాన్ని ఆదుకుంటామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మన్యమన్న, మాసన్నయాదవ్, శ్రీను, అజీపాష, రాములు, వెంకటస్వామి, వెంకటన్న, మొగులన్న, బాలరాం తదితరులు పాల్గొన్నారు.

ఖిల్లా బస్టాండ్ స్థలాన్ని సర్వే చేసిన అధికారులు


ఖిల్లాగణపురం,జనవరి4,మననన్యూస్:ఖిల్లాగణపురం మండల కేంద్రంలోని బస్టాండ్‌లో మరుగుదొడ్ల నిర్మాణం బుధవారం ఉద్రిక్తతకు దారి తీసిన సందర్భంగా సమస్యాత్మకంగా మారిన బస్టాండ్ ఆవరణ స్థలం సర్వే నెంబర్ 1125ను జిల్లా సర్వేయర్ బాలకృష్ణ ఆధ్వర్యంలో అధికారులు, పోలీసుల సమక్షంలో భూసర్వే నిర్వహించడం జరిగింది. బస్టాండ్ పరిసరా ప్రాంతాన్ని సర్వే చేసి ఇట్టి సర్వే నివేదికను జిల్లా కలెక్టర్ శ్వేతామహంతికి అందజేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ హరిలాల్, ఎంపీడీఓ రెడయ్య, వీఆర్ఓ సుదర్శన్ తదితరులు పాల్గొన్నారు.

క్రికెట్ క్రీడాకారులకు కిట్ల పంపిణీ

అడ్డాకల్ జనవరి 4,మనం న్యూస్:అడ్డాకల్ మండల పరిధిలోని కన్మనూర్ గ్రామంలో సంక్రాతి సందర్భంగా 10, 11 తేదీలలో యువకులు నిర్వహిస్తున్న క్రికెట్ టవర్నమెంట్ సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి తండ్రి స్మారకార్థం కన్మనూర్ యువకులు నిర్వహిసుతన్నారు. ఈ కార్యక్రమంలోభాగంగా గురువారం సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి కన్మనూర్ గ్రామానికి చేరుకొని ఆయన క్రికెట్ క్రీడాకారులను ఉద్దేశించి మాట్లాడుతూ క్రీడలు యువకులకు సంతోషాన్ని , జ్ఞానాన్ని పెంచుతాయని క్రీడాకారులకు ఎప్పటికైనా వయస్సుతో పరిమితి లేకుండా ఆటలు అనేవి ఎప్పుడైనా ఆడవచ్చు నిర్వహించు అని ఆయన అన్నారు. ఇట్టి టవర్నమెంట్‌లో ఎటువంటి గొడవలకు లోనుకాకుండా సద్‌బుద్దితో అవాంతరాలకు లోను కాకుండా క్రీడాకారులు మెలగాలని సూచించారు. ఈ సందర్భంగా ఎంపిపి దాయకర్ మాట్లాడుతూ మొదటి బహుమతి , రెండవ బహుమతికి గాను ఆర్థికంగా సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి ప్రోత్సహిస్తున్నారని ఈ కార్యక్రమంలో క్రికెట్ కిట్ల పంపిణీ చేశారని , ఈ సందర్భంగా వివిధ గ్రామాల యువకులు వారి టీమ్‌ల పేర్లు నమోదు చేసుకోవాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో టీఆర్‌ఎస్ నాయకులు జగదీశ్వర్‌రెడ్డి సర్పంచ్ అగ్గిరాములు, వేణు, యువకులు, క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

ప్రేమించమని అమ్మాయిని వేధించి...

కేసు అయిందని తెలుసుకొని సూసైడ్ నోటు రాసి ఆత్మహత్యాయత్నం



బాధితుడు వ్రాసిన సూసైడ్ నోటు..



చికిత్స పొందుతున్న యువకుడు

మిర్యాలగూడ/మననన్యూస్: ప్రేమించమని అమ్మాయిని వేదించి...ఆపై కేసు అయిందని తెలుకొని...సూసైడ్ నోటు రాసుకొని ఆత్మహత్యయాత్నానికి ప్రయత్నించిన యువకుడి సంఘటన గురువారం మిర్యాలగూడ డివిజన్ వేములపల్లి మండల కేంద్రంలో చోటు చేసుకుంది. వేములపల్లి ఎస్.ఐ రాజశేఖర్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం సంఘటనకు సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి. వేములపల్లి మండలం శెట్టిపాలెం గ్రామం చెందిన శ్రీరాముల సతీష్ (23) అనే యువకుడు ఆటో నడుపుతూ అదే గ్రామానికి చెందిన యువతిని ప్రేమిస్తున్నాని వెంటపడ్డాడని తెలిపారు. దీంతో బాధిత బాలిక విషయాన్ని తల్లిదండ్రులకు తెలపడంతో యువతిని తల్లిదండ్రులు హైదరాబాద్‌లో ఉంచి చదివిస్తున్నారని చెప్పారు. కాగా కొద్ది రోజుల క్రితం పండగ నిమిత్తం యువతి తిరిగి గ్రామానికి రాగా విషయం తెలుసుకున్న సతీష్ యువతి ఇంటికి వెళ్లి బయటకు రమ్మని వత్తిడి చేయడమే కాకుండా, తాము మందు త్రాగి చస్తానని బెదిరించాడని దీంతో ఆమె ఇంట్లోకి వెళ్ళి తలుపులు వేసుకోవడంతో రాళ్లతో ఇంటి మీద దాడి చేశాడని, చుట్టు ప్రక్కల వారు లేచి పోలీసులకు ఫిర్యాదు చేశారని తెలిపారు. బాధితురాలి తల్లిదండ్రుల ఫిర్యాదు మేరకు సతీష్‌పై వేములపల్లి పోలీసు స్టేషన్‌లో 354ఎ క్రింద కేసు నమోదు చేశామని చెప్పారు. గురువారం రిమాండ్‌కు పంపాల్సి ఉండగా పోలీస్ స్టేషన్ ముందుకు వచ్చి పురుగుల మందు త్రాగి ఆత్మహత్య యత్నానికి ప్రయత్నించాడని అంతకముందే సూసైడ్ నోటు రాసుకొని ఉంటాడని తెలిపారు. సతీష్‌ను హుటాహుటిన చికిత్సనిమిత్తం మిర్యాలగూడ ఏరియా ఆసుపత్రికి తరలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నట్లు ఎస్.ఐ.రాజశేఖర్ రెడ్డి తెలిపారు. అయితే బాధితుడు సూసైడ్ నోట్‌లో వ్రాసిన సారాంశం వేరే విధంగా ఉంది.

యువత స్వయం ఉపాధిపై దృష్టి పెట్టాలి

ఎమ్మెల్యే గాదరి కిషోర్‌కుమార్



శిక్షణా శిబిరంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే గాదరి కిషోర్ కుమార్

నల్లగొండ టౌన్, జనవరి 4 మనం న్యూస్ : యువత స్వయం ఉపాధిపై దృష్టి పెట్టాలని తుంగతుర్తి ఎమ్మెల్యే గాదరి కిషోర్‌కుమార్ అన్నారు. భారత ప్రభుత్వం, నెహ్రు యువకేంద్రం, అభినవ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో పట్టణంలోని పద్మానగర్‌లో యువకులకు ఇస్తున్న యువ నాయకత్వం, వ్యక్తిత్వ వికాస శిక్షణా తరగతులు గురువారానికి రెండవ రోజుకు చేరుకున్నాయి. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువత, అంబేద్కర్, మహాత్మాగాంధీ వివేకనంద జీవితాలను పూర్తిగా తీసుకోవాలన్నారు. భారతదేశ సాంస్కృతి సాంప్రదాయాలను గౌరవించి సోదరభావాన్ని అలవరుచుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా యువజన సమన్వయ అధికారి మనోరంజన్, జిల్లా యువజన సంఘాల నాయకులు కంబాలపల్లి కృష్ణ, నాయకులు గంజి రాజేందర్, మధు, జిల్లా శంకర్, శేఖర్‌బాబు, లక్ష్మణాచారి, రమేష్, హరికృష్ణ తదితరులు పాల్గొన్నారు.

పోలీస్‌స్టేషన్ తనిఖీ చేసిన మునగాల సీఐ



విలేకర్లతో మాట్లాడుతున్న సీఐ శివశంకర్

నడిగూడెం,జనవరి 04 మనంన్యూస్ : స్థానిక పోలీస్‌స్టేషన్‌ను గురువారం మునగాల సర్కిల్ సీఐ శివశంకర్‌గౌడ్ ఆకస్మాతుగా తనిఖీ చేశారు. అనంతరం విలేకర్ల సమావేశ ంలో మాట్లాడుతూ శాంతి భద్రతల విషయం లో రాజీపడేది లేదని, మండలంలో ప్రజలు, స్వేచ్ఛగా తమ సమస్యలను నిర్భయంగా చెప్పుకోవచ్చున్నారు. మండల కేంద్రంలో హింస్మాతకమైన గ్రామాలలో నిరంతరం పోలీ సుల నిఘా,ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచే సుకోకుండా చూస్తామన్నారు. యువత మద్యపానానికి బాని స కావద్దు అని ఆయన పిలుపునిచ్చారు. మద్యం సేవి ంచి వాహనం నడిపితే కఠినమైన చర్యలు తీసుకుంటామని అదేవిధంగా అక్రమంగా గుట్కాలు అమ్మితే కఠినమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అనంతరం మండల నాయకులు వైస్ ఎంపిపి గుండు పద్మ శ్రీను,దున్నా శ్రీను,విమల వెంకటేశ్వర్లు చలపతి,సీఐకి శుభాకాంక్షలు తెలిపారు.ఈయన వెంట స్థానిక ఎస్ఐ నారాయణరెడ్డి, జమీందార్, మల్లేష్, సిబ్బంది, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

విద్యావలంటర్ కోసం అభ్యర్ధన



గందోత్సవ వేడుకలో ముస్లీం సోదరులు

పెద్దకొత్తపల్లి, జనవరి04, మనంన్యూస్ః మండలకేంద్రంలోని బాచారం ప్రాథమిక పాఠశాలకు ఒక విద్యావాలింటర్ కేటాయించాలని పాఠశాల కమిటి చైర్మన్‌సభ్యులు ఎంఈఓకు దరఖాస్తు చేశారు. గ్రామ ప్రజలు తెలిపిన వివరాల ఆధారంగా పాఠశాలలో దాదాపు 40 మంది విద్యార్థులు ఉన్నారనీ, 40 విద్యార్థులకు కేవలం ఒకటే టీచర్ ఉంటడం వల్ల విద్యార్థుల చదువుకు, క్రమశిక్షణకు చాల ప్రభావం పడుతుందని దీనిని త్వరితగతిన పరిశీలించిన పాఠశాలకు విద్యావాలంటీర్లను నియమించాలని కోరారు. కార్యక్రమంలో పాఠశాల విద్యాకమిటి చైర్మన్ చంద్రశేఖర్‌నాయక్ , కమిటి సభ్యులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

సర్వమత సమ్మెళనం గందోత్సవ వేడుక

పెద్దకొత్తపల్లి, జనవరి04, మనంన్యూస్ః మండల కేంద్రంలోని మైనార్టీ ముస్లీం సోదరులందరు ఎంతో భక్తి శ్రద్దలతో గందోత్సవం మరియు సర్వమత సమ్మెళన కార్యక్రమాన్ని పురస్కరించుకొని గ్రామ మసీద్ నుండి దర్గా వరకు ర్యాలీ నిర్వహించారు. మహనీయులైనా పీరానేపీరు,షేక్ అబ్దుల్‌ఖాధర్ జిలానీ సమాజానికి చేసిన సేవలను కషిని కొనియాడారు. సర్వమత సమ్మెళన కార్యక్రమాన్ని ఆయన చేసిన భోదనలను స్మరించుకుంటూ మనకు తోచిన సమాజ సేవా చేయాలని సమాజంలో అందరితో ప్రేమ, అప్యాయతలతో పెరగాలని, మానవులంతా ఒకే జంటా సంతానమన్నారు. అన్నదమ్ముల వల్లే కలిసి మెలిసి ఉండాలన్నారు. ఆయన చేసిన బోధనలనుగుర్తు చేసుకున్నారు. గ్రామంలోని అన్ని మతాల, కులస్థుల వారికి భోజనాలను ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో ముస్లీం మైనార్టీ నాయకులు పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

జాతీయ ఓటరు దినోత్సవాన్ని విజయవంతం చేయాలి

కలెక్టర్ ఇ.శ్రీధర్

నాగర్‌కర్నూల్ మనంప్రతినిధి, జనవరి04, మనంన్యూస్ః ఈ నెల 25న నిర్వహించే జాతీయ ఓటరు దినోత్సవాన్ని విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ ఇ.శ్రీధర్ ఒక ప్రకటనలో ఆదేశించారు. తహసిల్దార్లు, బిఎల్ఓలు ఓటరు దినోత్సవాన్ని పురస్కరించుకొని ఈనెల 25న మండల కేంద్రంలోనే ముగ్గుల పోటీలు నిర్వహించాలని తెలిపారు. కొత్త ఓటర్లకు ఓటరు గుర్తింపు కార్డులు అందజేయాలన్నారు. 25న బిఎల్ఓలు పోలింగ్ స్టేషన్‌లలో అందుబాటులో ఉండి దరఖాస్తులను స్వీకరించాలని సూచించారు. రాజకీయ పార్టీల ప్రతినిధులను భాగస్వామ్యం చేయాలని సూచించారు. మిలినియం ఓటర్లు 1 జనవరి 2000 సంవత్సరంలో పుట్టిన వారిని గుర్తించి 18 సంవత్సరాలు నిండుతున్న సంధర్భంగా వారిని సత్కరించాలని ఈనెల 18న నియోజకవర్గ స్థాయిలో ఉపన్యాస, వ్యాసరచన పోటీలనునిర్వహించి ప్రతిభ కనబర్చిన వారికి జిల్లా స్థాయి పోటీలను ఈనెల 21 నిర్వహించాల్సిందిగా అధికారులకు ఆదేశించారు. జిల్లా విద్యాధికారి ఎప్పటికప్పుడు వాటిపై పర్యవేక్షిస్తున్నట్లు తెలిపారు. ఈనెల 25 నాగర్కర్నూల్ పట్టణంలో సాయి గార్డెన్‌లో నిర్వహించే జాతీయ ఓటరు దినోత్సవానికి ఆర్డీఓ, డిఈఓ, మున్సిపాల్ కమీషనర్,డిపిఆర్ఓలు పర్యవేక్షించనున్నట్లు తెలిపారు. జాతీయ ఓటర్ దినోత్సవంలో ప్రతి ఒక్కరు పాల్గొనాలి.

ఫీజు రియంబర్స్‌మెంట్ కోరకు సంతకాల సేకరణ



సంతకాల సేకరణ నిర్వహిస్తున్న పీడియస్ నాయకులు

అచ్చంపేట రూరల్ (మనంన్యూస్)జనవరి 04 : ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో నేడు సంతకాల సేకరణ చేపట్టడం జరిగింది. ఈకార్యక్రమంలో పి.డి.యస్ యు జిల్లా అధ్యక్షుడు అల్తాఫ్ హాజరై మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా 1850 కోట్ల రూపాయల ఫీజు రియంబర్స్‌మెంట్ స్కాలర్‌షిప్ లు బకాయిలు ఉన్నాయని దీనివల్ల ఎస్సీ, ఎస్టీ, బీసి మైనార్టీ బడుగు బలహీన వర్గాలకు చెందిన పేద విద్యార్థులు చదువుకు దూరమయ్యే ప్రమాదం ఉందన్నారు. తెలంగాణ సర్కారు పండుగలు, పుష్కరాలు, బతుకమ్మలు, గుళ్ల, గోపురాల పేర్లమీద క్లో రూపాయలు ఖర్చు చేస్తున్న విద్యార్థుల ఫీజు రియంబర్స్‌మెంట్‌కు మాత్రం నిధులు లేవని మాట్లాడటం ఎంతవరకు సమంజసమన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం విద్యార్థులకు ఫీజు రియంబర్సుమెంట్ విడుదల చేయకపోతే క్యాంపు ఆఫీసును ముట్టడిస్తామని హెచ్చరించారు. ఈకార్యక్రమంలో టీవివి నాయకులు వెంకటేష్, అంజి, ఫయాజ్, అనూష, లహరి, తదితరులు పాల్గొన్నారు.

అయ్యప్పస్వామి పడిపూజ

అచ్చంపేట రూరల్ (మనంన్యూస్)జనవరి 04 : గురువారం మండికారి జాంగీర్ గురుస్వామి స్వగృహములో ఎంతో వైభవంగా అయ్యప్ప స్వామి పడి పూజ నిర్వహించారు. జాంగీర్ గురుస్వామి 18వ సారి దీక్ష తీసుకోవడం వలన నారికేల స్వామిని పూజకు వచ్చిన వారు ఘనంగా సన్మానించారు. ఈపూజకు అఖిల భారత కటిక సమాజ్ ప్రధానకార్యదర్శి డబ్బికార్ శ్రీనివాస్, నగరపంచాయతీ చైర్మెన్ తులసీరామ్, టీఆర్ఎస్ నాయకులు మనోహర్, శబరిమల అయ్యప్ప సేవా సమాజం జిల్లా కార్యనిర్వహఖ కార్యదర్శి మండికారి బాలాజి గురుస్వాములు పులజాల రమేష్, చారి మందుల రామకృష్ణ యాదగిరి నారాయణ లక్ష్మన్, జి. ఓబులశెట్టి, రామకృష్ణ యాదగిరి, నారాయణ; లక్ష్మన్, జి.ఓబుల శెట్టి రామకృష్ణ శివస్వాములు పాల్గొన్నారు. పూజారి వెంకటశాస్త్రీ శాస్రోక్తంగా పూజ నిర్వహించారు. అనంతరం 18 సార్లు దీక్ష బూనిక వారిని పూజ నిర్వాహకులు జాంగీర్ గురుస్వామి, బాలకిషన్ స్వాములు ఘనంగా సత్కరించారు. కర్నూల్ నుండి వచ్చిన గురుస్వాములు వేసిన అరటి మండపం 18 మెట్లపై స్వామి శరణు ఘోష మద్యన కర్పూరం వెలిగించారు. కార్యక్రమంలో భక్తులు, పట్టణ ప్రజలు పాల్గొన్నారు.



అయ్యప్పస్వామి పడిపూజ నిర్వహిస్తున్న దృశ్యం

పాఠశాల తనిఖీ

రాష్ట్ర మానిటరింగ్ బృందం



లింగాల పాఠశాలలో ఉపాధ్యా య బృందంతో మాట్లాడుతున్న రాష్ట్ర మానిటరింగ్ అధికారి

లింగాల, జనవరి04, మనంన్యూస్ః లింగాల జెడ్పీ ఉన్నత పాఠశాలను రాష్ట్ర మానిటరింగ్ బృందం గురువారం సందర్శించారు. మానిటరింగ్ బృందం అధికారి ఫజియోద్దిన్ మాట్లాడుతూ మూడు సంవత్సరాల నుండి ఫలితాలు సిసిఈ విధానం, స్కూల్ బ్యాగ్ బరువు తదితర రిజిస్టర్లను పరిశీలించారు. విద్యార్థుల స్థాయి ప్రమాణాలను పరిశీలించి సంతృప్తిని వ్యక్తం చేశారు. కార్యక్రమంలో ఇన్‌చార్జి ప్రధానోపాధ్యాయులు వెంకటేష్, ఉపాధ్యాయులు శ్యాంసుందర్‌గౌడ్, పిఈటి పాండు, శ్రీనివాసులు,రవికుమార్, అస్రఫ్, రాధమ్మ, అరవింద్, పరుషరాములు తదితరులు పాల్గొన్నారు.

తహసీల్దార్ కార్యాలయాన్నిసందర్శించిన జేసీ సురేందర్‌కరణ్

భూప్రక్షాళనలో అవకతవకలు జరగకూడదు

ప్రభుత్వ భూములను ఆక్రమించుకుంటే కఠిన చర్యలు



లింగాల తహసిల్దార్ కార్యాలయంలో మాట్లాడుతున్న జేసీ సురేందర్‌కరణ్

లింగాల, జవవరి04, మనంన్యూస్ః భూప్రక్షాళనలోభూములు ఇతరుల పేరిట ఆక్రమణకు గురికాకుండా తగిన చర్యలు తీసుకోవాలని జేసి సురేందర్‌కరణ్ సూచించారు. గురువారం మండల కేంద్రంలోని తహసిల్దార్‌కార్యాలయాన్ని వారు అకస్మిక తనిఖీ చేశారు. ఈ సంధర్భంగా జేసీ మాట్లాడుతూ భూప్రక్షాళనలో తేలిన ప్రభుత్వ భూములను ఆక్రమించుకుంటే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని వారు సూచించారు. భూముల వివరాలను ఆధార్‌నంబర్లతో ఆన్‌లైన్‌లో నమోదు చేసేందుకు అధికారులు కషి చేయాలన్నారు. అనంతరం వివిధ రికార్డులను పరిశీలించారు. వీరి వెంట అచ్చంపేట ఆర్డీఓ అమరేందర్ తహసిల్దార్ శరబందతోపాటు కార్యాలయ సిబ్బంది, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

144 సెక్షన్ అమలు

ముగ్గురు కంటే ఎక్కువ గుంపులు ఉండరాదు

లింగాల, జనవరి04, మనంన్యూస్ః ఆదిలాబాద్ జిల్లాలో జరుగుతున్న ఉద్రిక్త పరిస్థితులను దష్టిలో ఉంచుకొని శాంతి భద్రతల దష్ట్యా అచ్చంపేట డివిజన్‌లోని అన్ని మండలాలో ఈనెల 2వ తేదీ నుండి 8వ తేదీ వరకు 144వ సెక్షన్ నిషేదిత ఉత్తర్వులు అమలులో ఉన్నాయనీ క నుక ప్రజలు ముగ్గురు ఎక్కువగా గుంపులుగా ఉండరాదనీ, సమావేశాలు నిర్వహించరాదనీ, ప్రజలంతా పరిస్థితుల దష్ట్యా పోలీస్ వారికి సహకరించాలని ఉత్తర్వులను ఉల్లంఘించిన వారికి చట్టరిత్యా చర్యలు తీసుకొనబడునని ఎస్సై విష్ణు తెలిపారు.

భూప్రక్షాళనలో అవకతవకలకు సరి చేసుకోవాలి

- **జిల్లా కలెక్టర్ రోనాల్డ్‌రోస్**

మహబూబ్‌నగర్ మనం ప్రతినిధి, జనవరి 4,మనం న్యూస్ః మహబూబ్‌నగర్ జిల్లాలో రాంపూర్ గ్రామం, కోయిలకొండ మండలం భూమి రికార్డుల ప్రక్షాళన రెండవ విడత గ్రామ సభలో పాల్గొని రైతులు వారి భూమి రికార్డులు ఎలాంటి అవకతవకలు ఉన్న సరిచేసుకోవడానికి మంచి అవకాశం అని, ఇది మళ్లీ మళ్లీ రాదని దీనిని రైతులు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ రోనాల్డ్‌రోస్ సూచించారు. గురువారం కోయిలకొండ మండలంలోని రాంపూర్ గ్రామ పంచాయతీలో ఏర్పాటు చేసిన భూమి రికార్డుల ప్రక్షాళన రెండవ విడత గ్రామ సభలో ఆయన మాట్లాడుతూ గతంలో రైతులే మీ భూమి రికార్డులలో తప్పుఒప్పులు ఉన్న ప్రభుత్వ కార్యాలయాలలోని అధికారుల చుట్టు తిరిగి డబ్బులు ఖర్చు పెట్టుకున్నగాని కాని పనులు ప్రభుత్వం మీ గ్రామంలోని మీ దగ్గరకు వచ్చి మీ రికార్డులను క్షుణ్ణంగా పరిశీలించి మీ భూరికార్డులలో ఎలాంటి తప్పులు ఉన్న సరి చేయాలనే ప్రధాన ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం ఈ భూరికార్డుల ప్రక్షాళన కార్యక్రమాన్ని ప్రారంభించిందని, దీనిని రైతులందరూ సద్వినియోగం చేసుకోవాలని ఆయన అన్నారు. ఒక్క రైతుకు ఒక సర్వే నెంబర్‌లో కొంత భూమి, మరి ఒక్క సరే వనెంబర్‌లో కొంత భూమి ఉన్నట్లయితే మీ పక్క రైతులతో మాట్లాడుకుని ఒకే దగ్గర భూమి తీసుకునే విధంగా మీరు గ్రామంలో మాట్లాడుకుని ఆ విధంగా ముందుకుపోవాలని దానికి అధికారులందరూ సహాయ సహకారాలు అందిస్తారని, ఆ విధంగా రైతులు ముందుకు పోవాలని దానికి అధికారులందరూ సహాయ సహకారాలు అందిస్తారని, ఆ విధంగా రైతులు ముందు కుపోవాలని ఆయన అన్నారు. గ్రామంలో గ్రామ పంచాయతీ పరిదిలో స్మసనావాటిక, డంపింగ్‌యార్డ్శు మొదలైన వాటికి భూములు కేటాయించాలని ప్రతి ఇంటికి మరుగుదొడ్డి, ఇంకుడు గుంతలు నిర్మించుకోవాలని సూచించారు. ఈ కార్యక్ర మంలో తహశిల్దార్ సువర్ణరాజ్, యంపిడివో నవాజ్‌రెడ్డి, యంపిటిసి పుష్పమ్మ, సర్పంచ్ ధశరథ్‌రెడ్డి, గ్రామ రైతులు, తదితరులు పాల్గొన్నారు.



భూప్రక్షాళన కార్యక్రమంలో రైతులతో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ రోనాల్డ్‌రోస్

రైతులకు సబ్సిడి పరికరాలు పంపిణీ చేసిన ఎమ్మెల్యే

గోపాల్‌పేట, జనవరి 4, మనంన్యూస్ః రేవల్లి మండల పరిధిలోని చెన్నారం గ్రామంలోని రైతులకు సబ్సిడి కింద మంజూరైన తుంపర సేద్యం పరికరాలను ఎమ్మెల్యే డాక్టర్ జి.చిన్నారెడ్డి గురువారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలోని 21 మంది రైతులకు జైన్ కంపెనీకి చెందిన తుంపర సేద్యం పరికరాలు పంపిణీ చేశామని తెలిపారు. డిప్పు, స్పింక్లర్ పైపులు రైతులు ఎలా వినియోగించుకోవాలని వివరించారు. ఎస్సీ, ఎస్టీలకు డిప్పు ఫ్రీగా, బిసిలకు 90శాతం, ఓసిలకు 80శాతం రైతులకు సబ్సిడి ఉందన్నారు. ప్రాథమిక పాఠశాలకు 3 తరగతి గదులకు మంజూరు చేస్తానని హామి ఇచ్చారు. పాఠశాలలోని విద్యార్థులతో ఎమ్మెల్యే వారి సమస్యలను తెలుసుకున్నారు. అదే విధంగా గ్రామంలోని అంగన్‌వాడీ కేంద్రాన్ని ఎమ్మెల్యే పరిశీలించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు శంకర్‌ప్రసాద్, పీసీసీ మెంబర్ శ్రీనివాస్‌గౌడ్, జడ్పీటీసీ రాజేశ్వర్‌రెడ్డి, మండల ఇంఛార్జీ శంకర్‌రెడ్డి, జిల్లా యూత్ వైస్ ప్రెసిడెంట్ సురేష్‌గౌడ్, మాజీ సర్పంచు పర్వతాలు, రాంచందర్, భీరయ్య, మోయిన్, కర్ణకర్, పాండుగౌడ్, సునిల్‌రెడ్డి, పులెందర్, గోవర్ధన్‌రెడ్డి, నాగన్నగౌడ్ తదితరులు పాల్గొన్నారు.




రైతులకు స్పింక్లర్లను పంపిణీ చేసిన ఎమ్మెల్యే

నేడు ఆర్డీఎస్‌కు సాగునీరు విడుదల

- **ఆధునీకరణ పనులు పూర్తి చేయాలి**
- **ఎమ్మెల్యే సంపత్ కుమార్**
- **హైదరాబాద్‌లో మంత్రి హరీశ్‌రావుతో మాట్లాడిన ఎమ్మెల్యే**

అలంపూర్, జనవరి 04, మనం. న్యూస్ : ఆర్డీఎస్ సాగునీటి వాటా కోసం కర్నాటక ప్రభుత్వంతో మంత్రి హరీష్‌రావు ఆధ్వర్యంలో హైదరాబాద్‌లోని జల సౌదలో గురువారం చర్చలు జరిగినట్లు ఎమ్మెల్యే ఎస్.ఎ. సంపత్ కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే 'మనం'తో మాట్లాడుతూ.... ఆర్డీఎస్‌కు సంబంధించి అలంపూర్ నియోజకవర్గం సాగునీటి వాటా 3.5టిఎంసిలు ఉందన్నారు. ఇందులో కర్నాటక ప్రభుత్వం కూడా వాటా కావాలని తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వాలను అడగడం జరుగుతుందన్నారు. ఇందులో భాగంగా హైదరాబాద్‌లోని జల సౌదాలో కర్నాటక మంత్రులు పి.బి. పాటిల్, సంతోష్‌లండ, ఇద్దరు ఎమ్మెల్సీలు, నలుగురు ఎమ్మెల్యేలు, ప్రిన్సిపల్ సెక్రటరీ, ఇఎన్‌సిలు భారీ నీటి పారుదల శాఖమంత్రి హరీష్ రావును కలిసినట్లు ఎమ్మెల్యే తెలిపారు. ప్రధానంగా ఆర్డీఎస్ సమస్య అలంపూర్ నియోజకవర్గానికి సంబంధించింది కాబట్టి ఇరు ప్రభుత్వాల చర్చల్లో తానూ పాల్గొన్నట్లు తెలిపారు. ఈ చర్చల్లో అలంపూర్ నియోజకవర్గానికి రావాల్సిన సాగునీటిని విడుదల చేయాలని కోరినట్లు ఆయన తెలిపారు. ఈ విషయంపై తెలంగాణ, కర్నటక ప్రభుత్వాలు స్పందించి నేడు ఆర్డీఎస్‌కు నీటిని విడుదల చేస్తున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు. నియోజకవర్గంలోని రైతులను ఆదుకునేందుకు తమ వంతు కృషి చేస్తామన్నారు. ఆర్డీఎస్ ఆధునీకరణ పనుల్లో భాగంగా ప్యాకేజీ-1, ప్యాకేజీ-2 పనులను పూర్తి చేయాలని ఇరు ప్రభుత్వాల దృష్టికి తెచ్చినట్లు ఆయన తెలిపారు. ఆర్డీఎస్ ఆధునీకరణ పనులను పూర్తి చేయడంలో ఇక్కడి ప్రభుత్వం పట్టించుకోవడం లేదని, అక్కడ కర్నాటక ప్రభుత్వం పట్టించుకోవడం లేదని మధ్యలో అలంపూర్ నియోజకవర్గం రైతులు, ప్రజలు న ష్టపోతున్నట్లు తెలిపారు. మన రైతుల తరపున అన్ని సమస్యలు ఇరు రాష్ట్రాల మంత్రులు, అధికారుల దృష్టికి తీసుకెళ్లినట్లు తెలిపారు. ఆధునీకరణ పనులను జూన్ చివరి నాటికి పూర్తి చేసేందుకు అంగీకరించారని ఎమ్మెల్యే చెప్పారు. వీటికి సంబంధించి ఆంధ్రప్రదేశ్, కర్నాటక, తెలంగాణ రాష్ట్ర మంత్రులు చర్చించేందుకు మరోసారి సమావేశం అవుతున్నట్లు తెలిపారు. ప్రస్తుతం కర్నాటక, తెలంగాణ ప్రిన్సిపల్ సెక్రటరీ, ఇఎన్‌సిల చర్చలు కొనసాగుతున్నాయని అన్నారు.





మంత్రి హరీష్‌రావు ఆధ్వర్యంలో జరిగిన చర్చల్లో పాల్గొన్న ఎమ్మెల్యే సంపత్ కుమార్

సాగునీటి విడుదల కోసం మంత్రి హరీష్‌రావును కలిసి ఎమ్మెల్యే

ఎక్సైజ్ ఎస్‌ఐ అనంతయ్యకు రాష్ట్ర స్థాయి ఉత్తమ అవార్డు

అలంపూర్, జనవరి 04, మనం. న్యూస్ : ప్రొహిబీషన్, ఎక్సైజ్ శాఖ అలంపూర్ స్టేషన్ ఎస్‌ఐ బి. అనంతయ్య రాష్ట్ర స్థాయి ఉత్తమ అవార్డును అందుకున్నారు. తెలంగాణ రాష్ట్రంలో పూర్తి స్థాయిలో సారాయి నిషేధించడంలో ఉత్తమ పని తీరు కనబర్చిన వారికి గురువారం హైదరాబాద్‌లో ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టర్ అకున్ సబర్వాల్ ఉత్తమ పని తీరుకు అవార్డులను అందజేశారు. అందులో భాగంగా అలంపూర్ స్టేషన్ పరిధిలో పూర్తి స్థాయిలో సారాను నిషేధించడం జరిగింది. ఇందుకు కృషి చేసిన ఎస్‌ఐ బి. అనంతయ్యకు ఉత్తమ పని తీరుకు అవార్డును ఆయన అందజేశారు.



ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టర్ అకున్ సబర్వాల్ చేతుల మీదుగా ఉత్తమ అవార్డు అందుకుంటున్న అనంతయ్య